ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 354 పేజీలు: 12 వెల: 6.50

ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జి

ట్రంప్ కుటుంబమే వలసదారుల మయం

9లో

## వలసదారులపై ట్రంప్ కొరడా



జన్మతః పౌరసత్వచట్టం రద్దు

ప్రవాస భారతీయులు సహా ఆందోళనలో 30 దేశాల ప్రజలు

**వాషింగ్టన్,జనవరి 21:** వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. ఇపుడు అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ పదవీస్వీకారంచేసిన వెంటనే మొట్టమొదటి చర్యగాజన్మతహా పౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేసారు. అక్రమ వసలదారులకు అమెరికాలోపుట్టే పిల్లలకు లభించే ఈ పౌరసత్వాన్ని మా ఫెడరల్‌ప్రభుత్వం గుర్తించదని ట్రంప్ స్పష్టంచేసారు. అయితేట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రవాసభారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందని చట్టసవరణ సాధ్యమవుతుందా అన్నది ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రపంచంలోని 30కిపైగా దేశాలు ఈ చట్టాన్ని అమలుచేస్తుంటే ఇపుడు ట్రంప్ వచ్చినవెంటనే ఈ చట్టం రద్దు చేయడాన్ని పాలకవర్గాల్లోనే విమర్శలకు దారితీసింది. 1868లో చేసిన 14వ రాజ్యాంగసవరణ ఆధారంగా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతఃపౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటివరకూ ఈప్రక్రియ నిరాఘాటంగాసాగింది. ట్రంప్‌జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో ఇపుడుబ్రేకులు పడానడయి. ట్రంప్ ఉత్తర్వులప్రకారం బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లితండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు పౌరసత్వం రాదు. అలాగే తండ్రి శాశ్వత నివాసి అయినా తల్లి తాత్కాలిక వీసాపై నివాసం ఉంటున్నా ఇదే చట్టం వర్తిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసభారతీయుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. 2024చివరి నాటికి 5.4మిలియన్లమంది ఎన్నారైలు అక్కడ >>2

# 100 దేశాల్లో తెలుగువారు

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమలసమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని:** 25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు అని చంద్రబాబు అన్నారు.



మంగళవారం దావోస్‌లో ఎల్జీ సిఇఒ షినాక్ సియోల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపి విధానం

గ్రీన్‌హైడ్రోజన్, గ్రీన్‌ఫ్యూయల్ రంగాల్లో వడివడిగా ముందుకు

దావోస్ సిఐఐ సెషన్‌లో సిఎం చంద్రబాబు

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :** నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం:** జీడీపీ వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదేస్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే వికసిత్ భారత్ 2047ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోడీ అమలుచేస్తున్నారని, సుస్థిరప్రభుత్వంతో కూడినదార్శని >>2

# భారీ ఎన్‌కౌంటర్ మరో 27మంది మావోయిస్టులు హతం



వణుకుతున్న ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులు

మృతుల్లో అగ్రనేతలు చలపతి, బాలన్న, పలువురు కేంద్రకమిటీ సభ్యులు

**పాడేరు,జనవరి21, ప్రభాతవార్త:** ఛతీస్‌గఢ్ అడవుల్లో కాల్పుల మోత మోగుతూనే ఉంది. ఛత్తీస్‌గఢ్-ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో మంగళవారం జరిగిన ఎంటర్లో మావోయిస్టులకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఇప్పటి వరకు ఎదురు కాల్పుల్లో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దుల్లో జిల్లా రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఛతీస్‌గఢ్‌కు చెందిన కోబ్రా, ఒడిశాకు చెందిన స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టుల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ కాల్పుల్లో భద్రతా సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్లో పాల్గొంటున్నాయి. ఒడిశాకు సరిహద్దు జిల్లా గరియాబంద్ జిల్లా మెయిన్పురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కులారి ఘాట్ అటవీ ప్రాంతంలో నిన్న రాత్రి నుంచి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సోమవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరుమహిళా మావోయిస్టుల మృతిచెందగా, ఓ జవానుకు >>2

# 25మంది ఐఎఎస్‌ల బదిలీ

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పాలనా యంత్రాంగంలో కీలక మార్పులు చేస్తూ నిర్ణయాలు తీసుకున్నారు. ఇరవైఐదుమంది ఐఎఎస్‌అధికారుల్ని బదిలీ చేశారు. ఇందులో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అమరావతి పనుల్ని పర్యవేక్షిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ ను కూడా బదిలీ చేశారు. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ కన్నబాబును నియమించారు. మంత్రి నారాయణ వేగాన్ని కాటమనేని భాస్కర్ అందుకోలేకపోతున్నారని ఆయనపై మంత్రి అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం కొంత కాలంగా సాగుతోంది. దానికి తగ్గట్లుగానే ఆయనను మార్చి కన్నబాబును నియమించారు. ఇక చీఫ్‌సెక్రటరీ రేసులో ప్రముఖంగా వినిపించిన పేరు సాయిప్రసాద్. ఆయనను ఎక్స్ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నేరుగా ముఖ్యమంత్రికి రిపోర్టు చేసేలా బదలీచేశారు. మరో సీనియర్ ఐఏఎస్ అజ య్‌జైన్‌ను టూరిజం, >>2



రాష్ట్రంలో వివిధ జిల్లాలకు

# బిజెపి చీఫ్‌ల ఎన్నిక

అభినందనలు తెలిపిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ ఏపీ జిల్లాల అధ్యక్షులను ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను బీజేపీ నిర్వహించింది. మొత్తంగా 24 జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. వీరంతా ప్రజాస్వామ్యబద్దంగా ఎంపికయిన వారేనని ,వారందరికి ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ ప్రజాస్వా మ్యబద్ధంగా బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. నేతలు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఏపీకి కేంద్రం అన్నివిధాలా సాయం అందిస్తోందని చెప్పారు. గత ఐదేళ్ల పోలవరంలో చిటికెడు మట్టి కూడా వేయలేదన్నారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభమైందని పురంధేశ్వరి పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షునిగా ద్వారపు శ్రీనివా సరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా(అరకు), మఠం వాంతకుమారి, శ్రీకాకుళంజిల్లా అధ్యక్షునిగా సిరిపురం తేజేశ్వరరావు, విజయనగరం జిల్లా ఉప్పలపాటి రాజేష్‌వర్మ, విశాఖజిల్లా అధ్యక్షునిగా మంతెన పరుశురాంరాజు, అనకాపల్లిజిల్లా ద్దారపురెడ్డి పరమేశ్వరరావు, కాకినాడ జిల్లా బిక్కిన విశ్వేశ్వరరావు, >>2

## రహదారుల విస్తరణకు త్వరగా భూసేకరణ



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు జజిల్లా కలక్టర్లు, సంయుక్త కలక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ .జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ, అటవీ, టిఆర్అండ్బి, జాతీయ రహదారుల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు, జెసిలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్లు వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలక్టర్లు, జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలక్టర్లు, జెసిలతో సిఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈవిషయంలో వివిధ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు వీలుగా రెవెన్యూ, ఆటవీ, టిఆర్ అండ్బి, జాతీయ రహదార్ల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చెప్పారు. ఈసమావేశంలో సిసిఎల్‌ఏ జి.జయలక్ష్మి, టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు పిసిసిఎఫ్ రాహుల్ పాండే, ఎన్ హెచ్ ఎఐ రీజనల్ అధికారి ఆర్కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్సుపోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్ కుమార్ పాల్గొన్నారు. అదే విధంగా వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలు వర్చువల్‌గా ఈవీడియో సమావేశంలో పాల్గొన్నారు.

తాలిబన్లతో అమెరికా ఒప్పందం

ఖాన్‌మహ్మద్ విడుదలకు యుఎస్ ఓకే

9లో

# అమరావతికి సిఐఐ సెంటర్

గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ హాబ్‌గా రాష్ట్రం

వివిధ దేశాల పెట్టుబడిదారుల సదస్సులో సిఎం చంద్రబాబు

సింగపూర్ డి.పిఎం గాన్ కిమ్ యాంగ్‌తోనూ ముఖ్యమంత్రి చర్చలు



**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని, ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నేడు ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండిస్టియలైజేషన్‌పై నిర్వహించిన మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయని అన్నారు. సదస్సులో ఉన్న అందర్నీ చూస్తుంటే తనలో నమ్మకం పెరిగిందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో తన కలలు నిజమవుతాయనే నమ్మకం కలిగిందన్నారు. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశామని చెప్పారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్ల కిందట బిల్ గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారని తెలిపారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండో తరం సంస్కరణలను ప్రవేశపెట్టానని చంద్రబాబు తెలిపారు. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయన్నారు. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకు వచ్చినందుకు ఎన్నికల్లో ఓడిపోయానని, ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా, అత్యుత్తమంగా మారిపోయాయని చంద్రబాబు తెలిపారు. 2014లో మరోమారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక సౌర విద్యుత్‌పై ఎక్కువ దృష్టిపెట్టామన్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌర ఉత్పత్తి చేయాలని ఓ విధాన నిర్ణయం ప్రకటించారని వెల్లడించారు. సంప్రదాయేతర ఇంధన వనరుల్లో సౌర, పవన, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. అలాగే పంప్డ్ స్టోరేజీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిపైనా ఏపీలోఎక్కువ దృష్టి పెట్టామన్నారు. 115 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు ఇంధనవనరుల్లో వస్తున్నాయన్నారు. 500 మెగావాట్ల, 5ఎంపీటీఏ గ్రీన్‌హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతు >>2

# 'స్వయం ఉపాధి'లో మార్పులు

వాటా చెల్లించనవసరంలేని లబ్ధిదారులు: రాష్ట్ర ప్రభుత్వం కీలకనిర్ణయం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతులు(బీసీలు), ఆర్థికంగా బలహీనవర్గాలు(ఈబీసీ)ల్లో పేదరికాన్ని రూపుమాపేలా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా వర్గాల్లోని పేదలకు స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరు ప్రక్రియను మరింత సులభతరం వేగవంతం చేసింది. 2024-25 ఏడాదికిగానూ రాయితీ రుణాలు అందించేందుకు బీసీలకు రూ.896 కోట్లు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రూ.384 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. జిల్లాల వారీగా ఆయా వర్గాల జనాభాను బట్టి ఈ నిధుల వ్యయానికి లక్ష్యాన్ని నిర్దేశించింది. పథకం అమలుకు మార్గదర్శకాలు పంపిన ఉన్నతాధికారులు వారం రోజుల్లో అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సిద్దంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. మొత్తంగా ఈ ఏడాది స్వయం ఉపాధి రాయితీ రుణ పథకం కింద 1.30 లక్షల మంది బీసీలు 59 వేల మంది ఈడబ్ల్యూఎస్ వర్గాలకు లబ్ది చేకూరనుంది. గతంలో రాయితీ రుణాల మంజూరు పథకంలో ఎంపికైన వారు లబ్దిదారు వాటా కింద కొంతమొత్తం పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చేది. ఆపై కొంత సొమ్మును ప్రభుత్వం రాయితీపై ఇచ్చేది. మరికొంత బ్యాంకు రుణంగా ఇప్పించేది. తాజా మార్గదర్శకాల్లో లబ్దిదారు వాటాను తొలగించింది . యూనిట్ వ్యవస్థాపక వ్యయంలో ప్రభుత్వ రాయితీ పోనూ, మిగతా మొత్తాన్ని బ్యాంకు నుంచి రుణంగా అందించనుంది. గత అనుభవాల దృష్ట్యా ఈ దఫా పథకం పక్కాగా అమలయ్యేలా యూనిట్లకు జియోట్యాగింగ్ చేయించనుంది. పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ అయ్యింది. లేనిదీ పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో తనిఖీ బృందాలను నియమించనుంది. స్వయం ఉపాధి రాయితీ రుణ పథ కాలకు అర్హులనుంచి దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం >>2

మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు

## హైకోర్టులో ఊరట

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి మెరుగు నాగార్జునకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన అత్యాచారం కేసును హైకోర్టు క్వాష్ చేసింది. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో గత ఏడాది నవంబర్‌లో తనను లైంగికంగా వేధించారని విజయవాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి మేరుగు నాగార్జున రూ.90 లక్షలు తీసుకున్నాడని విజయవాడకు చెందిన బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. తనను శారీరంగా కూడా ఉపయోగించుకున్నారని పలుమార్లు >>2

22-1pg2exHMNWJQE.qxd:22-1pg2exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1






## రేపటినుండి యధావిధిగా ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టిటిడి గతంలోలాగే ఏరోజుకారోజు దర్శన ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేయనుంది. ఈనెల 23వతేదీ గురువారం తెల్లవారుజాము నుండి ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందించనుంది. తిరుపతి ఆర్టీసిబస్టాండు సమీపంలోని శ్రీనివాసం, రైల్వేస్టేషన్ సమీపంలోని విష్ణునివాసం, అలిపిరి వద్ద వున్న భూదేవి కాంప్లెక్స్‌లోని కౌంటర్లలో గతంలో మాదిరిగానే ఈ టోకన్లు భక్తులు పొందవచ్చని టిటిడి తెలిపింది.

## వలసదారులపై ట్రంప్ కొరడా

>>నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47శాతంమంది భారతీయులే. వీరిలో 34శాతం మంది అమెరికాలో పుట్టినవారున్నారు. మిగిలినవారంతా వలసదారులే. ఈక్రమంలో ట్రంప్ నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుంది. తాత్కాలిక తీసాపై అమెరికా వెళ్లి గ్రీన్‌కార్డుకోసం వేచిచూస్తున్నవారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు. ఈప్రభావం ఇపుడు భారతీయులకే ఎక్కువగా ఉంటున్నది. అమెరికాలో ఇపుడు భారతీయ తల్లితండ్రుల పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మతఃపౌరసత్వంలభించదు. ఇప్పటికే గ్రీన్‌కార్డురాకుండా ఉన్న భారతీయ వలసదారులు వారి పిల్లలకు అక్కడి పౌరసత్వం రాకపోతే గ్రీన్‌కార్డు జారీప్రక్రియ మరింతజాప్యం అవుతుంది. అమెరికాలోజన్మించిన వారికి జన్మతఃపౌరసత్వం రాకపోతే వారికి 21 ఏళ్లు నిండిన తర్వాత తమ తల్లితండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేరు. దీనివల్ల తల్లితండ్రులు భారత్‌లో పిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది. చట్టపరంగా చిక్కులు ఎదురవుతాయి. ఇక బర్త్‌టూరిజం అదృశ్యం అవుతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించే లక్ష్యంతో ఉన్నతస్థితిలో ఉన్న అనేకమంది భారతీయ మహిళలు డెలివరీసమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే బర్త్ టూరిజం అంటారు. ఇకపై దీనికి బ్రేకులు పడుతున్నాయి. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం అనేది ఇక లభించదు. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువమంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలవారిని అక్కడే వివాహంచేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కొంటారు. 2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ మండలి విడలచేసిన వివరాలప్రకారం జన్మతఃపౌరసత్వం నిలిపివేస్తేప్రభావం అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈదేశానికి చెందినవారే అని నిరూపించుకోవాలి. ట్రంప్ సంతకాలుచేసినా ఈ చట్టం రద్దుకు న్యాయపరమైన చిక్కులుంటాయి. రాజ్యాంగంలోని నిబంధనలు మార్చాలంటే సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అమెరికా రాజ్యాంగానిక సవరించాలంటే హౌస్,సెనేట్‌లో మూడింట రెండొంతుల మెజార్టీ ఓట్లు అవసరం. తర్వాత రాష్ట్రాల శాసనసభల్లో నాలుగింట మూడొంతులమెజార్టీ ఆమోదించాలి. కొత్త సెనేట్‌లో డెమొక్రాట్‌లకు 47 స్థానాలుంటే రిపబ్లికన్లకు 53స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొట్రాట్లకు 215 స్థానాలు రిపబ్లికన్లకు 220స్థానాలున్నాయి. ఈక్రమంలో రాజ్యాంగసవరణ అంతసులువేమీ కాదు.

## మరో 27మంది మావోయిస్టులు హతం

>> గాయాలయ్యాయి. మంగళవారం ఉదయం జరిగిన ఉదురుకాల్పుల్లో 18 మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోల మృతుల సంఖ్య 20కి చేరింది. ఇప్పటికి సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఆపరేషన్లో వెయ్యి మంది వరకు వివిధ భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఉన్నట్టు సమాచారం. ఈ ఉదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి మరణించినట్లు తెలుస్తోంది ఆయనపై రూ. కోటి రివార్డును గతంలో ప్రభుత్వం ప్రకటించింది. చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా. ఇంకా మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడం బాలకృష్ణ, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డు కూడా ఉన్నట్లు రాయ్పూర్ రేంజ్ ఐజీ అమ్రేశ్ వెల్లడించారు. ఇప్పటివరకు 20 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామనిఅయన వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, ఎస్ఎల్డీర్, ఇన్సాస్, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టులు భద్రతా బలగాలు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయని పోలీస్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. **నక్సలిజం లేని భారత్ కు బలమైన అడుగు: కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా:** 2026 మార్చి నాటికి మావోయిస్టుల ఉనికే లేకుండా చేస్తామని, ఈ ఎన్ కౌంటర్ను నక్సలిజం రూపుమాపేందుకు మరో బలమైన అడుగు అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నక్సలిజం లేని భారత్ నిర్మిం చడంలో మన భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయి. సీఆర్పీఎఫ్, ఎస్జీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, ఒడిశా ఛత్తీస్ గఢ్ సరిహద్దులో సంయుక్త ఆపరేషన్లో నక్సలైట్లను మట్టు బెట్టారు అని ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.

## మాజీ మంత్రి మెరుగు

## నాగార్జునకు హైకోర్టులో ఊరట

>> అత్యాచారం చేశాడని తెలిపింది. ఇప్పుడు తన డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. విశాఖలో ఓ గిరిజన టీచర్‌ను స్లో పాయిజన్ ద్వారా చంపేశానని.. నీదే గతి పడుతుందని మేరుగు నాగార్జున పీఏ మురళి బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తనకు రావాలని రూ.90లక్షలను ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని.. ఫిర్యాదు చేసిన మహిళ తప్పుడు కేసు పెట్టినట్లుగా వాంగ్మూలం ఇచ్చిందని ఆయన హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ మహిళ కూడా నాగార్జునపై తాను తప్పుడు ఫిర్యాదు చేశానని.. పోలీసులు కేసును కొట్టేస్తే అభ్యంతరం లేదని అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ ధర్మాసనం వెంటనే క్వాష్ చేయడానికి అంగీకరించలేదు. ముందు ఫిర్యాదు చేయడం ఆ తర్వాత కోర్టుకొచ్చి కేసు కొట్టే యాలని కోరడాన్ని ఈమధ్య తరచూ చూస్తు న్నామని బాధిత మహిళ కోరగానే కేసు కొట్టే యలేమని తప్పుడు ఫిర్యాదు చేసినట్ల తేలితే ఫిర్యాదుదారు కూడా పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు హెచ్చరించింది. పోలీసులు కూడా ఈ కేసుపై విచారణ కొనసాగించారు. అయితే మహిళ సహకరించలేదు. దీంతో పోలీసులు కూడా దర్యాప్తు చేయడానికి ఏమీ లేకపోయింది. చివరికి హైకోర్టు కేసును క్వాష్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## 'స్వయం ఉపాధి'లో మార్పులు

>> ఆన్‌లైన్ బెనిఫిషియరీ మానిటరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. దీనిద్వారా గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్‌లో సొంతంగానూ దరఖాస్తు చేసుకోవచ్చు . లబ్దిదారుల ఎంపిక బాధ్యతను ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్లకు అప్పగించింది. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఇందుకు సహకరిస్తారు. దరఖాస్తుల పరిశీలనలో ఎవరైనా అనర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులుగా తేలితే, వారి స్థానంలో మరొకరికి అవకాశం కల్పించేలా నిర్దేశిత లక్ష్యం కంటే అదనంగా అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన వారు డాక్యుమెంటేషన్ కోసం బ్యాంకర్ల చుట్టూ తిరగకుండా మొత్తం ప్రక్రియ ఎంపీడీవో/ మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలోనే పూర్తి చేయనున్నారు. ఎంపికైన లబ్దిదారుల రాయితీ మొత్తాన్ని ప్రభుత్వం సంబంధిత బ్యాంకులకు జమ చేయనుంది. యూనిట్ ఏర్పాటుకు సంబంధించిన డాక్యుమెంట్లను లబ్దిదారులు బ్యాంకుకు సమర్పించిన వెంటనే వారు కొనుగోలు చేసిన దుకాణానికి రాయితీ బ్యాంకు రుణం మొత్తం జమ చేయనున్నారు. యూనిట్లు మంజూరైన తర్వాత నియోజకవర్గ స్థాయిలో మేళాలు నిర్వహించి అందజేస్తారు. లబ్దిదారుల సకాలంలో బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపును పర్యవేక్షించే బాధ్యతను గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిలో ఒకరికి అప్పగించనున్నారు.

## 100 దేశాల్లో తెలుగువారు

>> కత కలిగిన నాయకుడు మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. **స్వర్ణాంధ్ర 2047 విజన్:** స్వర్ణాంధ్ర - 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (బిలిది) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వప్రైవేటు పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్‌టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లుభయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు. మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు : సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్‌మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 లీజూ పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు. భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధాన మంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు**

ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్‌వెహికల్‌ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పేదరికం, సమాజంలో అసమా నతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జనసేనకు గాజు గ్లాస్ గుర్తును రిజర్వు చేసిన ఎన్నికల సంఘం



**విజయవాడ,.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కు లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో జనసేన రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకుంది. జనసేన పార్టీని పవన్ కల్యాణ్ 2014లో స్థాపించారు. అప్పుడు జరిగిన ఎన్నికలలో జనసేన నేరుగా పోటీ చేయకుండా ఇతర పార్టీలకు మద్దతిచ్చింది. 2019 ఎన్నికలలో పోటీ చేసిన జనసేన ఒక సీటు గెలుచుకుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసి అన్ని స్థానాల్లో గెలుపొంది రికార్డ్ సాధించింది.

## అమరావతికి సిఐఐ సెంటర్

>> న్నామని తెలిపారు. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీఏపీ జెన్‌కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాయని చెప్పారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మారబోతోందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో విద్యుత్ ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయని తెలిపారు. సుదీర్ఘమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నా యన్నారు. ఈవీ వాహనాలు ఉత్పత్తి చేసేందుకు ఏపీ ప్రోత్సా హకాలు అందిస్తుందని భరోసానిచ్చారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటింటికీ సౌరఫలకాలు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని వెల్లడించారు. అత్యంత తక్కువ ఖర్చుతోనే ఈ విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలని, ఓవైపు పర్యావరణాన్ని సంరక్షిస్తూనే ఈ విద్యుత్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాల్సి ఉందని సూచించారు. రాష్ట్రంలో ఆర్గానిక్ వ్యవసాయంపైనా దృష్టి పెట్టామని చంద్రబాబు తెలిపారు. గ్లోబల్ కమ్యూనిటీ కోసం ఏపీ ఓ మంచి మోడల్ అవుతుందని అన్నారు. విధాన రూపకర్తగా ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడుతూనే పరిశ్రమలకూ ప్రోత్సా హకాలు అందిస్తామని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏపీలో ఉన్న అవకాశాలు వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. ఎక్కడికి వెళ్లినా ఏపీ పారిశ్రామికవేత్తలే కనిపిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారతీయులు అందిస్తున్న సేవలపట్ల గర్విస్తున్నానన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సేవలు అందించాలని సీఎం చంద్రబాబు ఆశించారు. భవిష్యత్తు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాల న్నారు సీఎం చంద్రబాబు. పీ4 మోడల్ ద్వారా సమాజంలో ఊహించని మార్పులు వస్తాయని మనసులోని మాట వెల్లడించారు. దీని ద్వారా అసమానతలు తగ్గుతాయ న్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయులు వ్యాపారంలో బాగా రాణిస్తారని, ఆ లక్షణాలు వారిలో పుష్కలంగా ఉన్నాయన్నారు.మీ అందర్నీ చూస్తుంటే తనకు నమ్మకం పెరిగిందని, భవిష్యత్‌లో నా కలలు నిజమవు తాయన్నారు సీఎం. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. 25 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రెండున్నర దశాబ్దాల కిందట బిల్ గేట్స్ ద్వారా ఐటీ సేవలు తీసుకొచ్చామన్న సీఎం, త ద్వారా రూపు రేఖలు మారిపోయాయని వివరించారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాలు లాబీలో ఏర్పాటు చేసిన నెట్ వర్కింగ్ డిన్నర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు.ఇక రెండవ రోజు కార్యక్రమంలోను తనను కలుసుకున్న తెలుగుసంఘాల వారితో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎవరు ఏ రంగంలో రాణించాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఉండకూడదు. రాజకీయాల్లో ఉండి డబ్బులు సంపాదిస్తే ఎప్పటికీ గౌరవం రాదు. కుటుంబం రాజకీయాలపై ఆధారపడకూడదని ఒకటి రెండుసార్లు విఫలం అయినా హెరిటేజ్ స్థాపించి గౌరవంగా ఉన్నాం. నేను రాజకీయం చేస్తే నా సతీమణి వ్యాపారం చూస్తుంది. లోకేష్ కూడా రాజకీయాలు చేస్తుంటే బ్రాహ్మణి వ్యాపారాలు చూస్తున్నారంటూ జ్యూరిచ్ లో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సీఎం. నిత్యస్ఫూర్తినిచ్చే తెలుగు జాతిలో పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుబిడ్డగానే పుడతా. నేనెక్కడున్నా నా మనసు తెలుగు జాతి కోసమే తపనపడుతుంద్ధి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉంటారని నా జీవితంలో ఊహించలేదు. అవకాశాలు అందిపుచ్చుకుని విదేశాలకు వచ్చారు. నన్ను జైలుకు పంపిన సమయంలో మీరు పోరాడిన తీరు నేను చూశాను.. ఇన్ని దేశాల్లో తెలుగువారు ఉన్నారా అనిపించింది. 53 రోజుల పాటు నా కోసం మీరు ఉద్యమం చేశారు. రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేని వ్యక్తి అధికారంలో ఉంటే ఏమైందో గత ఐదేళ్లు చూశాం. రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేశాయి. ఎన్నికల సమయంలో ప్రపంచంలో ఎక్కడున్నా వచ్చి ఓట్లు వేసి మమ్మల్ని గెలిపించారు. ఇది నా జీవితంలో మర్చిపోలేను అన్నారు.

## ఫ్లెమింగో సంబరాల్లో హైలైట్‌గా మంగ్లీ



**సూళ్లూరుపేట, జనవరి 21 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట కేంద్రంగా మూడురోజులు పాటు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ సంబరాల్లో ప్రముఖ నేపథ్య గాయని మంగ్లీ హైలైట్‌గా నిలిచారు. సోమవారం రాత్రి ఆమె సూళ్లూరుపేట జూనియర్ కాలేజి గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రెండున్నర గంటల సేపు ఆమె తన వైవిధ్యమైన పాటలతో ప్రేక్షకులను ఉర్రూ తలూగించారు. తెలంగాణ యాసతో మంగ్లీ పాడిన పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన కనిపించింది. అలాగే మూడురోజుల పాటు నేలపట్టు, పులికాట్, బివిపాలెంలకు సందర్శకుల తాకిడి ఎక్కువయింది. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తదితరులు నేలపట్టు, అటకానితిప్ప, బివిపాలెంలలో సందర్శించి సందర్శకులను ఉత్తేజపరిచారు.



ఫ్లెమింగో ఫెస్టివల్ పోటెత్తిన సందర్శకులు



పట్టుబడిన గంజాయితో నిందితులను చూపుతున్న పోలీసులు

## చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద 218 కిలోల గంజాయి పట్టివేత

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు సమీపంలోని జాతీయ రహదారి-65పై గల జిఎంఆర్ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం అక్రమంగా 218 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న రెండు కార్లను గుర్తించి పోలీసులు వాటిని స్వాధీనపర్చుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ధ్యేయంతో ప్రభుత్వం ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది. ఈక్రమంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు పర్యవేక్షణలో రూరల్ డిసిపి కెఎం మహేశ్వరరాజు, నందిగామ ఏసిపి పిబిజె తిలక్ సూచనలతో జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ వారి సిబ్బంది కలిసి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా దాదాపు రూ.30 లక్షల విలువైన గంజాయిని గుర్తించారు. నిందితులు అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం టెన్న భూపాల పట్నం గ్రామానికి చెందిన బియ్యాల నాగేశ్వరరావు (33), అనుమాల ప్రసాద్ (55), అదేజిల్లా అదే మండలంలోని మరుపాక గ్రామా నికి చెందిన తలారి రమణ (29), నర్సీపట్నం మండలం పాత టైపురెడ్డి గ్రామానికి చెందిన టైపురెడ్డి ఎల్లయ్య (31)ను అరెస్ట్‌చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా వత్సవాయి, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులను అభినందించారు.

## 25మంది ఐఎఎస్‌ల బదలీ

>> కల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బుడితి రాజశేఖర్ కు ఎక్స్ అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా కొనసాగిస్తూ అగ్రికల్చర్, సెరీకల్చర్ బాధ్యలు అప్పగించారు. పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డిపార్టుమెంట్‌కు కె సునీతను ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్‌గా జీ వాణి మోహన్, ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా పీయూష్ కుమార్ ను నియమించారు. అత్యంత కీలకమైన జీఏడీ పొలిటికల్ బాధ్యతలను ముఖేష్ కుమార్ మీనాకు అప్పగించారు. సురేష్ కుమార్‌కు సీఆర్డీఏ కమిషనర్ గా నియమితులైన కన్నబాబు నిర్వహించిన బాధ్యతలన్నీ అప్పగించారు. సెలవులో ఉండి తాజాగా రిపోర్టు చేసిన సౌరభ్ గౌర్ ను సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ గా నియమించారు. కోన శసిధర్ ను హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. సీఆర్డీఏ కమిషనర్ గా బదిలీ చేసిన కాటమనేని భాస్కర్ కు ఐటీసీ అండ్ ఈ సెక్రటరీగా, ఆర్టీజీఎస్, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం బాధ్యతలను కూడా ఇచ్చారు. వాకాటి కరుణను సెర్ప్ సీఈవోగా,ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీగా యువరాజ్, ముడా వత్ ఎంనాయక్‌కు సోషల్ వేల్ఫేర్ డిపార్టుమెంట్ సెక్రటరీగా నియమించారు. పవన్ కుమార్ కు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. శేషరిగిబాబు కార్మిక శాఖ కమిషనర్ గా, వాడ్రేవు వినయ్ చంద్ ఎండోమెంట్ రెవి న్యూ సెక్రటరీగా పోస్టింగు పొందారు. వీరపాండియన్ ఫ్యామిలీ అండ్ హెల్త్ కమిషనర్ , హరి నారాయణ స్టాంప్స్ డిపార్టుమెంట్ ఐజీగా, గిరిశను ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్‌గా , పాతంశెట్టి రవి సుభాష్ ను ఎన్టీఆర్ వైద్య సేవ సీఈవోగా నియమించారు.

## రాష్ట్రంలో వివిధ జిల్లాలకు బిజెపి చీఫ్‌ల ఎన్నిక

>> డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షునిగా అడబాల సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా పిక్కి నాగేంద్ర, పశ్చిమగోదావరి జిల్లా జనంపూడి శ్రీదేవి. ఏలూరు జిల్లా అధ్యక్షునగా చౌటపల్లి విక్రమ్ కిశోర్, ఎన్టీఆర్ జల్లా అడ్డూరి శ్రీరామ్, గుంటూరు జిల్లా చెరుకూరి తిరుపతి రావు,పల్నాడు జిల్లా, ఏలూరి వెంకట మారుతి శశికుమార్, ఒంగోలు జిల్లా సెగ్గం శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా శ్రీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా సామంచి శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా వసంత సాయిలోకేష్. చిత్తూరు జిల్లా సూరపనేని జగదీశ్వర్‌నాయుడు, కడప జిల్లా ఒంగిటి వెంకట సుబ్బారెడ్డి, సత్యసాయి జిల్లా గోరంట్ల మోహన్ శేఖర్, అనంగపూర్ జిల్లా కొనకొండ రాజేష్, కర్నూలు జిల్లా బాపురం రామకృష్ణ పరమహంస, నంద్యాల జిల్లా అభిరుచి మధులు ఎన్నికయ్యారు.

### వారం - వర్జ్యం

తేది : 22-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.3.19
స్వాతి రా.2.33
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.మ.12.04-12.49
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా కొత్త విశేషాలేవీ చోటుచేసుకోవు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం:** పాత సమస్యలు కొత్త, కోణంలో తారసపడతాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:**జమా ఖర్చులను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటారు. నేర్పుగా ఆర్థిక సర్దుబాట్లను చేసుకోగలుగుతారు.

**కర్కాటకం :** పుకార్లు ప్రచారంలో ఉంటాయి. వ్యక్తిగత హోదాకు మాత్రం మచ్చఏర్పడదు.

**సింహం:**ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో ముఖాముఖి చర్చించవలసిన రావడం నొప్పిగా పరిణమిస్తుంది

**కన్య :** రాబడి కన్నా ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన కార్యక్రమాలను వాయిదా వేయడం మంచిది.

**తుల :** వస్త్ర వ్యాపారస్తులు, ఫైనాన్స్ రంగంలోని వారు మెలుకువతో వ్యవహరించవలసి ఉంటుంది.

**వృశ్చికం:**మీ మనస్సులోని భావాలను ఇతరులకు తెలియని వ్యకండి. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**మకరం:** పనులు నిదానంగా సాగినప్పటికీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి. వస్తు సేకరణ.

**కుంభం:** భగవంతుని మీద భారం వేసి మీ శక్తికి మించిన నిర్ణయాలను అమలుచేస్తారు.

**మీనం :** ఇతరుల అతిజోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు. ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డిప్యూటీ సిఎం అంశాన్ని ఆపేయండి

## కార్యకర్తలతో జనసేన అధిష్ఠానం

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో డిప్యూటీ సీఎం వస్తున్నారనే అంశం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది. కూటమి ప్రభుత్వ పాలన ప్రశాంతంగా కొనసాగుతున్న తరుణంలోనారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ కొందరు టీడీపీ నేతలు చేసిన డిమాండ్ చర్చనీయాంశంగా మారింది. ఈ డిమాండ్ లేవనెత్తుతున్న టీడీపీ నేతల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో జనసేన నేతలు కూడా సీన్ లోకి ఎంటర్ అయ్యారు. లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ నేతలు కోరుకోవడంలో తప్పు లేదని... తమకు కూడా పవన్ ను సీఎంగా చూడాలని ఉందని వారు కౌంటర్ అటాక్ ఇచ్చారు. దీంతో విషయం హద్దులు దాటుందనే అంశాన్ని జనసేన,టీడీపీ అధినాయకత్వం గుర్తించింది.తక్షణం ఈ వ్యవహారానికి చెక్ పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఈ అంశంపై దృష్టి సారించిన టీడీపీ హైకమాండ్ వివాదానికి ముగింపు పలికే విధంగా చర్యలు తీసుకుంది. ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసింది. ఇదే అంశంపై జనసేన కేంద్ర కార్యాలయం కూడా స్పందించింది. డిప్యూటీ సీఎం అంశంపై జనసేన నేతలు, కార్యకర్తలు బహిరంగంగా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో స్పందించవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఇటువంటి ప్రకటనలను ఆపేయాలని ఆదేశించింది.

# సిఎంఎలో ఎంజెపి విద్యార్థుల ప్రతిభ



**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపి గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు.ఈ పరీక్షకు 104మంది విద్యార్థులు హాజరవ్వగా,97మంది విద్యార్థులు హాజరవ్వగా,97మంది ఉతీ ర్ణత సాధించారు.రాష్ట్రంలో 18ఎంజేపి గురుకుల కళాశాలలకు చెందిన 104మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షలకు సిద్దమయ్యారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యా సంస్థ ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందజేసింది.విద్యార్థులకు పలు అంశాల్లో ఎంజేపి కళాశాలల సిబ్బంది సలహాలు సూచనలు కూడా అందజేశారు.ఇటీవల విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో 104మంది విద్యార్థులకు గాను 97మంది ఉత్తీర్ణత సాధించారు.వారంతా సీఎంఏ

### 97మంది ఉత్తీర్ణత
### - మంత్రి సవిత హర్షం

ఇంటర్మీడియట్ అర్హత సాధించారు.ఈ పరీక్షల్లో గట్టెక్కితే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు.సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30నుంచి రూ.40వేల ప్యాకేజీ లభించే అవకాశముంది. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షల్లో 97మంది ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై రాష్ట్ర బిసి,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు.విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్‌కు,కళాశాల సిబ్బందికి,విద్యార్థులకు ఆమె అభినందనలు తెలియజేశారు.బిసి విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.బిసి గురుకుల పాఠశాల,కళాశాల్లో అత్యుత్తమ విద్య అందిస్తున్నారనడానికి ఎంజేపి గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభే ఇందుకు నిదర్శనమని మంత్రి సవిత పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## అందరికీ శుభాలు కలగాలి

### - దేవుని దర్శనం ఆనందం కలిగించింది - తిరుమలలో సినీప్రముఖులు



**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని సినీనటి సంయుక్త, పూరీజగన్నాథ్ కుమారుడు ఆకాశ్‌పూరీ, గాయని మంగ్లీ, ఎమ్మెల్యే విజయశ్రీ ఆకాంక్షించారు. తిరుమల ఆలయంలో ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల నిర్వహణ అద్భుతంగా ఉందని అన్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా వీళ్ళంతా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించు కున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వీరజవాన్ కార్తీక్ వీరమరణం

## సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో రాష్ట్రానికి చెందిన జవాన్ మృతి

### - కార్తీక్ మృతి వార్త కలచివేసిందన్న సిఎం చంద్రబాబు

### - అతని ధైర్యసాహసాలకు శాల్యూట్ అన్న మాజీ సిఎం జగన్

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకశ్మీర్ లో నిన్న సైనికులు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. బంగారువాండ్లపల్లె మండలం ఎగువ రాగిమానుపెంటకు చెందిన కార్తీక్ ముష్కరులను ఎదుర్కొంటూ తీవ్రంగా గాయపడి వీరమరణం చెందారు. ఆయన మృతి పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ సీఎం జగన్‌లు "ఎక్స్" వేదిక వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. కార్తీక్ మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని చంద్రబాబు అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్తీక్ కు సంతాపం ప్రకటిస్తూ... ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జగన్ స్పందిస్తూ... కార్తీక్ చూపించిన ధైర్యసాహసాలకు, త్యాగానికి శాల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఈ కష్ట సమయంలో కార్తీక్ కుటుంబానికి అండగా నిలుద్దామని చెప్పారు. కార్తీక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ తిల్హారీ



**విజయవాడ జనవరి 21 ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ నియమి తులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులనిచ్చింది. హైకోర్టులో సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది. హైకోర్టుసీజేను సంప్రదించాక ఈసీని గవర్నర్ నామినేట్ చేస్తారు. ఇప్పటివరకు ఈసీగా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ నరేందర్ పదోన్నతిపై ఉత్తరాఖండ్ సీజేగా వెళ్ళారు.

# జాతీయ పోటీల్లో రాష్ట్రం సత్తా చాటాలి

## - శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**విజయవాడ.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈనెల 28నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకూ జరిగే 38వ జాతీయ క్రీడాపోటీల్లో ఏపీ క్రీడాకారులు సత్తాచాటాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. విజయవాడ గుణదలలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో ఓల్గా ఆర్చరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 38వ జాతీయస్థాయి పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహించనున్న ఆర్చరీ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందనలు తెలియజేశారు. అనంతరం కృష్ణానదిలో ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ యలమంచి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీచ్ కబడ్డీ కోచింగ్ క్యాంపును శాప్ ఛైర్మన్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. క్రీడాకారుల భవిష్యత్తే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో స్పోర్ట్స్ కోటాను 2శాతం నుంచి 3శాతానికి పెంచిందని, క్రీడా ప్రోత్సాహకాలను భారీగా పెంచిందని వివరించారు. ఏపీ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా సీఎం చంద్ర బాబు నాయుడు గారు కృషి చేస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా క్రీడాకారులకు ప్రయోజనకరంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడావసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. క్రీడాకారుల భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతని, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను విస్తరింపజేయాల్సిన బాధ్యత క్రీడాకారులపైనే ఉందన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగే 38వ జాతీయ పోటీలకు సిద్ధమవుతున్న అథ్లెటిక్స్ మోడ్రన్ పెంటాథ్లన్ క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు గారు సోమవారం కలిసి అభినందించారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ 38వ జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనే లక్ష్యంగా, ప్రథమస్థానమే ధ్యేయంగా క్రీడాకారులు రాణించాలని సూచించారు. ఏపీకి అత్యధిక పతకాలు సాధించి దేశ వ్యాప్తంగా రాష్ట్ర కీర్తిప్రతిష్టతలను ఇనుమడింప చేయాలన్నారు. క్రీడాకారుల భవితకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానికి అనుగుణంగా క్రీడల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని శాప్ ఛైర్మన్ ఆకాంక్షించారు.

## గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఎపిపిఎస్సీ విడుదల

**విజయవాడ,జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రూప్1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఈ ఏడాది మే 3 నుంచి 9వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఏపీపీఎస్సీ వెల్లడించింది. ఈ పరీక్షలు ఉదయం10.00 గంటల నుంచి మధ్యాహ్నం1.00 గంట వరకు జరుగుతాయని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది.

**గ్రూప్ 1 మెయిన్స్ నిర్వహించే తేదీలు**

మే 3వ తేదీ : తెలుగు
మే 4వ తేదీ : ఇంగ్లీష్
మే 5వ తేదీ: పేపర్ 1 జనరల్ ఎస్సే
మే 6వ తేదీ: పేపర్ 2 హిస్టరీ, కల్చరల్
మే 7వ తేదీ: పేపర్ 3 పాలిటీ, లా
మే 8వ తేదీ: ఎకానమీ
మే 9వ తేదీ: సైన్స్, టెక్నాలజీ పరీక్షలను నిర్వహిస్తారు.ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏపీపీఎస్సీ సైట్‌లో తెలుసుకోవచ్చు.

# 'పట్టు విడిచి' 'జట్టు'లో కలసి..

## - పట్టు శాఖ నుండి మావోయిజం వైపు చలపతి అడుగులు
## - ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటి సభ్యుడు చలపతి మృతి

**తవణంపల్లె, జనవరి 21 ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ యామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ సుధ, అలియాస్ చలపతి(62) మృతి చెందడంతో చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలంలోని మత్యం పైపల్లె గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన చలపతి స్వగ్రామం మత్యం పైపల్లె గ్రామం కావడం గమనార్హం. ఇతని నేపథ్యం గురించి వివరాల్లోకి వెళితే... మత్యం పైపల్లె గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబానికి చెందిన రామచంద్రారెడ్డి లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. ఇందులో శివలింగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు మొదటి, ద్వితీయ సంతానం కాగా చలపతిరెడ్డి మూడవ సంతానం. ఇతను 10వ తరగతి వరకు బంగారుపాళ్యంలో తాతగారి ఇంట్లోనే వుంటూ అక్కడి ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించారు. అనంతరం చిత్తూరులో ఇంటర్మీడియేట్‌లో సిరికల్చర్ ఒకేషనల్ కోర్సు చదివారు. అనంతరం అక్కడే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిరికల్చర్ టెక్నాలజి పూర్తి చేసి విజయనగరం జిల్లాలో ఉద్యోగంలో చేరినట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. ఉద్యోగంలో చేరిన తొలినాళ్ళలేనే మావోయిజం వైపు మొగ్గు చూపుతూ నక్సలైట్లతో పరిచయాలు పెంచుకున్నారు. దీనితో సిరికల్చర్ ఉద్యోగంను వదిలి నక్సల్ బరి వైపు మొగ్గు చూపుతూ పూర్తిస్థాయిలో మావోయిస్టు పార్టీలో చేరిపోయారు. అనంతరం దశల వారిగా కేంద్ర కమిటి సభ్యుడు స్థాయికి ఎదిగారు. దండకారణ్యం కేంద్రంగా ఈయన మావోయిస్టు కార్యకలాపాలను సాగించినట్లు తెలుస్తోంది. నక్సలైట్‌గా మారినప్పటి నుండి ఒక్కసారి కూడా స్వగ్రామానికి రాలేదని గ్రామస్థులు, బంధువులు తెలిపారు. ఇదిలా వుండగా 2003 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అలిపిరి వద్ద జరిగిన బాంబ్ దాడి ఘటనలో చలపతి కీలక భూమిక పోషించారు. దీనితో అతనిపై ప్రభుత్వం కోటి రూపాయలు రివార్డు ప్రకటించింది. చలపతి గత కొన్నేళ్ళ క్రితం చత్తీస్‌ఘడ్ వద్ద జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారన్న వార్తలు వచ్చినప్పటికి అది వాస్తవం కాదని పోలీసులు తేల్చారు. ఈనేపథ్యంలో చత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులో ప్రత్యేక పోలీసులు చేపట్టిన చర్చ్ ఆపరేషన్‌లో పోలీసుల కాల్పుల్లో 20 మంది వరకు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఇందులో మావోయిస్టు కేంద్ర కమిటి సభ్యుడు మత్యం పైపల్లెకు చెందిన చలపతిరెడ్డి మృతి చెందినట్లు పోలీసులు ప్రకటించడంతో మత్యం పైపల్లెతో పాటు తవణంపల్లె మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈనేపథ్యంలో చలపతికి చెందిన వివరాలు సేకరించడానికి మీడియా,పోలీసులు పైపల్లె గ్రామానికి పరుగులు పెట్టారు. అయితే చలపతికి చెందిన వివరాలు ఈతరం వారికి అంతగా తెలియకపోవడంతో చలపతి సమాకాలికులు మాత్రం ఆయన గురించి సమాచారం అందించారు. ప్రస్తుతం మృతుడు చలపతి పెద్దన్న శివలింగారెడ్డి మృతి చెందడంతో ఆయన కుమారుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబం మాత్రం గ్రామంలో నివసిస్తోంది. రెండవ సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం మదనపల్లెలోనే స్థిరపడ్డారు. ఘటన గురించి మండలం తీవ్రస్థాయితో చర్చించుకోవడం గమనార్హం.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు మా సమస్యలుగా భావిస్తా

## - ఎపి ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ
## - విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ,.జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు పీఆర్సీ వివిధ దశల్లో ఉందని దానిపై త్వరలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం వెన్యూ కన్వెన్షన్ హాల్లో విద్యుత్ ఉద్యోగులు (ఏపీఎస్ఈబీ) ఏర్పాటు చేసిన డైరీ 2025, క్యాలెండర్ ప్రారంభ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఏపీఎస్ఈబీ ఉద్యోగులు డైరీ 2025ని మంత్రి ఆవిష్కరించారు. క్యాలెండర్ ను ఏపీ జెన్ కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఇంజనీర్ల సంస్థ మనుగడ కోసం రాత్రింభవళ్లు పనిచేస్తారని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదు సర్వీస్ సంస్థ అని అన్నారు. జిల్లాల్లో ఏఈలు, లైన్ల మెన్ల సిబ్బంది కొరత ఉందని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినా విద్యుత్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నారన్నారు. వేరే రాష్ట్రాల విద్యుత్ బోర్డుల కన్నా మన రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని, ఉద్యోగులు కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. విద్యుత్ సిబ్బంది 24 గంటలూ పనిచేసి రాష్ట్రానికి నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందిస్తున్నారన్నారు. రాత్రనక, పగలనక పనిచేస్తున్నారని, విజయవాడ వరదల్లో నేను వారి పనితనాన్ని ప్రత్యక్షంగా చూసానన్నారు. విజయవాడ వరదల్లో బాధితులకు అండగా ఉంటూనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రూ. 10 కోట్ల ను ముందుగా విద్యుత్ ఉద్యోగులు విరాళంగా అందించారన్నారు. వివిధ శాఖల సిబ్బంది దాన్ని స్ఫూర్తిగా తీసుకుని వరద బాధితులకు విరాళాలు అందించారన్నారు. ప్రతి ఏడాది పవర్ సెక్టార్ లో 67 శాతం పెరుగుదల కనిపిస్తుందన్నారు. ఇటీవల రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువ అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి పెట్టుబడులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను చూసి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మన సంస్థ నుంచి కూడా 7 నుంచి 8 గిగా వాట్ల ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగుల తెలియజేసిన సమస్యలను పరిశీలిస్తామన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని అంతేకాకుండా ప్రజలకు ఇంకా మెరుగైన విద్యుత్ సర్వీస్ లను అందించేందుకు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




- ఎపిఎస్ఇబి ఉద్యోగుల డైరీని మంత్రి ఆవిష్కరించిన మంత్రి

# మైనారిటీల ఈద్‌గాహ్ అభివృద్ధికి చర్యలు

## రంజాన్ కల్లా పనులు పూర్తి కావాలి - రూ.50లక్షలు మొదటి విడత నిధులకు సుముఖత

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రచారంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న జామియా మస్‌జిద్‌కు సంబంధించిన ఈద్‌గాహ్‌లో బక్రీద్ పండగ సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ ప్రాంతాన్ని స్వర్గ తుల్యం చేస్తామని(జన్నత్ బనాదూంగా) అంటూ భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన మంగళవారం విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఈదుల గుంటలో ఉన్న ఈద్‌గాహ్ అభివృద్ధికి సంబంధించి క్షేత్ర స్థాయిలో అధికారులు తెలుగుదేశం నాయకులు,మత పెద్దలతో కలసి పర్యటించి ఏం అభివృద్ధి చేయాలనే అంశంపై పరిశీలించారు.ఇక్కడ రంజాన్,బక్రీద్ పండగలకు నమాజులు ఆచరించటానికి ఎండలు,వానలుతో ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి ప్రశాంత వాతావరణంలో నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం కల్పించుటకు చేపట్టాల్సిన అభివృద్ధిని గురించి సమీక్షించారు. అయితే ఈద్‌గాహ్ పరిసరాలు ముళ్ళ పొదలు, పిచ్చిమొక్కలతో నిండి ఉందన్నారు.అంతేకాక ఈ ఆవరణలోనే షాదీమహల్ ఉంది. ఇక్కడ పరిశీలించిన ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి మత పెద్దలతో సమీక్షించారు. ప్రహరీ గోడ నిర్మించండి: షాదీమహల్ బాగు చేయండి: ఎంఎల్ఏ క్షేత్రస్థాయిలో పరిశీలనకు రాగా మసీదు కమిటి సభ్యులు ముతవల్లి అక్రం సాహెబ్, అంజద్, మసీదు మత గురువు రేహాన్ సాహెబ్‌లు అభ్యర్థిస్తూ ప్రహరీ గోడను నిర్మించి ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలన్నారు. అంతేకాక నమాజులు ఆచరించటానికి అనుకూల వాతావరణం చుట్టు ఆహ్లాదకరంగా పచ్చని చెట్లను పెంచాలని అందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. అంతేకాక ఇక్కడ షాదీమహల్‌ను మీ తండ్రి గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ఉన్నపుడు నిర్మించారని కానీ ఇక్కడ కనీస సదుపాయాల్లేదని, మౌళిక సదుపాయాలతో పాటు ఆధునిక కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని షాదీమహల్‌కు వంటశాల లేదన్నారు. మత పెద్దల అభ్యర్థనను విన్న శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మొదటి విడతలో కొన్ని పనులు చేపట్టుటకు రూ.50లక్షలుకేటాయించగలమన్నారు. అంతేకాక ఈద్‌గాహ్ మొత్తం ఎంత స్థలంలో ఉందో సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు.అలాగే ప్రహరీ గోడ వరకు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు తమ వద్ద ఉన్న జెసిబిలతో పరిశుభ్రం చేయాలన్నారు.

మొదటి విడతలో ఈద్‌గాహన్‌లో ఆహ్లాదకరవాతావరణంతో పాటు గోడను బాగు చేయగలమన్నారు.రెండవ దశలో షాదీమహల్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముస్లింలకు అవసరమైన సదుపాయాలతో షాదీమహల్‌ను నిర్మిస్తామని భరోసా ఇచ్చారు.

# కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం దుకాణాలు ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కల్లు, గీత కులవృత్తులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు ఆబ్కారీ శాఖ జిల్లాలవారీగా 335 మద్యం దుకాణాలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో శెట్టిబలిజ, శ్రీశయన, ఈడిగ, గౌడ, యాత, గౌడ్, శెగిడి, గౌండ్ల, గామల్ల కులాల వారు ఉన్నారు. వీరితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉండే సొండి కులస్థులకు 4 దుకాణాలను కేటాయిస్తారు. అదేవిధంగా ఏ జిల్లాలో ఏ ఉప కులానికి ఎన్ని షాపులు కేటాయించాలో కూడా నిర్ణయించారు. అందులో ముఖ్యాంశాలు ఇవే. మరోవైపు త్వరలోనే ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ గీత కార్మిక కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాలకు ఆర్ఈటీ రూపంలో వసూలు చేసే లైసెన్స్ రుసుము అన్ రిజర్వుడ్ దుకాణాల లైసెన్సు ఫీజులో సగం మాత్రమే ఉంటుంది. అన్ రిజర్వుడ్ కేటగిరీలో ఉన్న దుకాణాలకు ఆయా ప్రాంతాల జనాభాను బట్టి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ లైసెన్సు రుసుము వసూలు చేస్తున్నారు. కానీ గీత కార్మికుల కోసం కేటాయించిన దుకాణాలకు మాత్రం అందులో సగం రూ.25 లక్షల నుంచి రూ.42.50 లక్షలు మాత్రమే ఉండనుంది.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**

అడ్వాన్స్ చెల్లించవలసిందిగా కోరుతూ ఋణగ్రహీతలకు రీకాల్ నోటీసు

డియర్ సర్ / మేడమ్,

**బ్రాంచ్ పేరు : పటమట బ్రాంచ్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా**

1) ఋణగ్రహీత : గోవాద సింహాచలం, తండ్రి : సోమిశెట్టి, డి.నెం.54-20/6-10/3, గురునానక్ నగర్, పటమట, విజయవాడ - 520008.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.84940600002931
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 08-01-2024, బకాయి మొత్తం: తేది.22.11.2024 నాటికి రూ.99,331/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 8.80% వార్షికంగా.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.84940600003185
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 08-01-2024, బకాయి మొత్తం: తేది.22.11.2024 నాటికి రూ.82,321/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 8.85% వార్షికంగా.

2) ఋణగ్రహీత : మనెక భవాని, కేరాఫ్ : ఎమ్. దుర్గారావు, డి.నెం.56-2-14/1, రామినేని వీధి, దుర్గా మహల్ రోడ్డు, విజయవాడ - 520010.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.84940600003860
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 10-05-2024, బకాయి మొత్తం: తేది.22.11.2024 నాటికి రూ.36,518/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 8.8% వార్షికంగా.

3) ఋణగ్రహీత : దత్తి నాగలక్ష్మి ప్రవంతి, భర్త : డి. రమేష్, డి.నెం.40-25-18, నేతాజీ వీధి, ఈనాడు ఆఫీస్ దగ్గర, విజయవాడ - 520010.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.84940600002581
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 23-11-2023, బకాయి మొత్తం: తేది.22.11.2024 నాటికి రూ.22,380/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 8.75% వార్షికంగా.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.84940600002959
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 06-04-2024, బకాయి మొత్తం: తేది.22.11.2024 నాటికి రూ.27,166/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 8.8% వార్షికంగా.

**బ్రాంచ్ పేరు : విజయవాడ మెయిన్ బ్రాంచ్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా**

ఋణగ్రహీత : శ్రీ హరీష్ గోవిందాని, తండ్రి : గోవింద్ రామ్, ఫ్లాట్ నెం.301, సౌభాగ్య ఎన్‌క్లేవ్, క్రాంతి కాలేజ్ హాస్టల్ దగ్గర, నాగార్జున నగర్, విజయవాడ - 520008.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.05160600004821
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 30-09-2024, బకాయి మొత్తం: తేది.30.09.2024 నాటికి రూ.2,50,000/- + తేది.30.09.2024 నుండి ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 2% వార్షికంగా.

**బ్రాంచ్ పేరు : మొవ్వ బ్రాంచ్, మొవ్వ, కృష్ణాజిల్లా**

ఋణగ్రహీత : శ్రీ పాకలపాటి విజయ ప్రేమ రవి కుమార్, తండ్రి : చంద్ర శేఖర్, డి.నెం. 3-45, మొవ్వ గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521135.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.82250600007372
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 09-04-2024, బకాయి మొత్తం: తేది.30.09.2024 నాటికి రూ.57,703/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 2% వార్షికంగా.

**బ్రాంచ్ పేరు : వణుకూరు బ్రాంచ్, వణుకూరు, కృష్ణాజిల్లా**

ఋణగ్రహీత : శ్రీ దుట్టా సుధాకర్, తండ్రి : రవీంద్రనాథ్ ఠాగూర్, డి.నెం. 1-68, వణుకూరు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522501.
సూచిక: మీ యొక్క గోల్డ్ లోన్ అకౌంట్ నెం.60590600005277
నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూ: 08-09-2024, బకాయి మొత్తం: తేది.08.09.2024 నాటికి రూ.28,569/- + ఇంకా విధించని వడ్డీ, వడ్డీ రేటు: 2% వార్షికంగా.

పైన తెలిపిన మీ ఋణ ఖాతా మీరు గడువు నాటికి బకాయి చెల్లించనందున పైన తెలిపిన తేదిన నిరర్థక ఆస్తి/ఓవర్ డ్యూగా పరిగణించబడినదని మేము తెలియజేస్తున్నాము. కాబట్టి పైన తెలిపిన తేదీన ఎన్‌పిఏగా మారిన పైన తెలిపిన మొత్తంలను + ఇంకా విధించని వడ్డీతో సహా చెల్లించవలసినదిగా మేము కోరుచున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 21 దినములలోగా, సదరు తేదీ నుండి మీరు చెల్లింపు చేయు తేదీ వరకు పైన తెలిపిన వార్షిక వడ్డీ చొప్పున తదుపరి వడ్డీతో చెల్లించవలెను. మీరు మా వద్ద తాకట్టు పెట్టిన బంగారం బహిరంగవేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయించబడుతుంది. వివరముల కొరకు బ్రాంచ్ మేనేజర్ వారిని సంప్రదించగలరు.

తేది: 21-01-2025, ప్రదేశం: విజయవాడ — మీ విశ్వసనీయులు, బ్రాంచి మేనేజర్

వార్త


కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడేవారు కాదు.

-ఫ్రాంక్లిన్


# శిక్ష సహేతుకమేనా?

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అత్యాచారం, హత్యకేసులో శిక్షలు విధిస్తూ తీర్పు వెలువడింది. నిందితుడిని దోషిగా ప్రకటించిజీవిత ఖైదు శిక్ష వేస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కానీ దానికి సంబంధించిన 172పేజీల తీర్పులోన్యాయమూర్తి వ్యక్తంచేసినఅభిప్రాయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా ఉన్నాయి. న్యాయమూర్తిగా ఉన్నవారికి నిందితుడుదోషా? కాదా!! అన్న సంశయాలు తలెత్తగానే తన ముందున్న సాక్ష్యాధారాలు వాస్తవలోకంలోకి తీసుకుపోతాయి. సాక్ష్యాధారాలను బట్టి నేర నిర్ధారణ జరిగిపోయింది. దోషికి జీవితకాలం జైల్లో ఉండే విధంగా సియల్దలోని అదనపు జిల్లా జడ్జి తీర్పు ప్రకటించారు. అతనికి మరణశిక్షకాకుండా జీవిత ఖైదు ప్రకటించడం, మరణశిక్ష విధించడానికిన్యాయ సూత్రాలు అనుమతించడం లేదన్న వివరణ సభ్య సమాజం రుచించడం లేదు. అతను అత్యాచారం, హత్యలో దోషి అని నిర్ద్వంద్వంగా ప్రకటిస్తూనే మరణశిక్ష విధింపునకు అవసరమైన లక్షణాలులేవని ప్రకటించడం సామాన్య ప్రజానీకానికి అంతుబట్టడం లేదు. ముద్దాయికి మానవ సమాజంలో జీవించే హక్కు లేదనే విషయాన్ని స్పష్టం చేస్తూ జీవితాంతం శిక్షజైలులో గడిపే విధించిన న్యాయస్థానం ప్రస్తుతం తమముందున్న కేసు అత్యంత అరుదైనది కాదని సరిపుచ్చుకున్నారు. కోల్‌కత్తాలో ఈ ఉదంతం జరిగినప్పుడే నిందితుడిని పట్టుకుని ఉరితీయాలని, విద్యార్థులు, డాక్టర్లు తదితర సభ్య సమాజం గొంతెత్తి అరిచింది. బాధ్యులైన వారికి శిక్షలువేయాలన్న డిమాండ్‌తో నిరసనలు, ధర్నాలు చేసారు. చెప్పాలంటే మహిళా లోకం ఆక్రందించింది. తీరా ఆ వ్యక్తిదోషిగా తేలాక అందరూ కోరినట్లుగా, భావించినట్లుగా ఉరిశిక్షవేస్తే బాగుంటుందనుకున్నారు. కానీ న్యాయవ్యవస్థలో కీలకంగాఉండేవారు సామాజిక స్థితిగతులు కాలమాన పరిస్థితులు కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందనే విషయంలో మరి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేది. దేశవ్యాప్తంగా ఎంతో సంచలనం సృష్టించిన ఈ కేసును కేవలం సాధారణ తీర్పుతో నీరుగార్చారని, నేర తీవ్రతను బట్టి కాక, న్యాయ నిబంధనలకు సరిపోవంటూ దోషికి మరణించే వరకూ జీవించే అవకాశం కల్పించడమే విస్మయపరిచింది. తీర్పులో క్షణికావేశంలో నేరంచేశాడని, బాధితురాలిపై అతనికి వ్యక్తిగత ద్వేషాలేమీ లేదని, నిందితుడికి నేర చరిత్ర లేదని తేల్చిపారేసారు. హత్యలు క్షణికావేశంలో జరగచ్చు. కానీ ఒంటరి మహిళపై అత్యచారానికి తెగబడడం కామోద్రేకమే. అదీగాక స్త్రీ నిర్భలత్వాన్ని ఆసరాగా చేసుకునే చులకన భావమే తప్పఏవిధంగానూ క్షణికావేశంగా అభివర్ణించలేం. ఆడవాళ్ల మీద జరిగే ఏ రకమైన అత్యాచారమైనా అదివారి బలహీనతను ఆసరాగా తీసుకునేదని ప్రతి ఒక్కరికీ తెలిసిందే. భాష్యాలు ఎన్నైనా, ఎన్ని రకాలుగానైనా చెప్పచ్చు. వారు నమ్మిన మేరకేశిక్షను విధించే వెసులుబాటు ఉండచ్చు. కాదనలేం. అందుకే కింది కోర్టు ఇచ్చేతీర్పును పై కోర్టు, అది ఇచ్చే తీర్పును ఆపై కోర్టు మార్చచ్చు. కొత్త కొత్త భావనలకు, భాష్యాలు వ్యక్తం చేయచ్చు. కానీ ప్రస్తుత తీర్పులో సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో కూడా ఆలోచించాలి. క్షణికావేశంలో చేసిన హత్యాచారమని, ఇదేమీ అరుదైనది కాదనడంఅంటే సమాజంలో ఇలాంటివి సర్వసాధారణమైనవేనన్న అభిప్రాయం స్ఫురిస్తోంది. అత్యాచారమంటే అదొక మానసిక క్రూరత్వం. ఇక్కడ సందేహాలబ్ధికి ఆస్కారమే లేదు. సమాజ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నేరాల విజృంభణకు, ఆస్కారమేలేని విధంగా శిక్షలు హెచ్చరికగా ఉంచాల్సిన బాధ్యత న్యాయ పాలికలపై ఉంది. గతంలో నేర చరిత్ర లేదంటే ప్రథమ తప్పు అనుకోవాలా? ప్రథమ తప్పుకు చట్టంలో ఏదైనా వెసులుబాటు ఉంటుందా? వేటికీ పొంతన లేకపోవడం విస్మయమే! మహిళా సమాజం ఏమనుకుంటుందో అర్థం చేసుకోలేని నేరస్తుడు నేరానికి పాల్పడినా, సభ్య సమాజం ఏమనుకుంటుందని ఆలోచించకుండా ఇచ్చే శిక్షలుసమాజ సంస్కరణలకు పనికి రావని తెలినా ఆమోదించాల్సిందే. పవిత్ర భారతదేశంలో స్త్రీని నిస్సహాయంగా చూసే దృష్టి నుంచి మృగాళ్ల దృష్టిని మరల్చాలంటే కఠినశిక్షలనే సభ్య సమాజం కోరుకుంటుంది. పని ప్రదేశాల్లో తమకు భద్రత కొరవడిందని బాధపడే మహిళా లోకానికి పని ప్రదేశాల్లో కమిటీలు వేసిచేతులు దులుపుకోవడం కాదు. ఊరట కలి గించాలి కూడా! ఈ కేసు విషయంలో ఆదినుంచి దర్యాప్తులు ప్రభుత్వాల చేతులు మారిపోయి విశృంఖల రాజకీయ వాతావరణాన్ని సృష్టించాయి. నేరంజరగడమనేది సామాజిక అంశమైనా ఎందుకనో వేర్వేరుపార్టీలు పాలనాపరంగా జోక్యం చేసుకోవడంతో వివాదాస్పద పరిస్థితులు తలెత్తాయి. అవన్నీ అనివార్యంగా చోటు చేసుకున్నవే. ఆ రాష్ట్రంలోనే గత యేడాది 'పోక్సో' కేసుల్లో మరణశిక్ష పడిన దాఖలాలుండగా ప్రస్తుత కేసును అంత తీవ్రంగా ఎందుకు పరిగణించలేకపోయారనే మీమాంసపై చర్చ నడుస్తోంది. ఈతీర్పు పట్ల పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తీర్పుపై అప్పీల్‌కు సన్నహాలు చేస్తున్నారు. కానీ ఈ కేసులో నిందితుడు దోషియని స్పష్టంగా తేలాక ఈ పాటి కనికరం సబబుగానూ, సహేతుకంగానూ లేదేమో! బాధితు రాలి మరణానికి 10 లక్షలు, అత్యాచారానికి ఏడు లక్షలు లెక్కగట్టి బాధితురాలి తల్లి తండ్రులకు పరిహారం చెల్లిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోర్టు తీర్పులో ఉండగా, బాధితురాలి కుటుంబం నిరాకరించింది. ఇలాంటి వారు కోరుకున్నది దోషికి మరణశిక్ష తప్ప జీవితాంతపు కారాగారవాసం కాదు. అందుకే కోర్టు తీర్పుపై వారిలో తీవ్ర అసంతృప్తి ఉండడం మాత్రం సహేతుకమే.

> ఇతరుల నుంచి నీవు ఏమి ఆశిస్తావో దానినే ఇతరులకు చేయడం నిజమైన మానవ ధర్మం.
>
> సోక్రటీస్



> ఏదైనా మంచి సాధించాలనుకున్నప్పుడు శ్రమించే భావం, విమర్శలను భరించే సహనం ఉండాలి.
>
> షేక్ స్పియర్



## ప్రజావాక్కు



### హాస్యాన్ని అపహాస్యం చేయవద్దు

మన తెలుగు సినిమాలు రోజు రోజుకు మరీ దారుణంగా తయారవుతున్నాయి. కథలో దమ్ము లేకపోయినా, బూతు సంభాషణలను నమ్ముకుని సినిమాలు తీయడం అలవాటుగా మారింది. ప్రేక్షకులను థియేటర్‌కి రప్పించడానికి బూతు డైలాగులను ఎరగావాడుతున్నారు. చివరికి పిల్లల చేతకూడా బూతు సంభాషణలు పలికిస్తున్నారు. ఈ చెత్త మాటలు రాసే రచయితలు కాస్త సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని రాస్తే బాగుంటుంది. ఈఅశ్లీల, బూతు డైలాగులు సమాజంలో ఊతపదాలుగా మారడం మన దౌర్భాగ్యం. హాస్యమంటే బూతుమాటలని దర్శక, నిర్మాతల నమ్మకం అనుకుంటా. అదేహాస్యమని భావించడం ప్రేక్షకుల దౌర్భాగ్యం. దర్శకనిర్మాతలు కేవలండబ్బునే కాకుండా సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని సినిమాలు నిర్మిస్తే, పదికాలాల పాటు గుర్తుండిపోతారు. కామెడీఅంటే హాయిగా కుటుంబ సమేతంగా నవ్వుకోవాలి. హాస్యమంటే వెకిలిచేష్టలు, రెండర్థాలు, అవహేళన చేయడం కాదని, తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### యుజిసి నిబంధనలు పాటించాలి

ఇటీవల రాజస్థాన్‌లో యుజిసి నిబంధనలు పాటించనందుకు ఆ కోర్సులను నిషేధించారు. గానీ అసలు సరైన అనుమతే లేకుండా డిగ్రీనుండిఎన్నో కోర్సులను దూరవిద్య పేరుతోకోర్సులు ఆఫర్‌చేస్తూ చివరికి ధ్రువపత్రాలు నకిలీ అనితెలిసి ఎంతో డబ్బు నష్టపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటివి కొన్ని ఉన్నట్లు భోగట్టా. కావున ఇటువంటి వాటికి ప్రజాప్రకటన ఇస్తే మంచిది. అభ్యర్థులు యుజిసి అనుమతి ఉన్న వాటినే ఎంచుకొని భవిష్యత్తులో జాగ్రత్తగా చూసి కోర్సులు చేయాలి.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### దావోస్‌లో పర్యటిస్తున్న తెలుగు సిఎంలు

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గురుశిష్యులు అయిన నారా చంద్రబాబు నాయుడు, శ్రీ రేవంత్ రెడ్డి, తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తూ, తమ రాష్ట్రాల అభివృద్ధి కొరకు శ్రమిస్తున్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండాతెలుగు ప్రజల కొరకు వారిభవిష్యత్తు కోసంపాటుపడుతున్నతీరు హర్షణీయం. ప్రజల జీవితాలలో వెలుగులు నింపడమే వారిరువురి అభిమతంగా ఉండడం ఆనందదాయకం.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనాలు

రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలుఏర్పాటుచేసి వివిధరకాల మొక్కలనునాటడం జరిగింది. అన్నిరకాల మొక్కలు, పండ్ల మొక్కలు నాటి వాని రక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ప్రస్తుతం అనేక గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నీరు పోసేవారు లేక ఎండిపోయి మందు బాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. గతంలో గ్రామంలో వున్న యువత, వృద్ధులు స్వచ్ఛమైన గాలి కోసం పల్లె ప్రకృతి వనాలకు వెళ్ళేవారు. అంతట ఎండి కళావిహీనంగా మారాయి. అధికారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం తేవాలి. ప్రతీ రోజూ వానికి నీరు పోసి ఏపుగా మొక్కలు ఎదిగేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### విభజన హామీల మాటేమిటి?

రాష్ట్రపర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కేంద్రం రాష్ట్రానికి ఎంతో సహాయం చేస్తున్నదని ముక్త కంఠంతో చెప్పారు! కానీ చాలా అంశాల్లో స్పష్టత లేదు! ఉదాహరణకు రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ ఇస్తున్న రుణభారం రాష్ట్రం మీదే పడుతుంది? అలాగే గతంలో పవన్ కళ్యాణ్ విభజన చట్టంప్రకారం కేంద్రంనుంచి రావాల్సిన నిధులుపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రానికి 74వేలకోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఆ నిధులు ఇంతవరకు జమఅయిన సమాచారం లేదు? సదరు నిపుణులు కానీ పవన్ కళ్యాణ్ కానీ దీనిపై ప్రజలకు వాస్తవాలు చెప్పాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కొత్త కోర్సులు ఇంటర్‌లో అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ కోర్సులలో నూతన సంస్కరణలో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరం నుండితెలంగాణరాష్ట్రఇంటర్మీడియట్ స్థాయిలో గురుకులాలలో కూడా సామాజిక శాస్త్రాలను ప్రారంభించాలి. సైన్స్ మ్యాస్ సబ్జెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ సామాజిక శాస్త్రాలైన ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కామర్స్ వంటి కోర్సులను కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టాలి. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ యుజిసి ఉన్నత విద్యాస్థాయిలో డిగ్రీకోర్సులలోకూడా ఈ విద్యా సంవత్సరంనుండి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆదేశాలు జారీ చేస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# చేనేత శంఖారావంవైపు అడుగులు

**రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణ యించారు. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున 'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు.**

శిరందాసు నాగార్జున

చేనేత వర్గానికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేదు. రాష్ట్రంలో వ్యవసాయం తరువాత అత్యధిక మంది చేనేత, దాని అనుబంధ రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. రాజకీయంగా బలపడటం కోసం, శాసనసభా స్థానాల్లో తమ వాటాకోసం రాష్ట్రంలోని చేనేత కులాలు ఏకమవుతున్నాయి. దేశంలో తరతరాలుగా చేనేత వృత్తిపైనే జీవించే కులాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి పద్మశాలి, దేవాంగ, జాంద్ర, పట్టుసాలి, తొగట వీరక్షత్రియ, స్వకులశాలి, కుర్నీసెట్టి (కుర్ణి)(నెస్సి), సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, కరికాల భక్తులు, సాధనాసూరులు, బావసార క్షత్రియ, ఖత్రి, నీలి, నీలకంఠి, కోస్టి, ముదలియార్‌మొత్తం 18 చేనేత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇవి అత్యంత వెనుకబడిన కులాల(ఎంబీసీ) జాబితాలో ఉన్నాయి. జాతీయ స్థాయిలో చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం (నేషనల్ హ్యాండ్‌లూమ్‌డే) నిర్వహించాలని 2015లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ రంగానికి చెందిన కులాల నుంచి రాష్ట్ర శాసనసభలో ఒక్కరు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత శాసనసభలో ఆ ఒక్కరు కూడా లేరు. చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపమే దీనికి ప్రధాన కారణం. ఇతర కులాలు, రంగాల నుంచి శాసనసభ్యులుగా ఎన్నికవుతున్నారు. మంత్రులు అవుతున్నారు. ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే, చేనేత రంగం విషయానికి వచ్చేసరికి రాష్ట్ర జనాభాలో దాదాపు 13శాతం మంది ఉన్నా, రాజకీయ పార్టీలు వారికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరంటే ఒక్కరే ఉన్నారు. ఈ రంగానికి చెందిన వారికి మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 1,77,447 మంది చేనేత కార్మికులు ఉన్నారు. ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. దీర్ఘకాలంగా చేనేత కులాలకు చెందిన వారికి మంత్రిపదవి ఇవ్వకపోవడం వల్ల వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన మంత్రులకు చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వారికి ఈ రంగం పట్ల తగినంత అవగాహన లేకపోవడం వల్ల వీరి సమస్యల పరిష్కారంపట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్, రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, ఇతర సౌకర్యాలు వంటి సమస్యలు సమగ్రంగా తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈ కారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఆ సమస్యల పరిష్కారం దిశగా కూడా అడుగులు పడటం లేదు. అవగాహనా లోపం వల్ల నిజమైన చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అందడంలేదు. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు ఇచ్చే పథకం ఇంట్లో చేనేత మగ్గం ఉన్నవారికే వర్తిస్తుంది. మగ్గం పట్టే ఇల్లు అద్దెకు తీసుకునే స్తోమతలేని కార్మికులు బయట షెడ్లలో నేత



నేస్తారు. జీవితాంతం షెడ్లలోనే నేతనేసే కార్మికులు వేలల్లో ఉన్నారు. వాస్తవానికి ఈ పథకం వారికి వర్తించాలి. ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు చేనేత కార్మికునిబతుకు చిత్రం తెలియకపోవడం ఇలా జరుగుతోంది. రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితిగతులను, వృత్తిపరంగా వారు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వానికి అర్థమయ్యేరీతిలో వివరించవలసి ఉంది. అందుకు చేనేత వర్గాలనుంచి, చేనేతరంగంపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులు నేతలుగా ఎదగవలసి ఉంది. గతంలో మాచాని సోమప్ప, ప్రగడ కోటయ్య, పుచ్చల సత్యనారాయణ, కుండా రామయ్య, అగిశం వీరప్ప, దామర్ల రమాకాంతరావు, గోలి వీరాంజనేయులు వంటివారు మరణించిన తరువాత ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వ లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. వారు చేనేత కార్మికుల మధ్యే తిరిగేవారు. వారికి చేనేత సమస్యలపై పూర్తి అవగాహన ఉండేది. అందువల్ల వారి హయాంలో ఈ రంగానికి ఎంతో మేలు జరిగింది. ఆ తరువాత ఈ కులాల వారు రాజకీయంగా బలహీనమవడం వల్ల చేనేత రంగానికి తీవ్ర నష్టం జరుగుతూ వస్తోంది. ఈ కులాల వారికి, కార్మికులకు న్యాయం జరగడంలేదు. చేనేత వర్గాల వారు దాదాపు 65లక్షల మంది, అంటే రాష్ట్ర జనాభాలో 12 శాతం మంది ఉన్నా ఒక్క మంత్రి పదవి కూడా లేదు. చేనేత మంత్రిత్వశాఖ ఈ వృత్తి గురించి తెలియని, మరో కులం వారు నిర్వహించడం వల్ల వారికి చేనేత సమస్యలపై అవగాహన ఉండదు. నేరుగా చేనేత రంగంతో సంబంధం ఉన్న, చేనేత వృత్తి, ఆ రంగంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నవారు శాసనసభలో, మంత్రి మండలిలో ఉండవలసిన అవసరం ఉంది. ఆ దిశగా, రాజకీయ లక్ష్యంతో ఉద్యమించాలని చేనేత కులాల వారు నిర్ణయించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాల పునరేకీకరణ అవసరాన్ని గుర్తించారు. గతంలో క్రియాశీలకంగా ఉన్న కొన్ని సంఘాలు వివిధ కారణాల వల్ల ప్రస్తుతం యాక్టివ్‌గా లేవు. అందువల్ల కూడా ఈ రంగానికి నష్టం జరిగింది. దాదాపు 8 ఏళ్ల క్రితం ఏర్పడిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. ఫెడరేషన్‌ని బలోపేతం చేయడంతోపాటు చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అన్ని చేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. చేనేత రంగానికి ప్రసిద్ధి చెందిన గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల ఫెడరేషన్ ఈ18 కులాలలోని ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో చేనేతవర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలు, ఆయా కులాల పెద్దలు పాల్గొన్నారు. అందరూ కలసికట్టుగా రాజకీయంగా తమకు రావలసిన వాటాను రాబట్టుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. అయితే, ఇందుకు చేనేత కులాల ఐక్యతతోపాటు యువతను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, చాలా శ్రమించవలసి ఉందని గుర్తించారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పని చేయాలని తీర్మానించారు. రాష్ట్రంలోని చేనేత కులాలతో పాటు, చేనేత సంఘాలనుకూడా కలుపుకు పోవాలని నిర్ణయించారు. రాష్ట్రంలో45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపుపై ప్రభావం చూపగల స్థాయిలో చేనేత కులాలు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంటే, అంతమంది ఎమ్మెల్యేలను నిర్ణయించగల స్థితిలో వారుఉన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా, నిరంతరం చేనేత వర్గాలు రాజకీయంగా ఎదగడానికి కృషిచేయాలని భావిస్తున్నారు. చేనేతకులాలలో ఐక్యత, బలప్రదర్శన కోసం రాష్ట్రస్థాయిలో భారీఎత్తున'చేనేత శంఖారావం సభ' నిర్వహించాలని నిర్ణయించారు. ●

# ట్రంప్ 2.0 అధిగమించాల్సిన సవాళ్లు!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

డొనాల్డ్ ట్రంప్ ఈజ్ బ్యాక్ అగేన్. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండవ సారి శ్వేతసౌధంలోకి అడుగిడి పదవీ బాధ్యతలు స్వీకరించిన వేళ పలు సవాళ్లు ఆయన పాలనకు ప్రధాన అంశాలుగా నిలువనున్నాయి. అమెరికాకు అనుకూలంగా తమ అంతర్గత సమస్యలకు పరిష్కారాలను చూపుతూనే విదేశీ సవాళ్లకు పరిష్కారాలు చూపుతారని ప్రపంచ ప్రజలు టెంపరి ట్రంప్‌ను విశ్వసిస్తున్నారు. రిపబ్లికన్ అధ్యక్షుడిగా రెండు సార్లు గెలిచిన డొనాల్డ్ ట్రంప్ 2001-09 మధ్య డెమొక్రాటిక్ పార్టీలో, 2011-12 మధ్య స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయాల్లో పని చేశారు. తొలి దశలో అధ్యక్షుడిగా పలు కుంభకోణాలు, పక్షపాత ధోరిణిలు, విచారణలు, అక్రమ లైంగిక సంబంధాలు లాంటివి ఎదుర్కొని అత్యంత వివాదస్పద అధ్యక్షుడిగా 'అన్‌ప్రెసిడెంటెడ్ (తనదైన కొత్తదనం)' అని పిలువబడ్డారు. 20 జనవరి 2025 రోజున అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్, అమెరికా ది గ్రేట్ అగైన్, ఇక స్వర్ణయుగమే, మూడవ ప్రపంచ యుద్ధం వద్దు, అక్రమ వలసలపై ఉక్కుపాదం, ఉగ్రవాద సంస్థల మెడపై కత్తులు అంటూ చేసిన ప్రసంగం రానున్న రోజుల్లో నిజం కావాలి. ట్రంప్ 2.0 పాలనకు గీటురాయిగా నిలువనున్న ప్రధాన అంశాలను ప్రస్తావించే ప్రయత్నం చేద్దాం. ట్రంప్ పదవీ బాధ్యతలు తీసుకోవడానికి కొన్ని గంటల ముందే ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య గత 15నెలలుగా జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం, తొలి దశ ఒప్పందం అమలులోకి రావడం జరుగుతున్నది. గత 1059 రోజులుగా జరుగుతున్న ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర లక్షల మందిని పొట్టన పెట్టుకో గాయాల పాలు చేయడం, కనీసం పది మిలియన్ల ఉక్రెనియన్లు నిరాశ్రయులుగా మారి ఆకలిచావుల అంచున ఉన్నారు. నేడు మాస్కో, కీవ్ నగరాల మధ్య చర్చలుప్రారంభమై, రెండు దేశాల మధ్య కనీసం సుహృద్భావ వాతా వరణంలో ఓ అంగీకారానికి రావడానికి ట్రంప్ చొరవ చూపాల్సి ఉంది. కాల్పులు/యుద్ధ విరమణ చర్చలను ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ రష్యా మాత్రం ససేమిరా అంటున్నది. ఉక్రెయిన్‌కు బాసటగా నిలుస్తూనే రష్యాను ఒప్పించడం కొంత కష్టంగానే తోస్తున్నది. సమీప దేశాల నుంచిఅక్రమ వలసలను నిరోధించడానికి సరిహద్దు చుట్టు ఇనుప గోపురశైలిలో కంచెలు నిర్మిస్తామని ట్రంప్ ఇప్పటికే




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

తెలియజేయడం విన్నాం. మెక్సికో, కెనడాల నుంచి అక్రమ వలసలను, మాదకద్రవ్యాల అక్రమరాకను కట్టడి చేయడానికి కఠినచర్యలు తీసుకోవడం, బహిష్కరణ వేటు వేయడం, అనధికార వలసదారులకు కళ్లెంవేయడం, కఠిన శిక్షలువిధించడం, వీరిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించడం జరుగుతుందనితెలిపారు. కెనడాను అమెరికాలో ఒకరాష్ట్రంగావిలీనం చేసుకుంటామని, ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోను ఆ రాష్ట్ర గవర్నర్‌గా నియమిస్తామని ఎగతాళికూడా చేయడంచూసాం. విదేశాల అక్రమమానవ వలసలను కచ్చితంగా నివారించడానికి చర్యలు తీసుకోనున్నారు. మేడిన్ ఇన్ అమెరికా నినాదాన్ని కార్యరూపం దాల్చడానికి విదేశీ వస్తు వులపై, ముఖ్యంగా చైనా వస్తువుల వరదలపై 10 60 శాతంవరకు పన్నులు విధిస్తామని తెలియజేశారు. అమెరికా ఫస్ట్" అనే నినాదంతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వాణిజ్యానికి ఊపును తీసుకురావాలని చూస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ ఓటమి సమయంలో 06 జనవరి 2021 రోజున క్యాపిటల్ భవనంపై దాడి చేసిన దాదాపు 1,000 మంది ట్రంప్ అభిమానులు లేదా అనుచరులపై పెట్టిన కేసులను తొలగించి, వారిని దేశ భక్తులుగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రనేరాలు చేసినవారికి మాత్రం శిక్షలు పడతాయని కూడా తెలిపారు. ప్రపంచమే అగ్నిగుండం అయిపోతున్నది. భూతాపం భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. పారిస్ ఒప్పందానికి లోబడి కార్బన్ ఉద్గారాల వాడకాన్ని తగ్గించి విద్యుత్తు వాహనాలకు పట్టంకట్టాల్సి ఉంది. అధిక కార్బన్ ఉద్గారాలకు కారణమైన అమెరికా లాంటి అభివృద్ధిచెందిన దేశాలు వాతావరణ ప్రతికూల మార్పులకు చెక్‌పెట్టడానికి నిర్దిష్ట ప్రణాళికలను అమలు చేయాల్సి ఉన్నది. అబార్షన్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేయడం, అమెరికా అభివృద్ధికి దోహదపడే రంగాలకు పన్నుల్లో రాయితీలులేదా తగ్గించడం, ఎల్‌జిబిటి క్యూ లేదా ట్రాన్స్ జెండర్ వర్గాలకు చట్టపరమైన రక్షణలు కల్పించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం, సామాజిక భద్రతకు పెద్దపీట వేయటం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యంఇవ్వడం, గృహనిర్మాణరంగానికి ఊపిరులూదడం, సెమీకండక్టర్ చిప్‌ల తయారీకి యూఎస్ చైనా తైవాన్‌ల సహకారం పెంచుకోవడం, ఏఐక్వాంటమ్ సైన్స్ రంగాలకుప్రాధాన్యం ఇవ్వడం, ఎగిరే కార్లను ప్రవేశపెట్టడం లాంటి ఎజెండాతో ట్రంప్ పాలన ప్రారంభం కానుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ●

# మరుగున పడుతున్న మాతృభాష?

సి.హెచ్. పద్మ

మనిషికి చావుపుట్టుకలు సహజం - ఇది కర్మ సిద్ధాంతం. అలాగే, భాషకూ చావుపుట్టుకలు ఉంటాయా? ఇది కచ్చితంగా ఖర్మ సిద్ధాంతమే. ఇది ప్రతి తెలుగు భాషాభిమానినీ వేధించే విషయం. ఒకవేళ భాషకు కాలం చెల్లిపోవటం నిజం అయితే, అది కొన్ని భాషలకేనా లేక అన్ని భాషలకూ ఈ గతి సంభవిస్తుందా? ఈ విషయంపై లోతైన చర్చ అవసరం. ఇక మన మాతృభాషను గురించి చాలా మంది భాషావేత్తలు ప్రస్తుత సామాజికాంశాలను, జరుగుతున్న పరిణామాలను ఎన్నో కోణాల నుండి పరిశీలించి, తెలుగుభాష కొంతకాలం తరువాత మృతభాషగా పరిణమించబోతుందని హెచ్చరిస్తున్నారు. అసలు భాష మరణించటం అంటే ఏమిటి అనే దానికి సమాధానంగా ఆ భాషను మాట్లాడేవారు కానీ, నేర్చుకొనేవారు కానీ లేకపోవటంగా మనం భావించవచ్చు. భాషా వినియోగ శూన్యతకు కారణాలు ఆ భాషను మాట్లాడే ప్రాంతంలోని సామాజిక అంశాలు ప్రపంచస్థాయి గర్తింపును సంతరించుకోలేకపోవటం, భాషను సాధికారికంగా ఉపయోగించలేకపోవటం, మన భాషలో శాస్త్ర, సాంకేతిక విషయ బోధనలు లేకపోవటం వంటి ఎన్నో విషయాలను చెపుకోవచ్చు. తెలుగు అంతరించిపోతుందేమో అని మనం ఎంతో ఆందోళన చెందుతున్నాం. కానీ ఏది అసలైన తెలుగు అని మనం భావిస్తున్నాం? ప్రస్తుతం మనం మాట్లాడేదా? మన పూర్వుల వాడకంలో ఉన్న తెలుగా? ప్రస్తుతం వినియోగంలో ఉన్నదే తెలుగు అనుకొంటే, ఇప్పుడు భాషలో సహజత్వం, తెలుగుతనం తగ్గుముఖం పట్టాయని ఆందోళన చెందుతున్నాం. అసలు భాషాస్వరూపమే తన రూపురేఖలు మార్చుకొంటూపోతుందని భావిస్తున్నాం. తెలుగుభాషకు దూరం అయినవారిగా, తెలుగుతనం తెలియని తెలుగు వారిగా నిలిచిపోవలసివస్తుందేమో. ఇదంతా సహజమే అయితే, నన్నయ వంటి కవిశ్రేష్ఠుడు 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్' అని చెప్పటం - ఇటువంటి ఎన్నో అంశాలను ఎంతో ముందుచూపుతో గ్రహించటం వలనేనా! జరుగుతున్న విషయాలను గమనిస్తే, మన భాషకు గ్రహపట్టినట్టుగా భావించటం ఎంతో సమంజసం. మన మాతృభాష మరుగునపడుతూ ఉందనీ, కొంతకాలానికి పూర్తిగా తొలిగిపోతుందనీ మథనపడుతున్న మనం భాష పునరుద్ధరణకు పూనుకోవటం తప్పనిసరి అని భావించాలి. కొన్ని దేశాలు, వాటి సొంతభాషలోనే చిన్న చదువులనుండి, ఉన్నత చదువుల వరకూ చదువుకొనే అవకాశం కలిగించటమే కాకుండా, ఆయాదేశాలలో చదువుకోసమో, ఉద్యోగాల




కోసమో వచ్చేవారికి అక్కడి భాష వచ్చితీరాలనే తీరుతో వ్యవహరించటం వలన ఇటువంటి దేశాలకు వెళ్ళాలనుకొనేవారు తప్పనిసరిగా ఆయా దేశభాషలను నేర్చుకోవలసి రావటం వల్ల, ఆ దేశాల భాషావ్యాప్తి విస్తృతంగా జరుగుతూ వస్తుంది. అలాగే, తెలుగు ప్రాంతంలో విద్యను అభ్యసించటం కోసంగానీ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటానికి గానీ వచ్చే ఇతర ప్రాంతాలవారికీ, ఇతర దేశాలకూ తెలుగు భాష కచ్చితంగా వచ్చితీరాలని నియమం మనకు ఉన్నట్లయితే, మన తెలుగు ప్రాంతానికి పై కారణాల కోసం వచ్చే విదేశీయులు సైతం మన తెలుగుభాషను నేర్చుకొని తీరాల్సి వస్తుంది. ఇది అమలులోకి వస్తే, కచ్చితంగా మనభాష కూడా విస్తృత వ్యాప్తిని, ప్రపంచస్థాయిలో ఆధిక్యతనూ తెచ్చుకొంటుంది. ఆంగ్లభాష రాకుండా మనం విదేశాలకు వెళ్ళి చదువుకోవటం కానీ, ఉద్యోగం కానీ చేయలేం. ఆంగ్లం అంత తప్పనిసరి అయింది నేడు. మరి మన తెలుగు ప్రాంతంలో అవే కారణాలతో వచ్చేవారికి మాత్రం తెలుగు భాష రాకపోయినా, అవకాశాలు అనేకం. అంతదాకా ఎందుకు తెలుగు మాట్లాడటం, రాయటం కూడా రాని అచ్చమైన తెలుగు వీరులు కూడా పరాయిభాషల ఆసరాతో గౌరవాలను పొందుతూ ఉండటం అనేది మనం గమనిస్తున్న నిత్య దౌర్భాగ్యం. ఇటువంటి ఎన్నో అంశాలు మన తెలుగును మరుగున పడేస్తున్నామనడంలో సందేహంలేదు. కర్మ సిద్ధాంతవాదులమైన మనం తెలుగు ఇక్కడ మరణించినా ఇంకోచోట ఇంకో పేరుతో మనుగడలో ఉంటుందన్న భావంతో సర్దుకుపోతున్నామనటం అతిశయోక్తికాదు. తెలుగు ప్రాంతంలో తెలుగుభాష అంతరించిపోతే, ఏ భాష మనుగడలోఉంటుంది? పూర్వం తెలుగుభాషలో చాలా వరకు శబ్దజాలం సంస్కృత, ప్రాకృత భాషలోని పదజాలంతో విడదీయరానంతగా కలిసిపోయి, మనం మాట్లాడే తెలుగులో అవి కూడా తెలుగు పదాలేనేమో అనుకొనే విధంగా అల్లుకొని పోయాయి. అలాగే, ప్రస్తుతం వాడకంలో ఉన్న తెలుగులో హిందీ, ఉర్దూ, అరబిక్, రష్యన్, ఆంగ్లం వంటి భాషల్లోని పదజాలం విస్తృతంగా చొచ్చుకొని వచ్చింది. ఈ పరభాషా పదజాల ప్రవేశాన్ని మనం ఆపగలమా? సముజాయించు, ఫిరాయించు, రోడ్డు, కారు వగైరా వగైరా పదాలు సహజమైన తెలుగు పదాల్లాగానే వాడబడుతున్నాయి. ఇలాంటి పదజాలాలు చిక్కని తెలుగును విలీనం చేస్తున్నాయి. ఇంతకుముందు చెప్పుకొన్నట్టి తెలుగు ప్రాంతంలో మనుగడకు ఎవరికైనా మినహాయింపు లేకుండా తెలుగు తప్పనిసరి అనే నియమం అమలుల్లోకి రాగలిగితేనే తెలుగుతనం పరిపుష్ఠం అయి చాలాకాలం మనుగడనుసాగిస్తుంది. ఆదిమకాలంలోని రకరకాల చప్పుళ్ళు, అరుపులు ఒక భాషగా రూపాన్ని సంతరించుకొని, ఇన్ని భాషలుగా విడిపోయి, కొంతకాలం ఆయా భాషలు తమ స్వయం ప్రతిపత్తిని స్థిరం చేసుకొని, మరల అన్ని భాషలు ఒకే భాషగా సమ్మిళితమై పూర్వపుస్థితికి జారిపోతామేమోననే సందేహం కలగక మానదు. ప్రస్తుతం చక్కని చిక్కని తెలుగుభాషావిలీనానికి వెనుక గల కారణాలను గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ●

# అమరావతి వార్త

## 7నెలల్లోనే రాష్ట్రానికి రూ.4లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి

### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 7నెలల్లోనే రూ.4లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన



మల్లికారుజనరావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు కృషి తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని ఇది శుభపరిణామం అన్నారు. ఐదేళ్ళ జగన్ అరాచక విధానాల వల్ల రాష్ట్రానికి ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాకపోగా అప్పటికే ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. తమపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాకుండా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దావోస్ పర్యటన విజయవంతంగా సాగుతుందని రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు ప్రవాహంలా రానున్నాయని తెలిపారు. ఆర్సెలాల్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటితో అనకాపల్లి వద్ద 2 దశల్లో రూ. 1.4 లక్షల కోట్లతో గ్రీన్ ఫీల్డ్‌స్టీల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వైకాపా దుర్మార్గపు పాలన వల్ల కేంద్రం నుంచి కానీ, విదేశాల నుంచి ఏపీ ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదని విమర్శించారు. లోకేష్ దావోస్ పర్యటన వల్ల రాష్ట్రంలో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ కృషి ఫలితమే విశాఖ ఉక్కు కార్మాగారంకు నిధులు, అమరావతి, పోలవరం నిధులు మంజూరుకు కేంద్రం సానుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని చెప్పారు స్వర్ణాంధ్ర సాధననే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## సచివాలయ మహిళా పోలీసులు సమర్ధతను పెంచుకోవాలి : జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

**తెనాలి, జనవరి 21 (ప్రభాతవార్త) :** సచివాలయ మహిళా పోలీసులు తమ సమర్ధతను పెంచుకోవాలని ప్రభుత్వం ద్వారా సచివాలయ పోలీస్‌కు మరిన్ని బాధ్యతలు ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. స్దానిక అమరావతి ప్లాట్స్ చావస్ పంక్షన్ హాల్లో మంగళవారం సచివాలయ పోలీసులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సచివాలయ పోలీసులకు బాధ్యతలు పెరుగుతున్నాయని, ప్రజలకు పోలీసులకు మధ్య మంచి అవగాహన అవసరమన్నారు. అందరినీ కలుపుకుని పని చేయడం ద్వారా క్రైమ్ రేట్ కూడా తగ్గుతుందన్నారు. సచివాలయ పోలీసులకు వారి విధి నిర్వహణలో చేస్తున్న మార్పులను వివరించారు. జిల్లాలోని ఆరు సబ్ డివిజన్ల పరిధిలో మహిళా పోలీసుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటామని, మెరుగైన సేవలు అందించే వారికి అవార్డులు కూడా వస్తాయన్నారు. జిల్లాలో సచివాలయం మహిళా పోలీసులకు జాబ్ చార్ట్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆటోలపై నిఘా పెంచుతామని, ఈనెల 26తర్వాత గుంటూరు జిల్లాలోని ఆటోలపై నిఘా నియంత్రణ కార్యచరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తెనాలి డిఎస్పీ బి.జనార్ధన్‌రావు, దిశ డిఎస్పీ సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

## క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడ పన్ను చెల్లించవచ్చు

### -ఇన్‌ఛార్జి కమిషనర్ చంద్రశేఖర్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 21,ప్రభాతవార్త:** నగర ప్రజలు సకాలంలో సులభంగా పన్ను చెల్లించడానికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న క్యాష్ కౌంటర్‌లన్నింటిలోను గూగుల్‌పే ద్వారా పన్ను కట్టేందుకు క్యూ ఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నగరపాలక సంస్థ ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. నగర పరిధిలోని క్యాష్ కౌంటర్‌లన్నింటిలోనూ ప్రజలు క్యూలైన్‌లో నుంచొని క్యాష్ కౌంటర్ వద్ద నగదు చెల్లించడమే కాక క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడ పన్ను చెల్లించవచ్చని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ వారికి చెల్లించాల్సిన ఆస్థి,ఖాళీ స్థలం,వివిధ రకాల పన్ను చెల్లింపులు సకాలంలో చేసి నగరపాలక సంస్థకు సహకరించాలని ఆయన కోరారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**ఎ కొండూరు, జనవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రమైన ఎ కొండూరు గ్రామానికి చెందిన బలుమూరి రమేష్-62 అనే రైతు అప్పులబాధ తాళలేక మంగళవారం తెల్లవారు ఝామున తన డాబా ఎదురుగా ఉన్న రేకుల షెడ్డు ఐరన్ పైపుకు ఉరివేసుకుని బలన్మరణం చెందారు. మృతుడి భార్య నాగపద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ కొండూరు ఎస్సై చల్లా కృష్ణ సిబ్బందితో రంగ ప్రవేశం చేసి ఘటనా స్థలానికి మంగళవారం ఉదయం వెళ్లి పరిశీలించారు. కొందరి వద్ద తీసుకున్న అప్పును వడ్డీతో చెల్లించాలని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేయడం వల్ల మనోవేదనకు గురై ఇంటిముందు రేకుల షెడ్డు ఐరన్ పైప్‌కు ఉరివేసుకుని ఆత్మార్పణం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. శవాన్ని శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మృతుడు రమేష్‌కు ఒక కుమార్తె సంతానం ఉన్నట్లు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనరు ఈవి రమణబాబు

**నందిగామ జనవరి 21 ప్రభాతవార్త:** నందిగామ పట్టణ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు తన సిబ్బందితో మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా డివిఆర్ కాలనీ నందు చేపట్టిన పైపులైను పనులను



పరిశీలించడం జరిగినది. 15 వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టనున్న ముక్కపాటి నగర్ నందు జరుగుతున్న పైప్లైన్ మరమ్మతులను దీనికి కేటాయించిన మెటీరయల్ను స్వయంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నా క్యాంటీన్ ఆహార పదార్ధాలను స్వయంగా పరిశీలించి అక్కడ భోం చేస్తున్న పలువురిని భోజనాలు గురించి ఎలా ఉన్నాయో అడగ్గా ప్రజలు భోజనం చాలా బాగుందని అక్కడ చేస్తున్న బోజన దారులు కమిషనర్ కు సమాధానం తెలుపుగా ఆయన సంతృప్తి వ్యక్త పరచడం జరిగినది. అనంతరం పక్కనే ఉన్నరైతు బజార్లో కేటాయించిన షాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఫణి శ్రీనివాసరావు రైతు బజార్ ఏవో రవికుమార్ సచివాలయ వార్డు సెక్రటరీస్, వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ సెక్రటరీస్ పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన కంచికచర్ల ఆర్య వైశ్య సంఘం

**కంచికచర్ల జనవరి 21 ప్రభాతవార్త:** పేదరికం చదువుకు ఆటంకం కలగ కూడదన్న సదుద్దేశంతో తమ వంతు సాయం అందించి ఆ విద్యార్థినికి మేమున్నామంటూ భరోసా ఇచ్చి ఆదుకున్న కంచికచర్ల ఆర్యవైశ్య సంఘం వివరాల్లో వేలితే నందిగామ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కూరపాటి జోగయ్య కుమార్తె సాయి ప్రసన్న చెన్నైలోని భారత్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న కంచికచర్ల ఆర్యవైశ్య సోదరులు రూ.23516 రూపాయల నగదు



సేకరించి కంచికచర్లలో ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘంఆద్వర్యంలో విద్యార్థిని సాయి ప్రసన్న తండ్రి కూరపాటి జోగయ్య కు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## రవాణా వాహన యజమానులు త్రైమాసిక పన్ను చెల్లించండి

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 21,ప్రభాతవార్త :** ప్రస్తుతం అన్ని రకాల వాహనసేవలు వాహన పోర్టల్ ద్వారా జరుగుతున్నాయి.కావున వాహన యజమానులందరు జనవరి నెలలో త్రైమాసిక పన్ను చెల్లించాల్సి ఉన్నందున వెంటనేవ వారి వాహనాలకు ఈకేవైసీ అప్‌డేషన్,మండల మ్యాపింగ్,మొబైల్ నెంబర్ అప్‌డేట్ చేయించుకోవాలని గుంటూరు ఉప రవాణా కమీషనర్ తెలిపారు.ఈనెల చివరి వరకు ఆగకుండా వెంటనే చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు.

## ఉద్యోగ నియామకాల్లో వాస్తవం లేదు : జిల్లా కలెక్టరు

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 21,ప్రభాతవార్త :** ఇసుకరేవుల్లో ఉద్యోగ నియామకాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు.ప్రభుత్వం లేదా ఇసుక స్థాయి సంఘాలు నియామకాలు చేస్తున్నట్లు అసత్య ప్రచారం జరగలేదని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.ఎవరైనా ఈ అంశం పై దుష్ప్రచారం చేసినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు : నగర కమిషనరు

**గుంటూరు, కార్పొరేషన్ జనవరి 21 ప్రభాతవార్త :** వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు మస్టర్ సమయంలో తప్పనిసరిగా ప్రజారోగ్య కార్మికుల హాజరు తీసుకోవాలని, మైక్రో పాయింట్స్ వారీగా పిన్ పాయింట్ ప్రోగ్రాం మేరకు పారిశుద్ధ్య పనులు జరిగేలా కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలిచ్చారు. నాజ్‌సెంటర్ రిజర్వాయర్‌లో మస్టర్ పాయింట్లను మంగళవారం ఆయన



ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మికులు, కార్యదర్శుల హాజరు రిజిస్ట్రర్‌లను పరిశీలించారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి ఆదేశాలిచ్చారు. సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలన్నారు. పర్యటనలో డిఈఈ మధుసూదనరావు, ఆర్‌ఓ మదన్‌గోపాల్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిందాల్ వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంటును సందర్శించిన మంత్రి గొట్టిపాటి

**యడ్లపాడు, జనవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామ పంచాయితీలో ఉన్న జిందాల్ వేస్ట్ ఎనర్జీ పవర్ ఫ్లాంటును విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం సందర్శించారు. వ్యర్ధాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయటానికి మిల్లులో పలు విభాగాల్లో ఉన్న



యంత్రాలను అయన పరిశీలించారు. యంత్రాల పనితీరు, విద్యుత్తు ఉత్పత్తి వివరాలను జిందాల్ ప్రాజెక్టు ఎండీ ఎంవీ చారి వివరించారు. గుంటూరు, విజయవాడ, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, నర్స రావుపేట, చిలకలూరిపేట సత్తెనపల్లి తదితర ప్రాంతాల నుంచి రోజుకు 1200ల టన్నుల వ్యర్ధాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంటకు 15 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నామని, ఈ నెల 23 నుంచి గంటకు 20 మెగావాట్లకు ఉత్పత్తి పెంచేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం మంత్రి మిల్లు అవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ గుంటూరు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసబాబు, ఏడీఈ రాజమోహనరెడ్డి, మిల్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేలు వేగవంతం చేయాలి : కమిషనరు

**గుంటూరు, కార్పొరేషన్ జనవరి 21 ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలన్నింటిని వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గురువారం నాటికి సర్వేలు



పూర్తి చేయాలన్నారు. సర్వేలతో పాటు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామన్నారు. సూక్ష్మ, మధ్యతరగతి వ్యాపార సంస్థలకు రాష్ట్ర, కేంద్ర సంక్షేమ పథకాలను అందించేందుకు సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, సెక్రటరీ పి.శ్రీనివాసరావు, ఆర్.ఓ.రెహ్మాన్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు పళ్ళ విభాగంలో సత్తా చాటిన కేసానుపల్లి ఎడ్లు

**దుర్గి, జనవరి 21, ప్రభాతవార్త :** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి తిరునాళ్ళ మహోత్సవాలను పురస్కరించుకొని దుర్గిలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల ఒంగోలుజాతి ఎడ్ల బల ప్రదర్శన మంగళవారం నాలుగు పళ్ళ విభాగంలో జరిగాయి. ఈ పోటీలను మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, బిజెపి జిల్లా నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లజత 4915 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. బాపట జిల్లా యద్దనపూడి మండలం అనంతవరం గ్రామానికి చెందిన పెదవల్లి బ్రదర్స్ ఎడ్లజత 4750 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానాన్ని బాపట్ల జిల్లా దేవంగులూరుకు చెందిన చిలుకూరి నాగేశ్వరరావు, యన్టీఆర్ జిల్లా చంద్రర్లపాడు మండలం తుర్లపాడుకు చెందిన పోకూరి ఆదినారాయణ సంయుక్త ఎడ్లజత 4678 అడుగుల దూరం లాగి మూడవ బహుమతిని దక్కించుకోగా గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామానికి చెందిన కేశం పద్మనాయుడు, పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన వసంతవరపు శ్రీమనోజ్ సంయుక్త ఎడ్లజత 4543 అడుగుల దూరం లాగి నాల్గవ స్థానంలో నిలిచాయి. నాగర్‌కర్నూల్‌జిల్లా పెద్ద కొత్తపల్లికి చెందిన శివ ఎడ్లజత 4286 అడుగుల దూరం లాగి ఐదవ బహుమతిని, గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం తక్కెళ్ళపాడుకు చెందిన మోపర్తి నవీన్‌చౌదరి ఎడ్లజత, పల్నాడు ఈపూరు మండలం అంగలూరుకు చెందిన రేగళ్ళ హరిబాబు సంయుక్త ఎడ్లజత 4280 అడుగుల దూరం లాగి 6వ స్థానంలో నిలువగా, పల్నూరి మండలం గొళ్ళపూడికి చెందిన కొమ్మనబోయిన పేరయ్య, బాపట్ల జిల్లా సొంతమాగులూరు



మండలం పాత మాగులూరుకు చెందిన చీరబోయిన కోటేశ్వరరావు సంయుక్త ఎడ్లజత 3750 అడుగుల దూరాన్ని లాగి 7వ బహుమతిని దక్కించుకున్నాయి. కటకం రామారావు, గందె గోపాల్‌రావు పర్యవేక్షణలో జరిగిన పోటీలను గూడ శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్‌లు రిఫరీలుగా వ్యవహరించారు.

## తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**గుంటూరు తూర్పు, కార్పొరేషన్ జనవరి 21 ప్రభాతవార్త :** తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని రైల్వేస్టేషన్‌రోడ్డులో రూ.83



లక్షలు, బొంగరాల బీడులో రూ.49.80 లక్షలతో, శ్రీనగర్‌లో రూ.53.13 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1.86 కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశామన్నారు. రోల్ మోడల్‌గా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలియజేశారు.

**జీజీహెచ్‌కు మరో మణిహారం సర్వీస్ బ్లాక్ ...** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు సమగ్ర ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకున్నామని ఇది సత్ఫలితాలిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. జిజిహెచ్‌లో సర్వీస్ బ్లాక్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు కేటాయించడంపై ఎమ్మెల్యే నసీర్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గుంటూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం అనేక పర్యాయాలు రివ్యూలు చేసి, దాతల సహకారాన్ని కోరామని తెలిపారు. దీంతో తులసి రామచంద్రప్రభు ముందుకొచ్చి రూ.5 కోట్లు విరాళంగా అందించడం అభినందనీయమన్నారు. సర్వీస్ బ్లాక్ నిర్మాణం పూర్తయితే గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారతి, పోతురాజు, సమత, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, సొపాటి రత్నం, వంగర ఏడుకొండలు, కోటా పిచ్చిరెడ్డి, నాయుడు మధు, గంగులూరి నవీన్, కొనకళ్ళ సత్యం, విజయ్, వేల్పూరి కిరణ్, పోతురాజు చంద్ర, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 23న మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఆఖరిపోరు

**మంగళగిరి,జనవరి 21,ప్రభాతవార్త :** ఈనెల 23వ తేది మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాని పురస్కరించుకొని నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడయంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ఆఖిర దశకు చేరాయి.23వ తేది ఉదయం 9గంటలకు ఫైనల్ మా య్చ్ జరుగుతుందని అదేరోజు విజేతలకు నగదు బహుమతులు,ట్రోఫీలు ప్రధానం చేయనున్నారు.ఫైనాల్‌మ్యాచ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు.బుధవారం జరిగే సెమి ఫైనల్స్-1లో నెల్లూరు వర్సెస్ కడప జట్ల మధ్య పోటీ జరుగుతుంది,సెమీ ఫైనల్స్ -2లో గుంటూరు వర్సెస్ విజయనగరం జట్ల మధ్య పోటీ, ఈనెల 12నుంచి 23వ తేది వరకు జరుగుతునన ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 13జట్లతోపాటు మంగళగిరి జట్టుకూడా పాల్గొంది.రోజుకు రెండు మ్యాచ్‌లు జరుగుతుండగా,నాలుగు జట్లు తలపడుతున్నాయి.పోటీలు రసవత్తరంగా సాగుతుండడంతో క్రీడాభిమానులు స్టేడియానికి పెద్దఎత్తున వస్తున్నారు.

**క్రీడాహబ్‌గా మంగళగిరి నియోజకవర్గం :** అభివృద్ధి సంక్షేమంతో పాటు క్రీడలు ముఖ్యమని భావించిన రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగరిని క్రీడాహబ్‌గా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు.నియోజకవర్గం నుంచి క్రీడాకారులను ప్రోత్సహించి,వారికి అంతర్జాతీయ స్థాయిలోగుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.త్వరలో ప్రభుత్వ సహకారంతో మంగళగిరిలో అన్ని వసతులతో కూడిన అతి పెద్ద క్రీడా మైదానాన్ని కూడా అందుబాటులోనికి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టారు.

**క్రీడాకారులకు ప్రోత్సాహం :** వివిధ క్రీడా పోటీల్లో ప్రతి క్రీడాకారుడికి అన్ని రకాల సౌకర్యాలతో పాటు దుస్తులు ఒమంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు.దాతల సహకారంతో ప్రైజ్ మని,ట్రోఫీలు కూడా ఇస్తున్నారు.రాష్ట్ర,అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఆర్థిక సహాయ సహకారాలు మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు.

## అంబేద్కర్ సేన ఆంధ్రప్రదేశ్ సెక్రటరీగా శిఖా సురేష్

**నందిగామ జనవరి 21 ప్రభాతవార్త:** అంబేద్కర్ సేన ఆల్ ఇండియా కమిటీలో సభ్యునిగా నందిగామ పట్టణానికి చెందిన శిఖా సురేష్ బాబుని ఆంధ్రప్రదేశ్ సోషల్ మీడియా మీడియా ఇన్చార్జి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గనైజన్ సెక్రటరీగా అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డి మాల శ్రీనివాసరావు నియమించారు. అంబేద్కర్ సేన స్టేట్ సెక్రటరీ శిఖా సురేష్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత వ్యక్తి దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత అంబేద్కర్ అని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణాలో గ్రామాల్లో మహానేత అంబేద్కర్ విగ్రహాలు లేని చోట ప్రభుత్వ సహాయంతో ప్రజలతో మమేకమై ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలతో నా బాధ్యతను నిర్వహిస్తానని పేర్కొన్నారు. అంబేద్కర్ సేవ ఆల్ ఇండియా కమిటీ సభ్యునిగా ఎన్నికైన శిఖ సురేష్ ను దళిత సేవా బంధు ప్రముఖ కవిరాష్ట్ర మేధావుల ఫోరం అధ్యక్షులు వార్త స్టేట్ బ్యూరో గంటా విజయ్‌కుమార్ వార్త నందిగామ ఇంచార్జ్ జిల్లేపల్లి బుజ్జిబాబు పలువురు దళిత సంఘ నాయకులు అభినందించడం జరిగినది.

## విశాఖ తీరానా ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభలు

**మంగళగిరి,జనవరి 21,ప్రభాతవార్త :** ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభను విశాఖ తీరాన ఈనెల 24,25,26తేదీల్లో జరగబోతున్నాయిన ఈమేరకు మహాసభల గోడ పత్రికను బిజెపి మీడియా రాష్ట్ర ఇన్‌చార్జీ మాజీ జెడ్పి చైర మ్న్ పాతూరి నాగభూషణం మంగళగిరిమండలం పెదవడ్లపూడి గ్రామంలో ఆవిష్కరించారు.గుంటూరు జిల్ల బిజెపి ఉపాధ్యక్షులు అమ్మయ్య చౌదరి,బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, కార్యక్రమంలో మంగళగిరి శాఖ ఏబివిపి శాఖ నాయకులు ఎం.శాంతిస్వరూప్ మునగాల పూర్ణిమ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## జగ్గయ్యపేట డంపింగ్ యార్డును ఉద్యానవనంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 21, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ముక్త్యాల రోడ్‌లోగల చెత్త డంపింగ్ యార్డును



ఉద్యానవనంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతినిధులతో కలిసి ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్ చెత్తడంపింగ్ యార్డును పరిశీలించారు. ముక్త్యాల రోడ్‌లోగల ఈ చెత్త డంపింగ్ యార్డు విలియంపేట, పద్మావతినగర్ వాసులకు సమీపంగా ఉండటం వలన ఈప్రాంత నివాశితులు ఇబ్బందులు పడుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర విజయవాడ ఎంపి కేశినేని చిన్నికి తెలియజేయటంతో ఎంపి ద్వారా స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభితో చర్చించటం జరిగిందని ఎంఎల్ఏ రాజగోపాల్ వివరించారు. ఏపిలో ఫైలెట్ ప్రాజెక్టుగా జగ్గయ్యపేటను స్వచ్ఛ ఆంధ్ర ఎంచుకుని డంపింగ్ యార్డును ఉద్యానవనంగా మారేందుకు నిర్ణయం జరిగిందన్నారు. అందులో భాగంగా అక్షయ ఇన్నోటెక్ ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద సృష్టించేలా, ఎలాంటి దుర్ఘంధం వ్యాపించకుండా, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలు సందర్శించుకునే ఉద్యానవనంలా ఆధునీకరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**స్విమ్మింగ్‌పూల్‌ను మున్సిపాల్టీకి అప్పగించండి ప్లీజ్ : చైర్మన్ రాఘవేంద్ర**

జగ్గయ్యపేట పట్టణంలోని స్విమ్మింగ్‌పూల్‌ను మున్సిపాల్టీకి అప్పగించాలని దాన్ని అభివృద్ధిపర్చి సౌకర్యాలు మెరుగుపర్చి అవసరమైన వసతులన్నీ కల్పించాలని ఏపి క్రీడ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండ్ పిఎస్ గిరీషలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి వెళ్ళి కోరినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఇందుకు స్పందించి మంగళవారం శాప్ అధికారులు డిఎస్‌డిఓ అజీజ్, నాగేశ్వరరావు జగ్గయ్యపేటకు విచ్చేసి స్విమ్మింగ్‌పూల్‌ను సందర్శించారని రాఘవేంద్ర తెలిపారు.

## లైవ్ మ్యూజిక్ షో ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ సతీష్‌కుమార్

**తాడేపల్లి,జనవరి 21,ప్రభాతవార్త :** లైవ్ మ్యూజిక్ షో ప్రాంగణాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ ఎన్ సతీష్‌కుమార్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు.ఈనెల 23వ తేది రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంగళగిరి గౌతమబుద్ధరోడ్డులోని బెల్జియన్ వాపిల్



స్టోర్ ఎదురుగా ఉన్న మైదానంలో లైవ్ మ్యూజిక్ షో ప్రాంగణాన్ని ఏర్పాటుచేశారు.ప్రాంగణంలోకి వచ్చే ప్రేక్షకుల భద్రతపై ఏర్పాట్లపై ఎస్పీ అధికారులతో సమీక్షించారు.ఎస్పీ సతీష్‌కుమార్ వెంట ఏఎస్పీ రవికుమార్,నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ,మంగళగిరి పట్టణ,రూరల్,తాడేపల్లి పోలీసులు నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర గౌరవాన్ని, హక్కులను కాపాడేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి21,ప్రభాతవార్త:** రాష్ట్రగౌరవాన్ని ప్రజల హక్కులను కాపాడేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే అని మాజీమంత్రివర్యులు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి పున:వైభవం తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాత్ర ఉందని అన్నారు. జగన్మోహనరెడ్డి కేసుల మాఫీకోసం విశాఖ ఉక్కును అమ్మకానికి పెడితే చంద్రబాబునాయుడు రాష్ట్రానికే మణిహారమైన ప్లాంటును కాపాడేందుకు అహర్నిశలు శ్రమించారని అన్నారు. విశాఖ ఉక్కుకర్మాగారం పునర్జీ వనానికి కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీకి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుదల,కృషి ఎంతో ఉన్నాయని అన్నారు. విశాఖ ఉక్కుకర్మాగారాన్ని నిలబెట్టిన చంద్రబాబునాయుడిపై రాష్ట్ర ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని అన్నారు. కేసుల మాఫీ కోసం జగన్‌రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరిగి చేసిన విధ్వంసాన్ని చంద్రబాబు నాయుడు సరిచేసేందుకు తీవ్రమైనకృషి చేస్తున్నారని అన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖస్టీల్‌ప్లాంట్ పునర్వైభవానికి చేయూత నివ్వాలని కార్మికులు రోడ్డెక్కి ధర్నాలు చేసినా జగన్ సర్కారు ఖాతర్ చేయలేదని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చింది మొదలు పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవనంపై దృష్టి పెట్టిందని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గతంలోలాగా కార్యకలాపాలు కొనసాగించాలంటే కనీసం రూ18 వేల కోట్ల రూపాయిల వరకు సాయం అవసరమని గతంలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, యంపి భరత్‌లు విజ్ఞప్తి చేశారని, వారు కోరిన కొద్ది రోజులకే కేంద్రం అత్యవసర ఫండ్‌కింద జిఎస్‌టి చెల్లింపుల కోసం రూ500 కోట్లు, ముడిసరుకుకు సంబంధించి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల చెల్లింపునకు రూ1150 కోట్లు మొత్తం రూ1650 కోట్లను కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంతో జరిపిన సంప్రదింపుల మీదట కేంద్రం ఒకేసారి రూ11,440 కోట్ల రూపాయిలు ఆర్థిక సాయం ప్రకటించడం అభినందనీయమని ప్రత్తిపాటి తెలిపారు.



# అక్షరాలు నేర్పుద్దాం- నిరక్ష్యరాస్యతను నిర్మూలిద్దాం

**దుర్గి, జనవరి 21, ప్రభాతవార్త :** అక్షరాలను నేర్పి నిరక్ష్యరాస్యతను నిర్మూలిద్దామని దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమ వాలంటీర్లకు భోదనా పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిరక్ష్యరాస్యతను నిర్మూలించేందుకే ప్రభుత్వం ఉల్లాస్ కార్య క్రమాన్ని చేపట్టిందన్నారు. 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు నిరక్ష్యరాసులను అక్షరాసులుగా చేయటమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. మొదటి విడతలో 360 మంది నిరక్షరాస్యత వయోజనులను గుర్తించటం జరిగిందన్నారు. వారికి విద్యనందించేందుకు 36 మంది స్వచ్ఛంధ వాలంటీర్లను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వాలంటీర్లు తమ సామాజిక భద్రతగా గుర్తించి వారికి అనుకూలంగా ఉన్న సమయంలోనే అక్షరాలను నేర్పించి అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. మూడు నెలల పాటు అక్షరాలను నేర్పి వారి జీవన ప్రమాణాలను పెంపొ ందించేందుకు కృషి చేయాలన్నారు. అందరికి అనుకూలంగా ఉండే ప్రభుత్వం, ప్రైవేట్ స్థలాల్లోనే విద్యను నేర్పించాలన్నారు. విద్యాభోదనకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్య ప్రసాద్, ఎపియం రంగారెడ్డి, వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు మాణిక్యం, సిసిలు, విఒలు తదితరులు పాల్గొన్నారు.



# పుష్పయాగం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి21,ప్రభాతవార్త:** పట్టణం లోని మెయిన్ బజారులోని రామాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో పుష్పయాగాన్ని నిర్వహించారు. పుష్పయాగంకు విచ్చేసిన మాజీమంత్రి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. 27నక్షత్రాలు, 26రకాల పూలతో స్వామివారిని అభిషేకించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు,జవ్వాజి మదన్‌మోహన్, కొత్తమాసు శ్రీనివాసరావు, చేవూరి కృష్ణమూర్తి, ఆలయ అర్చకులు మాధవరామాచార్యులు ఆలయ ఈవో.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సెమిస్టర్ పరీక్షల నేపథ్యంలో యూనివర్సిటీ బస్సు సమయాల్లో మార్పులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** వర్సిటీలో ఈనెల 22వ తేది నుండి జరగనున్న పోస్టు గ్రాడ్యుయేషన్ (పిజి) పరీక్షల నేపథ్యంలోఉదో ్యగులను,అధ్యాపకలును వర్సిటీకీ తీసుకొచ్చే బస్సుల సమయంలో మార్పులు చేసినట్లు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సుబ్బారావు తెలిపారు.రిజిస్ట్రా ్టర్ ఆచార్య జి.సింహాచలం ఆదేశాల మేరకు బస్సు సమయాలను ఈనెల 22వ తేది నుంచి 31వ తేది వరకు మార్పులు చేసినట్లు తెలిపారు.

**-నేటి నుంచి పరీక్షలు :** వర్సిటీ పరిధిలో పిజి మొదటి సెమిస్టర్ పరీక్షలు నేటి నుండి ప్రారంభిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు.పీజీలో ఆర్ట్ ్స,సైన్స్,ఎంబిఎ,ఎంఈడి కోర్సులకు మధ్యా హ ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.ఈ పరీక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆయన వెల ్లడించారు.పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్ లుగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

# పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**రెంటచింతల, జనవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పశుగణాభివృద్ధి చేయడంలో భాగంగా గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెంటచింతల పశువైద్య కేంద్రం వైద్యులు బషీర్ అన్నారు. మండలంలోని రెంటాల గ్రామంలో పశువైద్యాధికారి బషీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కిరణ్‌కుమార్, ఉపసర్పంచ్ పేరం సర్వారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 65 మంది పశుపోషకులకు చెందిన 14 ఆవులు, 48 గేదెలకు గర్భకోశ వైద్యపరీక్షలు, అనారోగ్యం పాలైన 62 పశువులకు చికిత్స చేయడంతోపాటు 600 జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నాగమణి, రమేష్‌నాయక్, తెదేపా నేతలు చేరెడ్డి కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సిద్దవటం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పనితీరుపై ఫిర్యాదులు వస్తే చర్యలు: డ్వామా పీడీ

**రెంటచింతల, జనవరి 21 ప్రభాతవార్త:** ఉపాధిహామీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో సమన్వయంతో విధులు నిర్వహించాలని, పనితీరుపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని పల్నాడు జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక దశబంధు కాలువ మరమ్మతు పనులను పరిశీలించిన అనంతరం స్థానిక ఎంపీడీఓ కారానయలయంలో ఎంసీసీ సిబ్బందితో సమీక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా మండలంలో మినీ గోకులాలు, కూలి పని దినాలు తదితర అంశాలపై ఆయన చర్చించారు. నేటి వరకూ పని ప్రారంభించని గోలి, మిట్టగుడిపాడు, పాలువాయి, పాలువాయిగేటు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీఓ సరోజినీదేవిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కూలీల సంఖ్యను పెంచి, పని కోరిన వారందరికీ ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి అక్రమాలు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని, క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్లాంటేషనన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాటిన ప్రతి మొక్క క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. వ్యక్తిగత తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కూలీలకు గరిష్ట కూలీ వచ్చేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీడీ కె.మల్లికార్జున, ఏపీఓ జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఅర్ భరోసా హెల్త్ పింఛన్ల పరిశీలన పూర్తి

**యడ్లపాడు, జనవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎన్టీఅర్ భరోసా హెల్త్ పెన్షన్స్ పొందుతున్న 31మందికాగా ఇందులో యడ్లపాడు గ్రామానికి చెందిన ఒక పెన్షన్స్ దారుడు మృతి చెందటంతో మిగిలిన 30మందిని మండలానికి విచ్చేసిన వైద్యుల బృంధం క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పెన్షన్స్ దారుని గృహానికి వెళ్ళి వారి ప్రస్తుతం ఉన్న పరిస్తితి ఎలా ఉంది వారి అరోగ్య సమస్యలు ఏమిటి వారు ఏవిధంగా ఉన్నారు అనే అంశాలను పరిశీలించి వారి వివరాలను నమోదుచేసుకున్నారు. వారికి పెన్షన్ ఉన్నది లేనిది తదుపరి మాసంలో వారి పెన్షన్స్ ఇచ్చేటప్పుడు మాత్రమే తెల్సుతుందని అధికారులు తెలుపుతున్నారు. మండలానికి విచ్చేసిన విజయవాడ, గుంటూరు నుండి వైద్యుల బృంధం ఎస్ అయ్యప్ప నాయుడు, జె లక్ష్మీకాంత్, యడ్లపాడు పిహెచ్‌సీ వైద్యులు పి భరద్వాజ, ఎంపిడివో వి హేమలతదేవి, వెలుగు ఏపిఎం రవీంద్ర, వెలుగు, ఎంపిడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పశువులకు వ్యాధులు సోకకుండా ఉండేందుకే : రాధాకృష్ణ


**యడ్లపాడు, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉండే పశు పోషకులకు మెరుగైన వైద్యం వారి గ్రామంలో అందించాలనే ఉద్దేశంతోనే వైద్య శిబిరాలను నిర్వహించుతున్నామని, పశువులకు సంబంధించి న అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టీకాలు అందజేయటం జరుగుతుందని యడ్లపాడు ఏడిఎ వై రాధాకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం, తుర్లపాడు, కొండవీడు గ్రామాలలో మంగళవారం పశు అరోగ్య శిబిరాలను నిర్వహించటం జరిగిందన్నారు. అయా గ్రామాలలో నిర్వహించిన పశువైద్య శిబిరాలలో గర్భకోశ వ్యాధులకి చికిత్స, లేగ దూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు, టీకాలను వేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు కాలేషా బేగం, పి రోజర్ బిన్నీ, కిరణ్మయి, సహాయకులు ఎమ్ చెన్నారావు, అనంద్‌కుమార్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో విప్లవాత్మక సంస్కరణలు

## -జనసేన రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,జనవరి21,ప్రభాతవార్త:** ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సారధ్యంలో పల్లెలకు నూతన వెలుగులు రాబోతున్నాయని గ్రామాలలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టనున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ గ్రామాలలో అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్చత, మౌలిక వసతుల కల్పనవంటి అంశాల ప్రాతిపదికన పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని బలంగా విశ్వసిస్తూ పవన్‌కళ్యాణ్ పాలనను పరుగులు పెట్టిస్తున్నారన్నారు రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 13,325 గ్రామ పంచాయితీలలో గ్రామసభలు పెట్టి రికార్డు సృష్టించారని అన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయితీల ఆదాయం తగ్గిపోవడానికి గత వైసిపి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. దశాబ్దాలుగా రోడ్ల వ్యవస్థలేని మన్యంలో రోడ్డు మార్గం ఏర్పాటైందని అన్నారు. ప్రజల సమస్యలపై అధ్యయనం, వారి సమస్యల పరిష్కారానికి సత్వరం స్పందించడం, మంచి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



# ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాలలో అటల్ అధ్యాపక శిక్షణా తరగతులు ప్రారంభం

**గుంటూరు విద్య,జనవరి 21,ప్రభాతవార్త :** మెరుగైన విద్యాబోధనకు నిపుణుల బృందంచే నిర్వహించే శిక్షణా తరగతులు దోహదపడ తాయని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు.అఖిల భారత సాంకేతిక విద్యామండలి అటల్ సహకారంతో ఇంట్రడక్షన్ టు జెనెరేటివ్ ఏఐ మోడల్స్ అండ్ అప్ ్లకేషన్స్ అనే అంశంపై జాతీయస్థాయిలో ఆరు రోజులపాటు జరగనున్న అధ్యాపక శిక్షణ తరగతులు స్ధానిక చౌడవరంలోని ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న శిక్షణా తరగతులకు దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి 225మంది అధ్యాపక బృందం పాలొ ్గంటున్నారని కళాశాల ప్రిని ్సపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర,కళాశాల సిఎస్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఏ.శ్రీ.నగేష్,వివిధ శాఖల విభాగాధిపతులు,అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ క్రీడలకు ఎన్టీఆర్ స్టేడియం అథ్లెట్ జాబేరియా హుసనా ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్,జనవరి 21,ప్రభాతవార్త :** ఎన్టీఆర్‌స్టేడియంకు చెందిన షేక్ జాబేరియా హుసనా ఈనెల 28వ తేది నుంచి ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయ క్రీడల్లో మోడ్రన్ పెంటాథ్లాన్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొంటున్నట్లు గుంటూరు జిల్లా మోడ్రన్ పెంటాథ్లాన్ అసోసియేషన్ కార్యదర్శి గండి సాంబశివ తెలిపారు.ప్రతిరోజు స్టేడియంలో అథ్లెటిక్ కోచ్ రామకృష్ణారావు వద్ద శిక్షణ పొందుతూ జాతీయ క్రీడలకు ఎంపిక కావడం విశేషం.ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారుని జాతీయ క్రీడలకు ఎంపికైనందుకుగాను నగరపాలక సంస ్థ కమీషనర్,డిప్యూటీ కమీషనర్,అధికారులు,స్టేడియం సభ్యులు అభినందించారు.

# సాదినేని తులశమ్మ వర్థంతి సందర్భంగా బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేటటౌన్,జనవరి21,ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, వితరణశీలి స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య గారి ఆప్తమిత్రులు సాదినేని చౌదరయ్య సతీమణి సాదినేని తులశమ్మ 8వ వర్ధంతి పురస్కరించుకొని ఆమె కుమార్తె, శ్రీ విద్యామిత్రమండలి సభ్యురాలు పంగులూరి ధనలక్ష్మి తన తల్లి తులశమ్మ జ్ఞాపకార్థం పట్టణం లోని చీరాల రోడ్‌లో గల బాపూజి వృద్ధాశ్రమమంనందు మంగళవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ సాదినేని చౌదరయ్య చిలకలూరిపేట ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, సాదినేని చౌదరయ్య పాఠశాల, మద్దిరాల గ్రామంలో జవహన్ నవోదయ స్కూల్‌కు భూమిని ఉచితంగా దానం చేయడం ఇంకా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది పేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడ్డారని కొనియాడారు. అంతేకాకుండా అనేక పరిశ్రమలు నెలకొల్పి వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పించారని కొనియాడారు.అనంతరం వృద్ధులకు ఆశ్రమంలో రెండవపూట భోజనాన్ని ఉపయోగించుకునేందుకు హాట్‌బాక్స్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరి సుబ్బారావు, శ్రీవిద్య మిత్రమండలి అధ్యక్షురాలు మర్రి లలితమ్మ, బాపూజి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురికిపూడి ప్రసాద్, అధ్యక్షులు ఆరాధ్యుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ఫార్మసీ కళాశాల్లో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్‌కి బి.ఫార్మసీ విద్యార్థుల నమోదు

**గుంటూరు విద్య,జనవరి 21,ప్రభాతవార్త :** స్ధానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార మ్సీ కళాశాల్లో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ 2024-25 క కార్యక్రమానికి బి.ఫార్మసీ విద్యార్థులు నమోదు కార్యక్రమం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.జిల్లా నైపుణ్యా శాఖాధికారి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్ ్నషిప్ ప్రోగ్రామ్‌లో ఎంపికైన విద్యార్థులకు ఏడాది పాటు ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం ప్రముఖ ఔషధ సంస్థల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వీరికి నెలకు రూ.5వేల చొప్పున ఏడాది పాటు ఉపకారవేతనం తదనంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో 40మంది బి.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థులు దరఖాస్తుచేసుకున్నారు.కార్యక్రమంలో బి.ఫార్మసీ చివరి ఏడాది ఇన్‌చార్జ్ ఫ్యాకల్టీ సిహెచ్ ప్రసాదరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య,తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# మహమ్మారి మధుమేహంతో అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు కల్చరల్,జనవరి 21,ప్రభాతవార్త :** మధుమేహం దాని వలన వచ్చే ఇతర అనారోగ్య సమస్యలపై జరిగిన ఆరోగ్యసభలో ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ నందిపాటి వెంకట సందీఫ్ మాట్లాడుతూ మధుమేహం పెద్ద మహమ్మారిగా భావించాలని,దీనివల్ల ముఖ్యంగా రక్తం సరఫరా చేసే నరాలు దెబ్బతింటాయని ఆకారణం చేత శరీరంలో అన్ని అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుందన్నారు.

# శివశక్తి ఫౌండేషన్ నిధులతో బస్సు షెల్టర్లు నిర్మిస్తాం

## -ఏపి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం శివశక్తి ఫౌండేషన్ నిధులతో పట్టణంలో త్వరలో అతా ్యధునికమైన 4 బస్‌షెల్టర్లు నిర్మిస్తామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోష్‌తో కలసి



జీ.వీ పట్టణంలోని కారంపూడి, మార్కాపురం, వెల్లటూరు, నర్సరావుపేట రోడ్లలోని అనువైన స్థలాలను పరిశీలించారు. బస్‌షెల్టర్లు లేకపోవడం వల్ల గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్, కౌన్సిల్ తన దృష్టికి తీసుకురావడం జరిగిందని ఈ మేరకు త్వరలోనే బస్‌షెల ్టర్లు ఏర్పాటు చేస్తామని అందుకు సంబంధించి స్థల పరిశీలన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం స్థానిక సురేష్‌మహల్ రోడ్డు వద్ద నిర్మించిన మోడ్రన్ టాయిలెట్స్‌ను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో పొలం పిలుస్తోంది

**వినుకొండ, జనవరి21, ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి, జాలలపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. డిఏవో రవికుమార్, ఏడిఏ రవిబాబు, ఉద్యాన అధికారి రసూల్, ఇంచార్జి ఏవో వరలక్ష్మి, ఏఈవో సునీత, వీహెచ్‌ఏ సాయిరాం తదితరులు పాల్గొన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే క్రిమి సంహారిక మందులు వాడాలని, లాభసాటి పంటల పండించేందుకు రైతులు మొగ్గు చూపాలన్నారు. ప్రకృతి వ్యవసాయం లాభాలు, వినియోగ మెళకువలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కంది,వరి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

**నూజెండ్ల,జనవరి21,ప్రభాతవార్త:** వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మండలంలోని చింతలచెర్వు, మూర్తిజాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి ఐ. మురళీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కంది, వరి, మిరప పొలాలను పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలు పాటించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడిఏ రవిబాబు, ఏవో సుగుణాబేగం, ఏఈవో ఏలీషా, విఏఏ వై. గోపి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**వినుకొండ,జనవరి21,ప్రభాతవార్త:** దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ స్థానిక శివయ్యస్థూపం సెంటర్ వద్ద మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టారు. యువతకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, స్థానిక నాయకులు ప్రసంగించారు.



# తెల్ల రేషన్ కార్డు కార్మికులందరూ భీమా చేసుకోవాలి

**అమృతలూరు, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన కార్మికులందరూ బీమా చేయించుకోవాలని ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన భవన నిర్మాణ, వలస, రిక్షా, మత్స్య కార్మికులు, ఆశాకార్యకర్తలు అంగన్‌వాడీ ఆయాలు, చేపల చెరువుల దగ్గర కాపాలాదారులు, ఇటుక బట్టీల్లో పని చేసే కూలీలు, రాతి పని చేసేవారు, ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారులు "ఈ-శ్రమ" పోర్టల్‌లో సచివాలయం వద్ద కానీ, కస్టమర్ సర్వీస్ సెంటర్ వద్ద లేదా సొంతగా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా బీమా నమోదు చేసుకోవాచ్చని తెలిపారు. పని సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తి వైకల్యం ఏర్పడితే రూ.2లక్షలు, పాక్షిక వైకల్యం ఏర్పడితే లక్ష రూపాయలు అందుతాయని, నమోదు చేసుకున్న తరువాత "యుఏఎన్" నంబర్ వస్తుందని దానిని భద్రపరచుకోవాలని ఎంపిడిఓ కోరారు.



# పైరుల్లో కలుపు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**అమృతలూరు, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్యాపర్రు, బోడపాడు గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రబీ పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎఓ వి.లోకేశ్వరి మాట్లాడుతూ రైతులు అపరాల సాగు 20-25రోజుల పైరుల్లో కలుపు నివారణకు యాజమాన్య పద్దతులు పాటించాలని తెలిపారు. పెసర, మినుము పైరుల్లో బూడిద తెగులు కనిపిస్తుందని నివారణకు ఎకరాకు మైకోబిటానిల్(ఇండెక్స్) 100గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అక్కడక్కడ రసంపీల్చు పురుగు కనిపిస్తుందని నివారణకు ఎకరాకు ఎసిఫేట్ 350గ్రాములు లేదా ఫ్రైడ్ 60 నుండి 80 గ్రామాలు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ ఐ.శ్రీకాంత్, ఎంపిఇఓ డి.లక్ష్మి, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.



# క్యాట్ ఒలింపియాడ్ లెవల్-2లో శ్రీ చైతన్య స్కూల్ అమరావతి విజయకేతనం

**అమరావతి, జనవరి 21 ప్రభాతవార్త :** శ్రీ చైతన్యస్కూల్, అమరావతి స్టూడెంట్స్ క్యాట్ ఒలింపియాడ్ లెవెల్-2 లో గొప్ప ప్రతిభ చాటారు. ఆరుగురు విద్యార్థులకు క్యాష్ అవార్డు, మెడల్, మెరిట్ సర్టిఫికెట్స్ అందించారు. అలాగే 17 మంది విద్యార్థులకు మెడల్, మెరిట్ సర్టిఫికెట్, 15 మంది విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందుకోవడం జరిగిందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజు, డీన్ రవికాంత్, సి.ఇన్‌చార్జి ఇబ్రహీం, ఉపాధ్యాయులు అభినందించారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన

**పెదకూరపాడు, జనవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో గల ఎస్సీ, బిసి, ఓసి కాలనీలలో సి.సి.రోడ్ల నిర్మాణం కోసం జిల్లా టిడిపి కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ, బీసీ కాలనీలలో వారం పది రోజుల్లో రోడ్డు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నేడు,రేపు ఏసీ కళాశాలలో నాక్ బృందం పర్యటన

**గుంటూరు విద్య,జనవరి 21,ప్రభాతవార్త :** జనవరి 22,23తేదీల్లో నాక్ బృందం ఆంధ్రక్రైస్తవ కళాశాలను సందర్శించనుంది.కాలేజీ పురోగతిని వివిధ అంశాలపై విశ్లేషణ జరిపి,ఆయా అంశాలను పరిశీలించి కళాశాలకు నాక్‌గ్రేడ్ ను ఇవ్వనున్నారు.ఈ సందర ్భంగా కళాశాల కరస్పా ్రండెంట్ మోస్ ్ట రెవ.డాక్టర్ కె.ఎఫ్.పరదేశీ బాబు,ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్,ఐక్యూఎసి సమన్వయకర్త డాక్టర్ పి.ఎం.వినయ్ తేజ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# అక్రమ లేఔట్ల ఉండటానికి వీలు లేదు: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి21,ప్రభాతవార్త:** నియోజక వర్గ పరిధిలో ఎక్కడా అక్రమ లేఔట్లు ఉండటానికి వీలులేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పురపాలకసంఘ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి మాట్లాడుతూ



పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలు, అక్రమ లేఔట్లపై సమీక్ష చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అక్రమ లేఔట్లు ఎవరు వేసినా రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనుమతులు లేని లేఔట్ తొలగింపుపై అధికారులకు స్వేచ్ఛ ఇస్తున్నామని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలు పరిష్కారం కాకుంటే తనకు తెలియచేయాలని అన్నారు. ప్రజలకు నిత్యావసరమైన సమస్యల పరిష్కారంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది కూడా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల ప్రకారం పనిచేస్తూ సమన్వయం చేసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడా రోడ్లపై గుంతలు ఉండటానికి వీలులేదని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పట్టణంలో పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, డిఈ రహీం, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వ నమోదులో కారంపూడికి ప్రథమస్థానం: ఎమ్మెల్యే

**కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గంలో కారంపూడి మండలం ప్రథమస్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక తెదేపా నాయకులకు ఆయన అభినందించారు. నియోజకవర్గంలోని అయిదు మండలాలు, మాచర్ల పట్టణంతో కలుపుకుని మొత్తం 72000 పైచిలుకు సభ్యత్వాలు నమోదుకాగా కారంపూడి మండలంలో మొత్తం 14,317 సభ్యత్వాలు నమోదు చేశారు. కారంపూడి పట్టణంలో అత్యధికంగా 3026, ఒప్పిచర్ల గ్రామంలో 2300 సభ్యత్వాలు నమోదు చేశారు. మండలాన్ని నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేసిన అన్ని గ్రామాల తెదేపా నేతలు, కార్యకర్తలకు మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# మండల సొసైటీ ఛైర్మన్‌గా నాగారపు రామకృష్ణ

**కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త:** కారంపూడి మండల సొసైటీ అధ్యక్షులుగా కారంపూడి పట్టణానికి చెందిన నాగారపు రామకృష్ణ నియమితులయ్యారు. సొసైటీ డైరెక్టర్లుగా చినకొదమగుండ్ల గ్రామానికి చెందిన వెన్నా హనిమిరెడ్డి, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఉన్నం రామయ్యలను ఎంపిక చేస్తూ మంగళవారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆమోదంతో ప్రతిపాదనలు పంపారు. సొసైటీ అధ్యక్షులుగా బీసీ వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన నాగారపు రామకృష్ణను, సభ్యులను స్థానిక తెదేపా నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



# ఒప్పిచర్లలో ఉచిత పశువైద్యశిబిరం

**కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పశువులకు చికిత్స చేయనున్నట్లు డాక్టర్ సల్మాన్‌సింగ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒప్పిచర్లలో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి 20 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించామన్నారు. ఎదకూరని గేదెలను తిరగ కట్టే గేదెలను గుర్తించి వాటికి మందులు పంపిణీ చేశామన్నారు. అలాగే పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒప్పిచర్ల సర్పంచ్ పువ్వుల-శివరామ్, మాదల సత్యనారాయణ, కొండపల్లి చిన్న అప్పారావు, కేసాపువల్లి కృష్ణకుమార్, చిరుమామిళ్ళ శ్రీను, యల్లాటి వెంకటేశ్వర్లు, బుల్లినేడి హరికృష్ణ, కిలారి వసంత్, మాదల శ్రీహరి, యాగంటి శివయ్య, కూరాకుల గణపతి, పశువైద్య సిబ్బంది బొగ్గవరపు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దారుగా వెంకటేశ్వర్లు నాయక్

**కారంపూడి, జనవరి 21 ప్రభాతవార్త:** కారంపూడి మండల తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ నియమితులయ్యారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం సాయంత్రం తహశీల్దారుగా ప్రమోషన్ ఇస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు నాయక్ ప్రమోషన్‌పై తహశీల్దారు అవడం చాలా గర్వకారణంగా ఉందని సిబ్బంది పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్‌కు కలిసి అభినందనలు తెలిపారు.



# ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి : ఎస్సై సంధ్యారాణి

**మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త:** పట్టణంలోని పాఠశాలల వద్ద విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పట్టణ ఎస్సై సంధ్యారాణి అన్నారు. పట్టణ పోలీసు స్టేషన్లో సచివాలయాల మహిళా పోలీసులతో జరిగిన సమావేశంలో ఎస్సై సంధ్యారాణి మాట్లాడారు. విద్యార్థినులు ర్యాగింగ్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. సచివాలయాల పరిధిలో నేరచరిత్ర, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. పోలీసు క్వార్టర్స్ వీధిలో పాఠశాలలకు వెళ్లివచ్చే విద్యార్థినులపై ఆకతాయిలు వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థినులు వచ్చే సమయంలో బహిరంగంగా మూత్ర విసర్జన చేయడం, బైకులపై వేగంగా వెళ్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. శిథిలమైన పోలీసు క్వార్టర్స్‌లో గంజాయి సేవించి తిష్టవేస్తున్నారన్నారు. అలాంటి ఆకతాయిలు ఆటకట్టించాలని, వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి అదుపులోకి తీసుకోవాలన్నారు. సచివాలయాల పరిధిలో ఎలాంటి నేరం జరిగినా పట్టణ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని సచివాలయాల మహిళా పోలీసులు, పట్టణ పోలీసులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

**మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో మంగళవారం పింఛనుదారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది పెన్షనర్లు ఉన్నారన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ దృష్టికి పింఛనుదారుల సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రతినిధిగా ఒక ఎమ్మెల్సీ ఉండాలన్నారు. దినిలోనం పెన్షనర్ల సంఘం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా



పెన్షనర్స్ ప్రతినిధిగా ఒక ఎమ్మెల్సీ ఉండాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం మాచర్ల పలు ప్రతిపాదనలు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు పెన్షనర్ల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో పనిచేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త:** కోవిడ్ కష్టకాలంలో పనిచేసిన పారిశుద్ధ్య కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనులు చేసిన కార్మికులకు ఇవ్వాల్సిన 10 నెలల జీతాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వాటిని కార్మికులకు వెంటనే చెల్లించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సీఐటీయూ నాయకులు, కార్మికులు ఉన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త:** పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలుగు తిథుల ప్రకారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పవరపు గాంధీ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రపంచానికి ఐకానిక్ అని పేర్కొన్నారు. మరో ముఖ్య వక్త పట్టణ ప్రముఖ వైద్యులు ముట్లూరు కమలనాధరావు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. నేటి యువతకు స్వామివివేకానంద ఆదర్శమని పేర్కొన్నారు. స్వామివివేకానంద సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాదిరాజు బాబు, శ్రీనివాసరావు, సమితి సభ్యులు ముప్పవరపు వెంకటనారాయణ, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త :** భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఒ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గోల్డెన్ హవర్‌లో సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్‌పై అవగాహన కల్పించాలన్నారు. డ్రైవర్ల స్కిల్స్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించి వారికి సూచనలు చేయాలన్నారు. మంచి నిద్ర, నాణ్యతతో కూడిన ఆహారం, ఆరోగ్య సూత్రాలు వంటి వాటిని ఖచ్చితంగా




డ్రైవర్లు కలిగి ఉండాలన్నారు. సీటు బెల్ట్, హెల్మెట్‌లను ధరించడం తప్పనిసరి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, కొట్టా కిరణ్ తదితరులతో పాటు డిటిఓ సంజీవ్‌కుమార్, ఎంవిఐ శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బంగారయ్య, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి విశాఖ కర్మాగారం మణిహారం అన్నారు. ఎందరో తెలుగువారు పోరాటాలు, త్యాగాలు చేసి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సాధించుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్ర చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి రాష్ట్రానికి భారీగా నిధులు తీసుకువస్తున్నారని తెలిపారు. విశాఖస్టీల్‌ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. సంక్షోభం నుండి స్టీల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాపాడారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మునిసిపల్ ఛైర్మన్

**మాచర్ల, జనవరి 21 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావుకు సందర్శించారు. క్యాంటీన్లో వంటలు పరిశీలించి వారితో కలిసి టిఫిన్ చేశారు. గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్న క్యాంటీన్‌తోపాటు శెరీన్‌కాలనీ, ఎరుకల కాలనీ, కళాకారుల కాలనీ, రోప్‌లైన్ కాలనీల్లో పర్యటించారు. వార్డుల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# రీ సర్వేకి రైతులు సహకరించాలి

## -తెనాలి డివిజన్ సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జయరాజ్

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారానికి, రైతులకు సంబంధించిన హక్కులు కల్పించేందుకే కూటమి ప్రభుత్వం రీ సర్వేను ప్రారంభించిందని తెనాలి డివిజన్ సర్వే



డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జయరాజ్ అన్నారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెంలో పైలట్ ప్రాజెక్టు కింద రీ సర్వే పనులను ప్రారంభించారు. తొలుత గ్రామానికి సంబంధించిన సరిహద్దులు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సుమారు వారం రోజులు పడుతుందన్నారు. ఆ తర్వాత గ్రామానికి సంబంధించిన బ్లాక్ బౌండరీలన గుర్తించడం, అటు పిమ్మట రైతులకు సంబంధించిన పొలాలకు సంబంధించిన సరిహద్దులు నిర్ణయించే కార యక్రమం చేపడతామన్నారు. మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ మాట్లాడుతూ వల్లభరావుపాలెం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో రీ సర్వే కార్యక్రమంలో ఆరు టీములను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి టీములు ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక విఆర్వో ఉంటారన్నారు. ప్రతి టీము రోజుకు 20ఎకరాలకు సంబంధించిన కొలతలను పూర్తి చేసి హద్దులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ విధంగా ఆరు టీములు కలిసి రోజుకు 120 ఎకరాలకు రైతుల అంగీకారంతో హద్దులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. రైతులకు సంబంధించిన పొలాలకు సంబంధించిన పత్రాలతో నిర్ణీత సమయంలో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. సందేహాలున్నట్లయితే సర్వే సిబ్బందిని, అధికారులను కలిసి నివృత్తి చేసుకోవచ్చన్నారు.

# వీరాస్వామి మరణం పార్టీకి తీరనిలోటు

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన టిడిపి మహిళా నాయకురాలు బోయిల్ల నాగ మంజరి భర్త వీరాస్వామి మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. వీరాస్వామి మృతి చెందిన వార్త విన్న నరేంద్రకుమార్ హుటాహుటిన విద్యానగర్ వచ్చి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను మంజరిని అడిగి తెలుసుకొన్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. తామంతా మీ వెంటే ఉన్నామన్న విషయాన్ని మరువవద్దని చెప్పారు. ఎమ్మెల్యే నరేంద్ర వెంట చెన్నుపాటి భాస్కర్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, టి.లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, ఆరె ప్రసాద్, చిలకా నరసింహారావు తదితరులున్నారు.



**సొపాటి జోజియ్యకు ఎమ్మెల్యే ఘన నివాళి:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త సొపాటి జోజియ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ బ్రాహ్మణకోడూరు వెళ్ళి జోజియ్య మృతదేహంపై పూలలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

# శంకర్ మృతి పార్టీకి తీరనిలోటు

## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు నాయకుడు దేవరకొండ గోపి తమ్ముడు దేవరకొండ శంకర్(30)మృతి పార్టీకి తీరనిలోటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. శంకర్ మృతి వార్త విన్న అంబటి పట్టణంలోని 16వ వార్డుకు వచ్చి శంకర్ మృత దేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అంబటి వెంట వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, తదితరులున్నారు.



# మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

## -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ

**గుంటూరు విద్య,జనవరి 21,ప్రభాతవార్త :** ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు అహరి ్నశలు కృషిచేస్తున్న మంద కృష్ణ మాదిగ పై మాల వర్గాలకు చెందిన కొంతమంది నాయకులు సోషల్ మీడియాను టార్గెట్‌చేసుకుని మందకృష్ణమాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది ఎంతమాత్రం తగదని స ్వరా ్ణంధ్ర ఎమ్మారి ్పఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.సా ్థనిక సిటి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణమాదిగ ఒక్క మాదిగ ఉపకులం గురించే పోరాటం చేయడం లేదని ఎస్సీ జాబితాలోని 59ఉపకులాల కు సామాజిక సాంఘీక ఆర్థిక రాజకీయ విద్యాపరమైన అంశాల్లో రాజ్యాంగబద్ధంగా న్యాయం జరగటానికి ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిని కావాలని కొంతమంది టార్గెట్ చేసి విమర్శలు గుప్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమాత్రం తగదని ఏసుబాబు పేర్కొన్నారు.సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు మక్కెన ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ్ మాదిగ,వన్‌టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,ఆరుమళ్ళ చెంచుమాదిగ,ఇనుబర్ల సురేష్‌మాదిగ,మహిళా అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శి మృతి

**సత్తెనపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో నక్కా కోటిరెడ్డి మంగళవారం మృతిచెందారు. ఆయన గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామ పంచాయితీ కార్యదర్శిగా ఆయన సేవలందిస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా కోటిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది ఆయన మృతిపట్ల సానుభూతిని తెలియజేశారు.



నక్కా కోటిరెడ్డి (ఫైల్ ఫోటో)

# హోంగార్డులకు అండగా నిలుస్తాం : పల్నాడు ఎస్పీ

**నరసరావుపేట క్రైం, జనవరి 21 ప్రభాతవార్త :** హోంగార్డులకు అండగా నిలుస్తామని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోంగార్డులుగా పదవీ విరమణ పొందుతున్నవారికి ఎస్పీ కె.శ్రీనివాసరావు నగదు చెక్కులను అందజేశారు. బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించి పదవీవిమరణ పొందిన సుమతికి, కమ్యూనికేషన్ ఆఫీస్ నందు విధులు నిర్వహించిన జె.చిన్న, ఫింగర్‌ప్రింట్ బ్యూరో నందు విధులు నిర్వహించిన సాంబమ్మలకు రూ.5 లక్షల చొప్పున నగదు చెక్కులను అందజేశారు. పోలీస్‌శాఖకు వారు అందించిన సేవలను కొనియాడారు. వారి కుటుంబాలు సుఖ సంతోషాలు, పూర్తి ఆరోగ్యంతో ఉండాలని ఈ సందర్భంగా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్.ఐ. కృష్ణ, సి.ఐ.లు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

**నరసరావుపేట టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :** పట్టణంలోని రెడ్డినగర్‌కు చెందిన నక్కా కోటిరెడ్డి మృతదేహానికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. స్థానిక పార్టీ పెద్దలను కలిసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.



# విజ్ఞాన్స్ యూనివర్సిటీ-బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ-బెంగుళూరు బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బెంగుళూరు బీపీఎల్ మెడికల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్ అండ్ డీ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ మీనన్, బిజినెస్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ స్ట్రాటజిక్ సర్వీసెస్ హెడ్ మనోగరన్‌లతో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసి నాగభూషణ్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, హ్యాండ్స్ ఆన్ ఎక్స్‌పీరియన్స్, ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతోపాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, సెమినార్‌లు, ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్ ్లను నిర్వహిస్తామన్నారు. వీటితోపాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తి పరమైన వృద్ధిని పెంపొంది స్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరిం చడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. మురళీకృష్ణ మీనన్ మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతోపాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలి

## -వైకాపా నాయకుడు గేరా సుబ్బయ్య

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** పోలీసులు-న్యాయవాదుల మధ్య జరిగిన సంఘటన విషయంలో ప్రభుత్వం స్పందించి సమస్యను సామరస్యంగా ముగించేందుకు చొరవ చూపాలని వైకాపా నాయకుడు గేరా సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న న్యాయవాదుల రిలే దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి పూర్తి మద్దతు ప్రకటించారు. న్యాయవాదికే రక్షణ లేకపోతే సామాన్య పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సమాజాన్ని నడిపించడంలో ముఖ్యులైన పోలీసులు-న్యాయవాదుల మధ్య ఇలాంటి అగాధం ఏర్పడడం మంచిది కాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. పంతాలకు, పట్టింపులకు వెళ్ళడం సరైన విధానం కాదన్నారు. న్యాయవాదులు న్యాయం కోసం దీక్షలు చేయాల్సి రావడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించడంతో కోర్టుల్లో కేసులు కూడా పెండింగ్ పడుతున్నాయని, కక్షిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఉద్యమం మరింత జఠిలం కాకుండా సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా అధికారులు స్పందించాలని కోరారు. 15వ రోజు భీమిరెడ్డి రమేష్, న్యాయవాది చుక్కా వెంకటేశ్వరరావు, ఎల్‌ఎల్‌బి స్టూడెంట్ దేవరకొండ శ్రీనివాస్ దీక్ష చేశారు. ఏపి ప్రజా నాట్యమండలి జిల్లా సహాయకార్యదర్శి, న్యాయవాది గుమాస్తాలు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# అంజిరెడ్డి హాస్పటల్స్‌కు నేషనల్ క్వాలిటీ హాస్పటల్‌గా గుర్తింపు

**నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌కు క్వాలిటీ కౌన్సిలింగ్ ఆఫ్ ఇండియా క్వాలిటీ అగ్రిటేషన్ సర్టిఫికెట్‌ను ప్రధానం చేసింది. ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ హాస్పటల్‌లో క్వాలిటీ కౌన్సిలింగ్, డయాగ్నోస్టిక్, ల్యాబోరేటరీ, నాన్ క్లీనికల్ తదితర అంశాల మెయిన్‌టెన్స్ నిర్వహణకు ఈ గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో క్వాలిటీ సర్టిఫికెట్ రావడం సంతోషంగా ఉందన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు పల్నాడు జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు మేనేజర్ పరిటాల సత్యనారాయణ పాల్గొన్నారు.



# ఎన్ఇసిలో రహదారి భద్రతపై అవగాహన

**నరసరావుపేట టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్సెస్ కళాశాలలో రహదారి భద్రతా వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రం, పల్నాడు జిల్లా రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జీవితాలను బలి తీసుకుంటాయన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. నెహ్రూ యువకేంద్రం అధికారి దేవిరెడ్డి కిరణ్మయి టీ షర్ట్‌లను, క్యాప్‌లను అందజేశారు. వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, ఎంవిఐ ఎస్.శ్రావ్య, వంశీకృష్ణ, ఎం.నాగేశ్వరరావు, ఎస్.ఐ. వేణు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో జ్యోతి ప్రజ్వలన

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మాల దీక్షాపరులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. వివిధ దేవతల దీక్షలు తీసుకోవడం ద్వారా మానవునిలో అన్ని విధాలుగా మార్పులు వస్తాయన్నారు. మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ దీక్షలు చేసుకోవడం మంచిదన్నారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆశీస్సులను ప్రతి ఒక్కరూ అందుకోవాలని కోరారు. అంబటి వెంట పలువురు నాయకులున్నారు.



## కూటమి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణను ఆపింది : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపి



అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ఉత్తరాంధ్రకు విశాఖ స్టీల్ ప్లాంట్ అనేది ఒక మణిహారం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం వారి పాలనలో స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్ర చేసిందన్నారు. తమ స్వార్ధ, వ్యక్తిగత అవసరాల కోసం స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రం ఢిల్లీకి వెళ్ళిన ప్రతి సారి భారీగా పెట్టుబడులను తెస్తున్నారన్నారు. విశాఖ అంటేనే స్టీల్ ప్లాంట్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ కృషి వలనే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగామన్నారు. కొన్ని వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా స్టీల్ ప్లాంట్‌పై ఆధారపడి తమ కుటుంబాలను నడుపుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, మేడికొండ కబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేపై జేసి వీడియో కాన్ఫరెన్స్



**నరసరావుపేట, జనవరి 21 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న రీ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, సర్వేయర్లకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. రీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పక్కాగా రీ సర్వే చేపట్టాలన్నారు. రైతులు, గ్రామస్తులకు సర్వే వివరాలను పూర్తి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరేతో పాటు డిఆర్ఓ మురళీ, ఆర్డీవో మధులత, సత్తెనపల్లి ఆర్డీవో రమణాకాంత్, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, ఏడి సర్వేయర్ భానుకీర్తి, విఆర్ఓలు, మండల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభల పోస్టరు ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** ఈనెల 24,25,26 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఆంధ్రప్రదేశ్ 43వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను వైస్‌చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబివిపి యూనివర్సిటీ సెక్రటరీ వంశీ మాట్లాడుతూ జ్ఞానం,శీలం,ఏకతా, వందేమాతరం,వంటి నినాదాలతో గత 75సంవత్సరాలుగా నిరంతరం విద్యాసమస్యల పరిష్కారానికై పరితపిస్తూ విద్యార్థుల్లో జాతీయ భావాలను



నింపుతూ వారి శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థ ఏబివిపి అని అన్నారు.రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా 1200మంది ప్రతినిధులు పాల్గొననున్నారు.ఈ మహాసభల్లో విద్యారంగ సమస్యలపై విద్యారంగ స్థితి తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు.అలాగే సమాజ సేవ చేస్తున్న 40సంవత్సరాలోపు వ్యక్తులకు జనమంచి గౌరీశంకర్ యువపురస్కార్ అవార్డు ఇస్తామన్నారు.రాష్ట్రంలోని విద్యార్థులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ మణికంత,జాయింట్ సెక్రటరీ గంగాధర్,బీటెక్ విభాగం ప్రెసిడెంట్ సాయి,వైస్ ప్రెసిడెంట్ అక్షయ్‌కుమార్,సెక్రటరీ శివరామరాజు,కార్యకర్త గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయ ముఠా అరెస్టు

### -100గ్రాముల గంజాయి స్వాధీనం -సిఐ ఎస్.రమేష్‌బాబు

**తెనాలి, జనవరి 21 (ప్రభాతవార్త) :** నిషేధిత మాదక ద్రవ్యమైన గంజాయి విక్రయించడం, కలిగి ఉండటం, తరచూ చట్టవిరుద్ధ నేరాలని తెలిసినా, అక్రమార్కులు, సులభంగా ఆదాయం సమకూర్చుకోవడానికి యువకులు మత్తుకు బానిసలుగా చేస్తున్నారని, ఆ ముఠాలను నియంత్రించడంలో



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ నిఘాలో భాగంగా గంజాయి విక్రయ ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సిఐ రమేష్‌బాబు తాజాగా అదుపులోకి తీసుకున్న గంజాయి ముఠా వివరాలను మీడియాకు వెల్లడించారు. స్థానిక సుల్తానాబాద్ సెయింట్ ఆన్ స్కూల్ వెనుక, గల మరుగు ప్రదేశంలో 7గురు వ్యక్తులు గంజాయి తాగుతున్నట్లు, తమకు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్ళినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గంజాయి కలిగి ఉన్న ముఠా సభ్యులు, తమను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నం చేయగా, వారిని అదుపులోకి తీసుకున్నామని, మొత్తం ఏడుగురు ముఠాలో ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో వేముల సాయి మణికంఠ సాయి ద్వారా లభించిన సమాచారం మేరకు తప్పించుకున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరైన హనుమంతరావు, అరకు ప్రాంతం నుండి కేజీ ఆరు వందల గ్రాముల గంజాయిని తెచ్చి విక్రయం చేయుటకు మణికంఠ సాయం కోరగా మణికంఠ తన మిత్రులైన చిన్న విజయ్, టి.మదన్‌కుమార్, ధనవత్ పార్థు, మూర్తి శివకుమార్‌లను స్కూలు వెనుక మరుగు ప్రదేశానికి పిలిపించి, గంజాయిని పంచుకున్నట్లు సమయంలో లభించిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ రమేష్‌బాబు మీడియాకు వివరించారు. ఇదిలా ఉండగా గంజాయి ముఠాను ఎంతో చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న ఆపరేషన్‌లో పాల్గొన్న త్రీటౌన్ పోలీసులు పి.మురళీకృష్ణ, ఎస్.జైకర్, కె.బాబూరావు, నరేంద్ర, సిహెచ్ శ్రీరామమూర్తిలను డిఎస్పీ బి.జనార్ధనరావు ప్రత్యేకంగా అభినందించారు.

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిన తాడేపల్లి కర్షక భవనం ప్రాంగణం

### -పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు,పాలకులు

**తాడేపల్లి, జనవరి 21,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలోని కర్షక భవన ప్రాంగణం అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారినా కానీ పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు,పాలకులు.భవన ప్రాంగణంలో ఉన్న శిథిలాలయంలో మద్యపానం,ధూమపానం చేస్తున్నట్లు గతంలో ఎన్నోసార్లు స్థానికులు ఫిర్యాదు చేశారు,అయినా చలనం లేకపోవడంతో విసిగిన స్థానికులు..దివంగతులైన కుటుంబీకుల పిండ ప్రధానాలకు వినియోగించే ఈ ప్రాంతంలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంతో విజయవాడకు చెందిన పొట్టి శ్రీరాములు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్ధిని విద్యార్థులు స్వచ్ఛ దివస్ పేరుతో ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని అలోచనతో తమ కళాశాల ఎన్ఎస్ఎస్ 50మంది విద్యార్థులు పాల్గొని ఈ ప్రాంతాన్ని శుభ్రపరిచారు.విద్యార్థులు ఈప్రాంతాన్ని శుభ్రం చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పాలకులు చేయలేని పని విద్యార్థులు చేశారన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షునిగా చెరుకూరి తిరుపతిరావు

**గుంటూరు విద్య,జనవరి 21,ప్రభాతవార్త :** గుంటూరు లాల్‌పురం రోడ్డులోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి సీనియర్ నాయకులు క్రియాశీలక సభ్యత్వం ఎన్వార్డ్ కొత్తూరు వెంకట సుబ్బారావు అధ్యక్షతన జిల్లా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో చెరుకూరి తిరుపతిరావు ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ ఇన్‌ఛార్జ్ ఉప ఎలపాటి శ్రీనివాసరావు,జిల్లా పరిశీలకులు చిరుపొటి కుమారస్వామి ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు రాజు మాట్లాడుతూ...అధ్యక్ష పదవి కోసం పోటీల్లో ఉన్న 8మంది ఏకాభిప్రాయంతో చెరుకూరి తిరుపతిరావు ఎన్నుకోవడం అభినందనీయమన్నారు.జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



తెలిపారు.తిరుపతిరావును నాయకులు కార్యకర్తలు దుశ్శాలువా పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.కెవి సుబ్బారావు అధ్యక్షతలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సహా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నెరెళ్ళ మాధవరావు,తియ్యగూర వెంకట కృష్ణారెడ్డి,రాష్ట్రకార్యవర్గ సభ్యులు యడ్లపాటి స్వరూపరాణి,మాజీమంత్రి శనక్కాయల అరుణ,ఈదర శ్రీనివాసరెడ్డి,భీమినేని చంద్రశేఖర్,పాలపాటి రవికుమార్,కుమార్‌గౌడ్,వైవి సుబ్బారావు, ఉమామహేశ్వరరావు,వలవల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లైవ్ మ్యూజిక్ షోకి ముస్తాబవుతున్న ప్రాంగణం

**మంగళగిరి,జనవరి 21,ప్రభాతవార్త :** మంగళగిరి ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖమంత్రి యువ నాయకుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలకు మంగళగిరి గౌతమ్‌బుద్ధరోడ్డులోని బెల్జియన్ వాఫిల్ స్టోర్‌ఎదురుగా ఉన్న మైదానంలో భారీ ఏరా ్పట్లు మధ్య అందంగా ఆహ్ ్లదకర వాతావరణంలో ముస్తాబవుతుంది. 23వ తేది నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ ప్రజలు,అభిమానులు పలు రకాల సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.23వ తేది సాయంత్రం 6గంటలకు ఆహ్లాదకర వాతావరణంలో ఎన్నారై జంక్షన్ వద్ద గల మయూరి టెక్ పార్కు ఎదురుగా గల మైధాన ప్రాంగణంలలో లైవ్ మ్యూజిక్ షోను మంగళగిరి




ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో పాల్గొని మన యువ నాయకుడు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించాలని కోరారు.

## తీర్పు సైతం ఆ కేసు లానే చర్చకు దారితీసిన పరిస్థితి

**గుంటూరు కల్చరల్,జనవరి 21,ప్రభాతవార్త :** దేశాన్ని అట్టుడికించిన జూనియర్ డాక్టర్‌పై ఆగస్టు 9న జరిగిన దారుణ హత్యాచార ఘటనపై వెలువడిన తాజా తీర్పుసైతం ఆకేసులానే చర్చకు తీసిన పరిస్థితినే ఉందని అవగాహన సంస ్థ విశ్లేషిస్తుంది.ఆస్పత్రిలో వాలంటీరైన సంజయ్ రాయ్‌ని దోషిగా ప్రకటించిన కోర్టు అతనికి ఉరిశిక్ష బదులు యావజ్జీవ కారాగార శిక్ష మా త్రమే విధిస్తున్నట్లు ప్రకటించడం మహిళా లోక ంలో బాధిత వైద్య వర్గాల్లో అసహనం కట్టలు తెంచుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లోని దృశ్యాలే నిదర్శనం మని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.ఏదైమైనా ప్రజాభిప్రాయం కన్నా ప్రత్యక్ష సాక్ష్యాలే ప్రాతిపదికగా తీర్పులివ్వడం ఆహ్వానించదగినదేనని అవగాహన సంస్థ అభిప్రాయపడుతుంది.

## డాక్టర్ వసంతకు సావిత్రిభాయి పూలే జాతీయ ప్రతిభా పురస్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో బోధన సిబ్బందిగా పని చేస్తున్న డాక్టర్ రుద్రమల్ల వసంతకు సావిత్రిభాయి పూలే జాతీయ పురస్కారం 2025 వచ్చింది.గుంటూరులోని శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగిన కార్యక్రమంలో వసంతకు ఈ పురస్కారాన్ని అందజేశారు.డాక్టర్ వసంతకు గుర్తింపు రావడం కంప్యూటర్ అండ్ ఇంజనీరింగ్ రంగంలో విద్యార్థుల సాధికారత,అకడమిక్ ఎక్సలెన్స్ ప్రోత్సాహించడంలో ఆమె అంకితభావాన్ని గుర్తు చేసు ్తందని విసి ఆచార్య గంగాధరరావు అన్నారు.అవార్డు గ్రహీత డాక్టర్ వసంత మాట్లాడుతూ ఈ గుర్తింపు విద్యార్థుల అభివృద్ధికి విద్యాసంఘం



అభివృది ్ధకి మరింత దోహదపడేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.సమాజంలో విద్యాభివృద్ధికి ఈ గౌరవాన్ని తలి ్లదండ్రులకు,కుటుంబస భ్యులకు,గురువులకు ,సహచరులకు,విద్యార్థులకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కుటుంబానికి అంకితం చేస్తున్నానని పేరొ ్కన్నారు.కార్యక్రమంలో డాక్టర్ బి.బసవేశ్వరరావు,డాక్టర్ కె.లావణ్య,డాక్టర్ జినీలిమ,డాక్టర సూర్య కామేశ్వరి,ఎం.పుష్పలతా, యూనివర్సిటీ సిబ్బంది వసంతను అభినందించారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోకపోతే షాపులను సీజ్ చేస్తా: ఎస్ఐ

**ఎ కొండూరు, జనవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ఇటీవల జాతీయ రహదారి పక్కన ఉన్న ఐవి సుధాకర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో 16షాపుల్లో 6 షాపుల్లో దొంగలు షటర్ల తాళాలు పగులగొట్టి షాపుల్లో ప్రవేశించి నగదు ఇంకా ఇతర ఖరీదైన వస్తువులను చోరీ చేశారు. ఈ చోరీ జరిగి పక్షం రోజులు దాటినా నేటివరకు పోలీసులు చోరీ కేసు పురోగతి సాధించకపోవడంతో పోలీసుల వైఖరిని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎస్సై 16షాపుల నిర్వాహణ చూసే మేనేజ్‌మెంట్‌ను ఈ షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోతే షాపులను సీజ్ చేస్తానని హెచ్చరించడంతో ఎస్సై తీరును ఆక్షేపించారు. అలాగే కంభంపాడు అందులో ఒక మహిళ ఇంట్లో 35 కాసుల బంగారు నగలు భారీ చోరీ జరిగి నెల రోజులు దాటినా ఆ కేసులో కూడా పోలీసులు నేటికి పురోగతి సాధించకపోవడం పట్ల మండల ప్రాంత ప్రజలు వ్యాపారులు ఉద్యోగులు పోలీసులు విధి నిర్వాహణలో నిర్లక్ష్యాన్ని విమర్శించారు. ఇకనైనా విజయవాడ ఎన్‌టిఆర్ జిల్లా సిపి ప్రజల ధన మాన ప్రాణాలకు సరైన రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకుని ఆదుకోవాలని మండల ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ట్రంప్‌ని అభినందిస్తూ అవగాహన సంస్థ సభ్యుల విజ్ఞప్తి

**గుంటూరు కల్చరల్,జనవరి 21,ప్రభాతవార్త :** సమయానికో మాట మాట్లాడటం వల్ల ట్రంప్ ఇప్పటికే చులకన అయ్యారని,రెండోసారైనా స్పష్టమైన విధానాలతో ప్రపంచదేశాల మన్ననలను చూరగొనాలని అవగాహన సంస్థ నిర్వహించిన సభ్యుల సమావేశంలో విజ్ఞప్తి చేసింది.అవగాహన సంస్థ కార్యాలయంలో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్ ని అభినందిస్తూ ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది.సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు,విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య మాట్లాడుతూ నాలుగేళ్ళ విరామంతో రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకకరం నాటికి మారిపోయిన ప్రపంచ పరిస్థితులను ట్రంప్ అధ్యాయనం చేయాలన్నారు.సమావేశంలో న్యాయవాది హరి,విశ్రాంత అధికారి ఎల్.మురళీకృష్ణలు ప్రసంగించారు.

## ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

**నందిగామ జనవరి 21 ప్రభాతవార్త:** నందిగామ నియోజకవర్గ ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ది.22.01.2025 బుధవారం ఉదయం 9 గంటల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు , తెలుగు రాష్ట్రాలలో పేరెన్నిక గన్న సంద్ర సుధీర్ కెరీర్ కౌన్సిలర్ మరియు మోటివేటర్ ఆధ్వర్యంలో క్లాసులు నందిగామ కమ్మ హాస్టల్ నందు నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులలో పరీక్షలంటే భయాన్ని అనుమానాలను , నివృత్తి చేస్తూ విద్యార్థులకు తమ భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలో తెలియజేస్తూ, 10వ తరగతి తరువాత ఎటువంటి అవకాశాలు ఉంటాయో, తెలియజేయడం జరుగుతుంది. జీవితంలో సమస్యలను ఎలా అధిగమించాలి? సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గాలను సులువు చేసుకునే విధానము, ప్రస్తుతం విద్యార్థులు అనుసరిస్తున్న వింత పోకడలకు ఎలా దూరంగా ఉండాలి? మొదలైన విషయాలను వివరించుటకు ఈ క్లాసులను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్యమంత్రిగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ తంగిరాల సౌమ్య ఎపిపిఎస్ఎఎ డెమొక్రటిక్ రాష్ట్రఅధ్యక్షులు గొల్లపూడి మోహనరావు, ఇతర రాష్ట్ర నాయకులు విచ్చేయుచున్నారు. నందిగామ డివిజన్ ప్రైవేటు పాఠశాలల పి ఎస్ టి లైన, రమేష్ , మస్తాన్, కిరణ్ వీరేష్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## ఎంపిహెచ్‌సిలో సుప్రియ కాన్పు మహిళ ఉద్యోగినులకు ఆదర్శం కావాలి

### -ఎంపిహెచ్‌సి డాక్టర్లు స్వాతి, దివ్య వెల్లడి

**ఎ కొండూరు, జనవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఎంపిహెచ్‌సి)లో ఎ కొండూరు తండా గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖలో ఎంఎల్‌హెచ్‌పిగా పనిచేస్తున్న వి సుప్రియ తన రెండో కాన్పు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించుకుని పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మిగతా మహిళ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని మండల పిహెచ్‌సి డాక్టర్లు వేముల స్వాతి దివ్య



మీడియాకు తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి వి.సుప్రయను ఆదర్శంగా తీసుకుని ఎంపిహెచ్‌సి మహిళ ఉద్యోగినులు మండల ప్రాంత గర్భిణీలు స్త్రీలు స్థానిక ఎంపిహెచ్‌సిలో కాన్పులు నిర్వహించుకోవాలని ఈ మండల పిహెచ్‌సిలో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలు షఫ్‌షెంట్‌గా ఉన్నాయని గర్భినీలు స్త్రీలు కాన్పు సమయంలో ఎటువంటి అపోహలకు గురికావద్దని గర్భవతులకు ఇంకా ఇతర రోగులకు అన్ని రకాల ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వి.స్వాతి డాక్టర్ దివ్య పేర్కొన్నారు. ఎంఎల్‌హెచ్‌పి వి.సు ప్రియ కాన్పు సమయంలో సేవలందింఇన స్టాఫ్ నర్సులు సేవలందించిన స్టాఫ్ నర్సులు ఎం.సుబ్బలక్ష్మి మస్తాన్‌బీని సహకరించిన పిహెచ్‌ఎన్ దయామణి హెచ్‌వి పద్మావతి ఎఎన్ఎం విజయలక్ష్మి ఆషా కార్యకర్త సుమలత డాక్టర్లు స్వాతి దివ్యలు అభినందించారు.

## ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవడంతో అర్బన్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పోలీసులు జీపులో తిరుగుతూ అన్ని వీధుల్లో రోడ్డు మార్జిన్ దాటి వచ్చిన వాహనాలను తొలగించాలని వాహనదారులకు సూచనలిస్తున్నారు. కొందరు



రోడ్డుపైనే వాహనాలను నిలిపి వారి పనుల కోసం వెళ్తుండడంతో పోలీసులు అందుకు సంబంధించిన వాహనాల ప్లగ్ బిట్‌లను పీకేయడం వంటి వాటికి ఉపక్రమించారు. పట్టణంలో మొదటి నుంచి పోలీసులు ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించకపోవడంతో వాహనదారులు కూడా తమ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ ఎలాగ పడితే అలాగ పెట్టి వారి పనులు చూసుకొనేందుకు వెళ్ళడం అలవాటు చేసుకొన్నారు. పోలీసులు వాహనదారులకు, రోడ్డు మార్జిన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ముందుగా కౌన్సిలింగ్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవడంతో కొంత మంది ఇబ్బందులు పడుతున్నారు. అయితే పోలీసు చర్యలను కొంత మంది సమర్ధిస్తుండగా, మరికొంత మంది వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించడం, అందుకు సంబంధించి జరిమానాలు విధించాలి కానీ, వాహనాలకు సంబంధించిన పార్టులను పీకేయడం ఎంత వరకు సబబని కొందరు ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాల్సిందే కానీ ముందుకు పోలీసులు పట్టణంలో తిరుగుతూ ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించకుండా ఎకాఎకీన వాహనలకు సంబంధించిన పార్టులను పీకేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు ఎన్ని రోజులు ఈ విధంగా చేస్తారో చూద్దాం...మహా అయితే ఒక పక్షం రోజులు చేసి ఆ తర్వాత వదిలేస్తారు....ఇది ప్రతి ఏడాది జరిగే తంతే కాదా? అని పలువురు అనుకొంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు మార్కింగ్ ఇచ్చి, తోపుడుబండ్లు, వాహనదారులకు అవగాహన కలి ్పంచాలని ట్రాఫిక్ నియంత్రణకు చొరవ చూపితే బాగుంటుందని పలువురు పౌరులు వాపోతున్నారు.

## కాండం తొలుచు నివారణపై దృష్టి పెట్టాలి :ఎడిఎ రామకోటేశ్వరి

**పొన్నూరు, జనవరి 21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి, పచ్చలతాడిపర్రు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి మొక్కజొన్న పైరులో కాండం తొలుచు పురుగు ఉనికిని గమనించడం జరిగిందన్నారు. దీని



నివారణకు కార్బో ఫ్యూరాన్ 3గ్రాముల గుళికలు ఎకరాకు 10కిలోలు చొప్పున మొవ్వుసుడులలో వేయాలని తెలిపారు. మొక్కజొన్న పైరుకు పొటాష్ వాడకం యొక్క ప్రయోజనాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేష్‌బాబు, మాజీ సర్పంచి ఎక్కటి పద్మారావు, జనసేన నాయకుడు ఎక్కటి రామయ్య, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదవడం-వ్రాయడం నేర్పించాలి

### -మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు

**కొల్లిపర, జనవరి 21,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి చదవడం,వ్రాయడం నేర్పించాలని మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు ఆదేశించారు. మండల పరిధిలోని చివలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి కార్డులను పరిశీలించారు.



విద్యార్థులు చదవడం, వ్రాయడం వంటి వాటిని చూశారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అవసరమైన ప్రతి నెలా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ప్రగతిని వివరించాలన్నారు. తక్కువ సామర్థ్యం ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నాయా..?లేదా..?అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.

## దేవాలయాల ఆస్తులను కాపాడుతాం

### -దేవాదాయశాఖ కమీషనర్ మాధవి

**కొల్లిపర, జనవరి 21,ప్రభాతవార్త:** దేవాలయాల ఆస్తులను అన్యాక్రాంతం కానివ్వమని దేవాదాయశాఖ కమిషనర్ మాధవి అన్నారు. స్థానిక పోతురాజుస్వామి దేవాలయం ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. దేవాలయాల్లో ప్రశాతమైన వాతావరణం కల్పించే విధంగా ప్రణాళికలను



రూపొందిస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు రావాలని కోరారు. ఈ విషయం గురించి గ్రామస్తులుతో, ఆక్రమణదారులతో చర్చించారు.

## కూరగాయల వ్యాపారి మృతి



**నరసరావుపేట క్రైం, జనవరి 21 ప్రభాతవార్త :** కూరగాయల వ్యాపారం చేసే వివాహితుడు ఒకరు బలవన్మరణానికి పాల్పడ్డారు. పట్టణానికి చెందిన ఉదయ్‌కిరణ్ (32) మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే ఉదయ్‌కిరణ్ కూరగాయల వ్యాపారంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు చేస్తూ రూ.10 లక్షలకు పైగా పోగొట్టుకున్నట్లు సమాచారం. అయితే మృతుడు అప్పులబాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. అయితే మృతుని సతీమణి జయలక్ష్మి మాత్రం తమ భర్తకు ఎటువంటి బెట్టింగ్‌లు వంటి వెసనాలు లేవన్నారు. గతంలో తాము కార్లు కొనుగోళ్ళు, అమ్మకాలు జరిపేవారమన్నారు. ఆ వ్యాపారంలో నష్ట రావడంతో ఆర్థిక సమస్యలు పెరిగాయన్నారు. కాగా కుటుంబపోషణ కోసం నిర్వహిస్తున్న కూరగాయల వ్యాపారం సైతం తమకు నష్టాలను తీసుకురావడంతో అప్పులభారం పెరిగిపోతుందనే భయంతో బలవన్మరణానికి పాల్పడ్డారని జయలక్ష్మి తెలియజేశారు.

## పింఛన్ల పొందే వారి జాబితాను పరిశీలించిన జిల్లా స్క్వాడ్ అధికారులు

**సత్తెనపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నకిలీ పింఛన్ పొందే వారి



జాబితాకు అధికారులు మంగళవారం నడుం కట్టారు. అంగవైకల్యం ఎక్కువ ఉన్నట్లుగా, వినికిడి లోపాలు, కాళ్ళు చేతులు వంకర్లు ఎక్కువగా ఉన్నట్లు దాని సంబంధిత డాక్టర్లకు అమ్యామ్యాలు ముట్టచెప్పి సరదన్ సర్టిఫికెట్స్‌లో ఎక్కువగా చూపించి, ధృవీకరణపత్రాలు పొంది అరు ్హలుగా పింఛన్ తీసుకుంటున్నారని ప్రభుత్వం గుర్తించింది. రూ.15 వేలు పెన్షన్ పొందే ఎనిమిది మందిని జిల్లా స్క్వాడ్ బృందం గుర్తించింది. పట్టణంలోని 19వ వార్డులో మున్సిపల్ కమిషనర్ షమ్మీ, పట్టణ ప్రభుత్వ వైదుద్యలు ధర్మేంద్రతో కలిసి లబ్ది పొందే వారి నివాస గృహాల వద్దకు వెళ్ళి అన్నింటిని స్వయంగా పరిశీలించారు. రికార్డులను ట్యాబ్‌లో అప్‌లోడ్ చేసినట్లు, తప్పుడు ధృవీకరణపత్రాలు ఇచ్చినట్లయితే ఆటోమెటిక్ సిస్టం ప్రకారం రిజెక్ట్ అయ్యి పింఛన్ నిలిచిపోతుందని అధికారులు తెలియజేశారు.

## మాజీమంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించిన తెదేపా నాయకులు

**సత్తెనపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :** మాజీమంత్రి అంబటి రాంబాబు తెలుగుదేశంపార్టీపై చేసిన విమర్శలను టిడిపి నాయకులు మంగళవారం ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గత ఆరు నెలల



కాలంలో ఎంతో అభివృద్ధిని నియోజకవర్గానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీసుకురావడం జరిగిందన్నారు. స్కాంలు తప్పితే అంబటి చేసిన అభివృద్ధి పని ఏది సత్తెనపల్లిలో లేదన్నారు. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం ఆయనను చీదరించుకున్నారని తెలిపారు. మరోసారి సత్తెనపల్లి వైపు కన్నెత్తి చూసే అర్హతను ఆయన కోల్పోయారని టిడిపి నాయకులు అన్నారు.

## ఆత్మ నిబ్బర్ భారత్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**విజయవాడ, జనవరి 21, ప్రభాతవార్త :** ఆత్మనిర్బర్ పెట్టుబడిదారునిగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని తణుకులో నిర్వహించారు. సెంట్రల్ డిపాజిటరి సర్వీసెస్‌లిమిటెడ్ యొక్క ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ భారతదేశంలోని పెట్టుబడిదారులకు ఆర్థిక పెట్టుబడుల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించేలా నిర్దేశించిన సంస్థ అని నిర్వహకులు పేర్కొన్నారు. మంగళవారం తణుకులోని ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాలలో నిర్వహించిన ఈఅవగాహన సదస్సులో విద్యార్దులకు పెట్టుబడులపై అవగాహన కల్పించారు. ప్రధానంగా తెలుగులో వక్తలు అందరికీ అర్థం అయ్యేలా నిర్వహించడంతో పెట్టుబడిదారులకు అత్యంత సులభంగా పెట్టుబడులు, డిపాజిటరీ సేవల ప్రాథమిక అంశాలు అర్థమయ్యేలా వివరించారు. సుమారు 1.45లక్షల పెట్టుబడిదారులకు ప్రాంతీయ భాషల్లో నిర్వహించి అవగాహన కల్పించామని నిర్వహకులు తెలిపారు. ఆత్మనిర్భర్ పెట్టుబడిదారునిగా తీర్చిదిద్దడానికి కావాల్సిన పరిజ్ఞానం, నైపుణ్యాలను అందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యారు ్ధలు పాల్గొన్నారు.

22-1Pg5.qxd:22-1Pg5.qxd 01/01/01 8:02 AM Page 1



# 'డోజ్'కు వివేక్ రామస్వామి గుడ్‌బై

## ఆశాఖపై కోర్టుకు వెళ్లిన అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం తొలిసారిగా ఏర్పాటు చేసిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ)కి చట్టపరమైన సవాళ్లు ఎదురయ్యాయి. ప్రమాణస్వీకారం ముగిసిన నిమిషాల్లోనే దానిపై తొలి దావా దాఖలైంది. అమెరికాలోని అతిపెద్ద ఉద్యోగ సంఘమైన ది అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్‌గవర్నమెంట్ ఎంప్లాయీస్ దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అసలు అటువంటి డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయడాన్నే ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు. అది ఫెడరల్ అడ్వైజరీ కమిటీ చట్టపరమైన నిబంధనలు పూర్తి చేయలేదని పేర్కొంది. రోజువారీ అమెరికన్ల ప్రయోజనాల కోసం పనిచేయని వారి డోజీలో సభ్యులుగా ఉన్నారని దీనిలో ఆరోపించారు. వారు ప్రభుత్వ ఏజెన్సీల వ్యయనియంత్రణలను సూచిస్తుంటాని ఆ సంఘం పేర్కొంది. వాస్తవానికి ఫెడరల్ నిబంధనల ప్రకారం కమిషన్ లేదా టాస్క్‌ఫోర్సులను ఏర్పాటుచేసి, ప్రైవేటు రంగం నుంచిసూచనలు స్వీకరించవచ్చని గుర్తు చేసింది.

**డోజ్‌కు ఉద్యోగుల కేటాయింపు:** మరోవైపు డిపార్టమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్స్(డోజ్)ను ఏర్పాటు చేస్తూ అధ్య క్షుడు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేశారు. ప్రభుత్వ పనితీరును మెరుగుపర్చడం, ఫెడరల్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్‌లను ఆధునీకరించడం వంటివి దీనిలో ఉన్నాయి. దీనికి మస్క్‌ను అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారు. డోజ్ సభ్యులను కూడా కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారు. ట్రంప్ కార్యవర్గంలో కీలకమైన డోజ్ బాధ్యతల నుంచి భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్‌రామస్వామి వైదొలిగారు. ఒహాయో రాష్ట్ర గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమాయత్తమవుతున్నట్లు సంబంధిత వర్గాలు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఒహాయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జరగ నున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్షఅభ్యర్థిగా అవకాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమ య్యారు.

**అధ్యక్షుడిగా తొలిరోజే నలుగురిపై వేటు**
**వెయ్యి మంది అధికారులకు ట్రంప్ హెచ్చరిక**

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేనివారంతా విధుల్లో కొనసాగలేరు. అలాంటి వారిని గుర్తించే ప్రక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితు లైనవారిలో అలాంటి వెయ్యిమందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు.

ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితోపాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యుఎస్ కేపిటల్‌పై దాడి చేసిన తన మద్దతుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు.

**నా కుమారుడు చాలా పొడగరి : ట్రంప్**

పలు కేసుల సుడిగుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టినపట్టు వదలకుండా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

# గల్ఫ్‌ఆఫ్ మెక్సికో ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికా

## మెక్సికో వ్యతిరేకిస్తున్నా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వు




**వాషింగ్టన్, జనవరి 21:** అందరూ ఊహించినట్లే ట్రంప్ తన సొంతకాల పరంపరను ప్రారంభించారు. గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీచేసారు. ట్రంప్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ శక్తిమంతమైన దేశంగా ఆస్థానాన్ని అది పొందిందని అన్నారు. జనవరిలో మార్ ఎలాగో ఎస్టేట్‌లో జరిగిన సభలో పాల్గొన్నపుడు తొలిసారి ప్రస్తావించిన ట్రంప్ ఇపుడు ఏకంగా ఉత్తర్వులే జారీ చేసారు. ప్రస్తుతం ఈప్రదేశాలను మాదకద్రవ్యాలు కంట్రోల్ చేస్తున్నాయని, ఈముఠాలు అమెరికా సరిహద్దుల్లోకి చొచ్చుకువస్తున్నాయని తాము ఈ ముఠాల ఆగడాలను కట్టడిచేస్తామని ప్రకటించారు. ఆరులక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా వ్యవహరిస్తారు. ప్రపంచంలోనే తొమ్మిదో అతిపెద్ద జలవనరు అది. తొలిసారి ఈపేరును 16వ శతాబ్దంలో స్పెయిన్‌కు చెందిన అన్వేషకులు వినియోగించారు. ఈక్రమంలో ట్రంప్ ప్రతిపా దనలను మెక్సికో తొలినుంచి వ్యతిరేకిస్తోంది. ఆదేశం అధినయక్షురాలు క్లాడియా షీన్‌బామ్ మాట్లాడుతూ 1607లో గల్ఫ్ ఆఫ్‌మెక్సికో పేరును వాడిన మ్యాప్‌లుచూపించారు. గతంలో కూడా అమెరి కాను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా వ్యవహరించే వారన్నారు. మౌత్ ఆఫ్ రియో గ్రాండ్ అనే ప్రదేశంలో అమెరికా మెక్సికోల మధ్య సరిహ ద్దులు ప్రారంభం అవుతాయన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థకు ఈప్రదేశం అత్యంత కీలకమైనదని ఈ ప్రదేశంలో అమెరికాలో వినియోగించే సగానికిపైగా శుద్ధిచేసిన గ్యాస్ తయారీకేంద్రాలు న్నాయి. అమెరికాలో అమలు చేసే 40శాతం మత్స్యసంపద ఇక్కడే లభి స్తుంది. ఇక గ్రీన్ ల్యాండ్ కొనుగోలుపరంగా కూడా తమతోపాటు డెన్మార్క్ కలిసివస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఆయన ఓవల్ ఆఫీసులో బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ ఒక అద్భుతప్రదేశం అని అంతర్జాతీయ భద్రతకోసం ఇది అమెరికా అధీనంలో ఉండటం చాలా అవసరమన్నారు. ఈ క్రమంలో మాతో డెన్మార్క్ కలిసొస్తుందని కచ్చితంగా విశ్వసిస్తున్నట్లు ట్రంప్ అన్నారు. ఇప్పటికే ట్రంప్ బృందం ఒకపర్యాయం గ్రీన్‌ల్యాండ్‌కు వెళ్లి చర్చలు కూడా జరిపింది.

# ట్రంప్ కుటుంబమే వలసవాదుల మయం..

## తండ్రి హయాంనుంచే బీజాలు..ఇపుడు చట్టం వర్తిస్తుందా?



**వాషింగ్టన్, జనవరి 21:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరిస్తూనే జన్మతఃవచ్చిన పౌరసత్వంపై ఉక్కుపాదం మోపారు. శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయడంతో అసలు ట్రంప్ కుటుంబమే వలసవాదుల కుటుంబం అన్న వాదన తెరపైకి వచ్చింది. రాజకీయవేత్తలు, ప్రైవేటు వ్యక్తులు, కుంభకోణాల చరిత్ర ఉన్న ట్రంప్‌ల కుటుంబంలో ఆధునిక రాజకీయ వంశవృక్షం అన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్‌తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ 1905–1999 వరకూ జీవించారు. ఆయన జర్మన్ వలసవాదులకు జన్మించారు. బ్రాంక్స్‌లో పుట్టిన ఫ్రెడ్ నిర్మాణ రంగంనుంచి రియల్‌ఎస్టేట్ టైకూన్‌గా ఫ్రెడ్ ట్రంప్ ఆర్గనేజేషన్‌ను క్వీన్స్‌లో పెంచారు. ఫ్రెడ్‌పైన అక్రమ లాభాలు, పన్ను లమోసం, హౌసింగ్ విధానాల్లో వర్ణ వివక్ష, 1927 నాటి హౌసింగ్ చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలున్నాయి. కూ క్లక్స్ క్లాన్ మార్చిలో పాల్గొన్నారని అరెస్టులు కూడా చేసారు. ఇక ట్రంప్ తల్లిమేరి మెక్‌లాయిడ్ ట్రంప్ 1912–2000 వరకూ ఉన్నారు. ఆమె స్కాటిష్ ఇమ్మిగ్రెంట్.లూయిస్ ద్వీపంలో జన్మించారు. అమెరికాకు 1930లో వచ్చి ఇంటి పనిమనిషిగా 50 డాలర్లకు పనులుచేసేవారు. ఆ తర్వా తఫ్రెడ్‌ను వివాహం చేసుకున్నారు. ఐదుగురు పిల్లలు జన్మించారు. మేరియాన్నే, ఫ్రెడ్ జూనియర్, ఎలిజబెత్ డొనాల్డ్, రాబర్ట్‌లు పుట్టారు. ట్రంప్ సోదరి మేరియాన్నే ట్రంప్ 1937నుంచి 2023 మధ్యలో జీవించారు. అమె ఫెడరల్ జడ్జిగా దశాబ్దాలపాటు పనిచేసారు. రీగన్, క్లింటన్‌ల హయాంలో కూడా ఉన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఆమె సోదరి మేరిట్రంప్‌తో ప్రైవేటు చిట్‌చాట్‌లో ట్రంప్‌ను వ్యతిరేకించేవారు. ఇక ఫ్రెడ్‌కుమారుడు ఫ్రెడ్ జూనియర్ 1938 నుంచి 1981మధ్యకాలంలో పెరిగారు. కుటుంబ వ్యాపారం ముందు నిర్వహించేవారు. తాగుడుకు బానిస అయి కెరీర్ నాశనం చేసుకున్నారు. గుండెపోటుతో 42 ఏళ్లకే చనిపోయేంతవరకూ పైలట్‌గా కూడా పని చేసారు. ఫ్రెడ్‌జూనియర్‌కు ఇద్దరుపిల్లలు. మేరిట్రంప్, ఫ్రెడ్‌ట్రంప్–3, ఆ తర్వాత మేరి కుటుంబాన్ని తరచూ విమర్శిస్తూ మేరి వార్తల్లో నిలిచారు. ఇక ఫ్రెడ్‌ట్రంప్‌కు జన్మించిన ఎలిజెబెత్ ట్రంప్ గ్రావు 1942లో జన్మించారు. జెపిమోర్గాన్‌లో పనిచేసారు. డాక్యుమెంటరీ నిర్మాణం జేమ్స్ గ్రావ్‌ను పెళ్లాడారు. పామ్ బీచ్‌లో ఉంటారు. వారికి పిల్లలు లేరు. ఇక ట్రంప్‌సోదరుడు రాబర్ట్‌ట్రంప్ 148 నుంచి 2020వరకూ ఉన్నారు. డొనాల్డ్‌కు విధేయుడగా ఉండేవారు. ట్రంప్ సంస్థలోనే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసారు. పిల్లలు లేకపోవడంతో ఒకరిని దత్తత తీసుకున్నాడు. ఇక డొనాల్డ్ జాన్‌ట్రంప్ పరంగాచూస్తే ఆయన మొదటిభార్య ఇవానా ట్రంప్ 1949లో పెళ్లాడారు. చెక్ అమెరికా బిజినెస్ మహిళ ముగ్గురు పిల్లలున్నారు. 2022లో ఆమె చనిపోయారు. ఆమెకు డొనాల్డ్‌ట్రంప్ జూనియర్ ట్రంప్‌సంస్థలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఇవాంక ట్రంప్ అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా కూడాపనిచేసారు. జారేడ్ కుష్నర్‌ను పెళ్లాడారు. వారికి అరబెల్లా, జోసెఫ్, థియోడర్ అనే ముగ్గురుపిల్లలున్నారు. ఇక ఎరిక్‌ట్రంప్ ట్రంప్ సంస్థలోనే ఉపాధ్యక్షుడు. లారాట్రంప్‌ను పెళ్లాడి ఇద్దరుపిల్లలతో ఉన్నాడు. ఇక ట్రంప్ రెండోభార్య మార్లా మ్యాపిల్స్‌ను 1963లో పెళ్లాడాడు. ఆమె టెలివిజన్ పర్సనాలిటీ. ఒక కుమార్తె టిఫానీ ట్రంప్ జార్జిటౌన్ లా గ్రాడ్యుయేట్ నిరాడంబరంగానే ఉంటారు. ఇక ప్రస్తుత భార్య మెలానియా ట్రంప్ 1970లో ఆమెను వివాహమాడారు. సాల్వేనియన్ అమెరికా ప్రాంతానికి చెందిన ఆమె మాజీ మోడల్. వారికి బారన్ ట్రంప్ అనే కుమారుదున్నాడు.

# తాలిబన్లతో అమెరికా ఒప్పందం

## ఖాన్‌మహ్మాద్ విడుదలకు యుఎస్ ఓకే



**ఇస్లామాబాద్, జనవరి 21:** అమెరికాకు తాలిబన్లకు మధ్య ఖైదీల మార్పిడి ఒప్పందం కుదిరింది. అమెరికాలో ఖైదీగా ఉన్న ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మాద్‌ను విడిపించుకోడానికి తమ వద్ద ఉన్న అమెరికా ఖైదీలను విడుదలచేస్తామని తాలిబన్‌ప్రభుత్వం తెలిపింది. రెండు దశాబ్దా ల క్రితం అరెస్టు అయిన ఆఫ్గన్ ఫైటర్ ఖాన్ మహ్మాద్ ప్రస్తుతం కాలిఫోర్నియాలోని జైలులో జీవితఖైదు శిక్షలో ఉన్నాడు. ఖాన్‌ను తమకు అప్పగిస్తే తమ వద్ద ఉన్న ఇద్దరు అమెరికా ఖైదీలను విడుదల చేస్తామని విదేశాంగశాఖ ప్రకటించింది. యుఎస్‌తో తాము జరిపిన సుదీర్ఘచర్చల అనంతరం ఈసమస్య పరిష్కారం అయినట్లు తాలిబన్ అధికారులు తెలిపారు. ఖతార్‌మధ్యవర్తిత్వంతో ఈమార్పిడి ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలమధ్య సాధారణ సంబంధాలస్థాయికి రావడానికి ఈచర్యలు దోహదంచేస్తున్నట్లు తెలిపారు. అమెరికా ఖైదీల్లో ఒకరయిన ర్యాన్‌కార్బెట్ కుటుంబం మీడియాతో మాట్లాడుతూ ర్యాన్ దూరం అయిన 894 రోజులు తమ జీవితంలో అత్యంత సవాళ్లతో కూడుకున్నవన్నారు. విదేశీపర్యటనలో ఉండగా తాలిబన్లు కిడ్నాప్‌చేసారని తిరిగి ఇన్నాళ్లకు తమకు అప్పగిస్తున్నందుకు అమెరికా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామన్నారు.

## తుర్కియే హోటల్‌లో అగ్నిప్రమాదం

### 69 మంది మృతి, మరో 51 మందికి తీవ్రగాయాలు



**అంకారా, జనవరి 21:** వాయవ్య టుర్కియేలో మంగళవారం ఒక హోటల్ రిసార్టులో జరిగిన అగ్నిప్రమాదంలో 69 మందివరకూ చనిపోయారు. తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి ప్రమాదం వివరాలను వెల్లడించారు. తాళ్లసాయంతో అతిథులు అక్కడినుంచి బయటపడాలని ప్రనయత్నించారు. కిటికీలనుంచి బెడ్‌షీట్లు తాళ్ల మాదిరిగా వేలాడుతు కనిపించాయి. బయటపడేందుకు కొందరు దూకే ప్రయత్నంచేసి చనిపోయారు. అనేక మంది తుర్కియే మంత్రులు సంఘటన ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలుప్రారంభించారు. దేశరాజధాని అంకారాకు వాయవ్యంగా 170 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్తల్‌కాయ రిసార్టులో ఈప్రమాదం జరిగింది. అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయా మాట్లాడుతూ ప్రస్తుతం 66 మంది చనిపోయారని, 51 మంది తీవ్రగాయాలపాలయినట్లు తెలిపారు. 12 అంతస్తుల్లో నిర్మించిన గ్రాంట్ కర్తాల్‌హోటల్‌లో ఈ ప్రమాదం తెల్లవారుజామున 3.27 గంటలకు జరిగింది. హోటల్‌ను ఎక్కువశాతం కలపతోనే నిర్మించారు. మొత్తం 238 మంది అతిథులు హోటల్‌లో ఉన్నట్లు తెలిపారు. రెండువారాలపాటు స్కూళ్లకు సెలవులు రావడంతో గెస్టులు ఎక్కువమంది వచ్చినట్లు తేలింది. ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇప్పటికీ నిర్ధారణ కాలేదు. మంటలను అదుపుచేయడం ఒకదశలో అగ్నిమాపక సిబ్బందికి కూడా కష్టతరంగా మారింది. అయితే తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇప్పటికీ ఆ కార్యక్రమం కొనసాగుతూనే ఉందని మంత్రి వెల్లడించారు.



### నక్సల్స్‌లేని భారత్ దిశగా

## ఓ కీలక అడుగు

### కేంద్ర మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జనవరి 21:** చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. దీనిపై తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉంది. సిఆర్‌పిఎఫ్, ఒడిశా, చత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా స్పందించారు. చత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు జిల్లాలైనా గరియాబంద్, నౌపాడలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరుగుతోంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.



### ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి

## వైదొలగిన యుఎస్

### మా పూర్తి మద్దతు ఉంటుంది: చైనా కీలక ప్రకటన

**బీజింగ్, జనవరి 21:** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యుఎస్ఎ వైదొలగినా డబ్ల్యుహెచ్ఒకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో చైనా స్పందించింది.

డబ్ల్యుహెచ్ఒకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. 'ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప బలహీన పరచకూడదు' అని చైనా విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్ఒ కార్యకపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపం చం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# ఇటు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం.. అటు పుతిన్-జిన్‌పింగ్ వీడియో కాల్

## రష్యా విషయంలో స్వరం మార్చిన ట్రంప్



**మాస్కో, జనవరి 21:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన సమయంలో అంతర్జాతీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా ప్రత్యర్థి దేశాలైన చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్–పుతిన్ ఆ సమయంలో వీడియో కాల్ మాట్లాడుకున్నారు. జిన్‌పింగ్‌ను 'డియర్ ఫ్రెండ్' అంటూ పిలిచిన పుతిన్ రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత వృద్ధి చేసుకునే దిశగా చైనా అధ్యక్షుడితో చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన వీడియోను రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ విడుదల చేసింది. చైనాను అమెరికా పెద్ద పోటీదారుగా భావిస్తుండగా రష్యాను ముప్పుగా పరిగణిస్తోంది. ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఈ రెండు నిరంకుశ దేశాల నుంచి సవాలు ఎదుర్కొంటున్నాయని గతంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ విమర్శలు చేశారు. ఇప్పుడు అగ్రదేశానికి కొత్త అధ్యక్షుడు వచ్చిన వేళ జిన్‌పింగ్, పుతిన్ వీడియో కాల్ మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అమెరికా 47వ అధ్యక్షుడిగా సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత రష్యా విషయంలో ట్రంప్ చేసిన అసాధారణ వ్యాఖ్యలు రిపోర్టర్లను ఆశ్చర్యపర్చాయి. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పుతిన్‌ను తీవ్రస్థాయిలో విమర్శించారు. 'ఆయన ఒప్పందం చేసుకోవాలి. సంధి కుదుర్చుకోకుండా రష్యాను నాశనం చేస్తున్నాడని అనుకొంటున్నాను. రష్యా పెద్ద చిక్కుల్లో పడనుంది' అని విలేకర్లతో వ్యాఖ్యానించారు. గతంలో పుతిన్‌ను బాగా అభిమానించిన ట్రంప్‌లో మార్పు రావడం గమనార్హం.

### ఆర్జీకర్ వైద్యురాలి హత్యాచార కేసులో కీలక పరిణామం..

## మృతదేహంపై మహిళ డిఎన్ఎ ఆనవాళ్లు



**కోల్‌కతా, జనవరి 21:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవితఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబోరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టులోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళ డిఎన్ఎ లభించినట్లు అందులో పేర్కొంది. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘనటలో దోషిగా తేలిన సంజయ్‌రాయ్ డిఎన్ఎ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదేవిధంగా అతికొద్ది స్థాయిలో ఓ మహిళ డిఎన్ఎ సైతం బయటపడింది. అయితే అది పొరపాటున ఈ డిఎన్ఎతో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. విచారణలో భాగంగా జూనియర్ వైద్యురాలి శవపరీక్ష వీడియోను పరిశీలించిన న్యాయమూర్తి పోస్టుమార్టం కోసం ఉపయోగించిన వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజ్ చేయలేదని ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది. తగిన సదుపాయాలు లేని కారణంగా వైద్య సిబ్బంది తగిన ప్రోటోకాల్ పాటించలేదని తెలుస్తోంది. కానీ తప్పనిసరి పరిస్థితిలో వారు ఈ విధుల్ని నిర్వర్తించడం మినహా మరో మార్గం లేదు అని వ్యాఖ్యానించారు. ఈ నేరంలో మరికొందరి ప్రమేయం ఉందని జూనియర్ వైద్యురాలి తండ్రి గతంలో ఆరోపణలు చేశారు. తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించలేదని కేసు చేధించడానికి సిబిఐ ఎక్కువగా ప్రయత్నించడంలేదన్నారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డిఎన్ఎరిపోర్టులో వెల్లడైందని అధికారులుతనకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# ఆసుపత్రినుంచి సైఫ్ డిశ్చార్జి

## మరో వారం రోజులపాటు విశ్రాంతి



**ముంబయి, జనవరి 21:** బాలివుడ్‌నటుడు సైఫ్ ఆలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. ఆరురోజులపాటు ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందినతర్వాత సమగ్ర పరీక్షలు జరిపిన వైద్యులు ఆయన్ను డిశ్చార్జి చేయవచ్చని సిఫారసులు చేసారు. భారత్‌లో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశీయుడు సైఫ్ ఆలీఖాన్ ఇంట్లోప్రవేశించి అలజడి సృష్టించిన నేపథ్యంలో ఖాన్‌కు నిందితుడికి జరిగిన పెనుగులాటలో సైఫ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలోనే నిందితుడు తన కత్తితో సైఫ్‌పై దాడిచేయడంతో 2.5 అంగుళాల కత్తిముక్క ఆయన వెన్నుభాగంలో నిలిచిపోయింది. దీనితో వెంటనే ఆయన్ను ముంబయి లీలావతికి తరలించి శస్త్రచికిత్సలుచేసి కత్తిముక్కను తొలగించారు. ఐసియులో కొన్నిరోజులు తర్వాత ప్రత్యేక వార్డులో మరికొన్నిరోజులు చికిత్సలు పొందిన తర్వాత సైఫ్‌ను మంగళవారం ఢిశ్చార్జిచేసారు. అయితే మరో వారం రోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. అలాగే సందర్శకులు ఎవ్వరినీ కూడా అనుమతించవద్దని పదేపదే విశ్రాంతికి భంగం కలిగించుకోవద్దని కూడా సూచించారు. సైఫ్ డిశ్చార్జి సందర్భంగా లీలావతి ఆసుపత్రి, సైఫ్ నివాసం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటుచేసారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే బంగ్లాదేశీయుడిని అరెస్టుచేసారు. భారత్‌లోకి రాగానే ఆతని పేరును బిజోయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. బెంగాల్‌లో మరొకరి ఆధార్‌సాయంతో సిమ్‌కార్డుకొనుగోలుచేసి వినియోగించినట్లు తెలుస్తోంది. నిందితుడిని సైఫ్ నివాసం బాంద్రా నివాసానికి తీసుకుని వచ్చి సీన్‌రిక్రియేట్‌చేసారు.

# పంచాయతీ పోరుకు తుది ఓటర్ల జాబితా!



**శ్రీనగర్, జనవరి 21:** జమ్ముకాశ్మీర్ ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సవరించి తుదిజాబితాను ప్రకటించడంతో మొత్తం 70 లక్షల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు తేలింది. వీరంతా కూడా కేంద్రపాలితప్రాంత పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈనెల ఒకటవ తేదీనే తుదివిడత జాబితాను ప్రకటించేందుకువీలుగా సవరణలను ఆమోదిం చింది. రివిజన్‌ను గత ఏడాది నవంబరు 11వ తేదీ నుంచే ప్రారంభించారు. మ ఒత్తం 3,41,072 మంది కొతనత ఓటర్లు వచ్చారు. వీటిలో 1,10,768మంది ఓటర్లను తొలగిం చారు. కొందరు మరణించడం లేదా వేరొకచోటికి బదలీకావడం వంటివి జరిగాయి. వీటితోపాటు 10,726మంది ఓటర్లు సవరణలుచేసుకోగా 31,180 మంది ఓటర్లు ఇతర పంచాయతీ హల్కాస్, వార్డులకు తరలిపోయినట్లు గుర్తించారు. తుదివిడతగా జాబితా మొత్తం 7000670 మంది ఉన్నట్లు తేలింది. వీరిలో 35,66,475మంది పురుషులు, 34,34,048 మంది మహిళలు ఉంటే 147 మందిట్రాన్స్ జెండర్లు కూడా ఉన్నారు. జనవరి ఒకటవ తేదీనాటికి 18 ఏళ్లునిండినవారికి తుది విడత ఓటర్లజాబితాలో చేర్చారు. 2023 అక్టోబరు నవంబరునెలల్లో జరగాల్సి న ఎన్నికలు వాయిదాపడుతూ వచ్చాయి. ఒబిసి రిజర్వేషన్లపరంగా తలెత్తిన వివాదంతో వాయిదాపడ్డాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు కూడా అదేవిధంగా ఉన్నాయి. 2023 అక్టోబరునవంబరునెలల్లోనే మున్సిపాలిటీల కాలపరిమితి ముగిసింది. పంచాయతీలు ఐదేళ్ల కాలపరిమితి 2024 జనవరితో ముగిసింది. ఇక బిడిసిలు కూడా ఐదేళ్ల కాలపరిమితి ముగియడంతో వాటికి సైతం ఎన్నికలు జరగలేదు. జస్టిస్ జనక్‌రాజ్ కోత్వాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీలో రిటైర్డ్ ఐఎఎస్ రాజ్‌కుమార్ భగత్, ఎస్‌కౌస్త్ మాజీ ప్రొఫెసర్ మొహిందర్‌సింగ్ భద్వాల్‌లు పనిచేస్తున్నారు. ఈ కమిషన్ నివేదిక ఆధారంగానే ఇపుడు ఎన్నికల రిజర్వేషన్లు కూడా పూర్తిచేస్తామని ఎన్నికల అధికారులు చెపుతున్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం లక్ష్యాన్ని చేరుకుంటాం

## - ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,జనవరి 21,ప్రభాతవార్త :** అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఓ సంస్థకు సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని,రాష్ట్రంలో ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రోత్సహించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నివేదిక సమర్పించనున్నట్లు 20సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు.ఆయన నేతృత్వంలో ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ ఆధార్టి చైర్మన్ శేవల దత్తు,అత్తలూరి ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఓ వ్యవస్థాపకులు నూతలపాటి సురేంద్ర,ఆర్గానిక్ ఫార్మింగ్ నిపుణులు శరత్‌కుమార్‌రెడ్డి పెద్దకూరపాడు నియోజకవర్గం అత్తలూరులోని అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్ ఎఫ్‌పిఓ సంస్థ సంబంధించిన కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని సచివాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి చుట్టు 75లక్షల మొక్కలు పెంపకం కోసం రైతుల భాగస్వామ్యం చేసేందుకే కార్యచరణ చేయనున్నామని,అత్తలూరు ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఆర్గానిక్ ఫార్మింగ్ పై రైతులను ప్రోత్సహించే విధంగా కార్యాచరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నత విద్యావంతులు పీఎం సూర్యాఘర్ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని పిఎం సూర్యఘర్ ద్వారా విద్యుత్ చార్జీలు గతంలోరూ.1500-2000 ఉంటే ఇప్పుడు సూర్యాఘర్ వినియోగం ద్వారా రూ.300-400చార్జీలు పరిమితం అయ్యాయని అక్కడి యువత తెలిపారని పేర్కొన్నారు. విజయనగరం జిల్లాలో త్వరలోనే అక్కడి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వ్యవసాయాధికారులు సమక్షంలో పైలెట్ ప్రాజెక్టుగా ఆర్గానిక్ ఫార్మింగ్‌కి సంబంధించినటువంటి కార్యాచరణకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు.రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయ పంటలు పండించేందుకు ప్రోత్సాహం దిశగా రైతులకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ ఆధార్టి చైరమ్‌న్ శేవల దత్తు తెలిపారు.అత్తలూరులో సేంద్రీయ పంటలు పండించి వాటి ద్వారా పచ్చళ్ళు,కారం నూనె మొదలగు వాటిని అక్కడి రైతుల ఉత్పత్తి చేస్తున్నారని 200పైచిలుకు ఆవులతోగోశాల్లో పాల ఉత్పత్తి చేస్తున్నారని బాగా డిమాండ్ ఉండడంతోఅక్కడ సగటు మూడు లీటర్ల అవసరం ఉంటే 1లీటర్‌మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని తద్వారా నాణ్యమైన ఉత్పత్తులకు ఉన్న డిమాండ్ అందరూ గమనించాలన్నారు.రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సిఎం ఆలోచనను నిజం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రతి పంటను ప్రకృతి వ్యవసాయంవైపు మల్లిస్తామని 100శాతం ఆర్గానిక్ ధృవీకరణ పంటల ఉత్పత్తి దిశగా సేంద్రీయ ఉత్పత్తులపై సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు తద్వారా ప్రకృతి వ్యవసాయం ద్వారా గ్లోబల్ వార్మింగ్ అరికట్టవచ్చని తెలిపారు.

# గందరగోళంలో సామాన్యభక్తులు!




## - ఆఫ్‌లైన్‌లో ఎస్‌ఎస్‌డి టోకెన్లు నిలుపుదలతో అయోమయం

## - ఇప్పటికే సాధారణ సర్వదర్శనంలో భారీగా భక్తులు

**తిరుమల,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం, వడ్డీకాసులవేంకటేశ్వర స్వామి దర్శనంకోసం దేశంనలుమూలల నుండి వస్తున్న సామాన్యభక్తులకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసే ఉచిత సర్వదర్శన టోకెన్లు టిటిడి నిలుపుదలచేసింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఉన్నఫళంగా మంగళవారం ఉదయం ఈ టోకెన్లు జారీచేయాల్సి ఉన్నా అన్ని కౌంటర్లలో తాత్కాలికంగా నిలుపుదలచేశారు. దీంతో దర్శనం టోకెన్లకోసం తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులు బారులుతీరి నిలబడ్డారు. అయితే టోకెన్లు ఎందుకు రద్దుచేశారు, జారీ చేయక పోవడానికి కారణాలను మాత్రం టిటిడి అధికారులు వెల్లడించలేదు.పైగా సామాన్యభక్తులు తక్కువ సంఖ్యలోనే దర్శన టోకెన్లకోసం నిరీక్షించడం కనిపించింది. ఈనెల 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలకు సంబంధించి రోజువారీగా 43వేలవరకు ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లను టిటిడి జారీచేయడం, అందుకున్న భక్తులు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న విషయం విదితమే. కాగా సోమవారం వేకువజామున నుండి సాధారణ సర్వదర్శనంలో భక్తులను తిరుమలలోని వైకుంఠమ్-2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించడంతో పూర్తిగా 32కంపార్టుమెంట్లు నిండిపోయాయి. ఉన్న భక్తులకు వరుసక్రమంలో కంపార్టుమెంట్ల నుండి భక్తులను దర్శనానికి వదిలిపెట్టారు. ఇలా సోమవారం అర్ధరాత్రి వరకు 83,806మంది భక్తులకు మహాలఘులోనే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. ఎటువంటి టోకెన్లు లేకుండా, విఐపి బ్రేక్ సిఫార్సు దర్శనాలు రద్దుచేయడంతో సామాన్యభక్తులకే ప్రాధాన్యతనివ్వడంతో 83వేలమందికి దర్శనం చేయించే వెసలుబాటు కలిగింది. దీన్ని ప్రాతిపదికంగా తీసుకున్న టిటిడి తిరుమలలో భక్తుల రద్దీని మరింతగా క్రమబద్ధీకరించేలా మంగళవారం తాత్కాలికంగా ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయమై సంబంధిత ఐటి విభాగం అధికారులను, ఆలయ వర్గాలను కలసి అడిగినా సమాధానం మాత్రం రాలేదు. అధికారుల ఆదేశాలతో టోకెన్లజారీని నిలుపుదలచేశామని మాత్రం చెప్పారు. ఇదిలా ఉండగా పదిరోజుల వైకుంఠద్వారదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి తొలిరోజు తిరుపతిలో తొక్కిసలాట జరగడం, ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్షతగాత్రులైన భక్తుల నుండి తీసుకున్న అభిప్రాయంతో సాధారణ సర్వదర్శనంలో నేరుగా వైకుంఠమ్ 2లోకి అనుమతించి రద్దీ లేకుంటే నాలుగుగంటల్లో దేవుని దర్శనమ్ చేయించనున్నారనేది ప్రధానమైన సమాచారం.

రద్దీపెరిగితే కంపార్టుమెంట్లలోనికి అనుమతించి తిరిగి యాక్సిస్ కార్డులు ప్రవేశపెట్టి ఆ సమయానికి భక్తులు చేరుకుంటే క్యూలైన్లలోనుండి ఆలయంలోనికి అనుమతించేలా కూడా యోచనచేస్తున్నారు.

మొత్తంమీద తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో సాధారణరోజుల్లో 20వేల టోకెన్లు, వారాంతం శని,ఆదివారాల్లో 25వేల టోకెన్లు జారీచేసే విధానంలో కొంతమార్పు తీసుకురానున్నారనేది తెలుస్తోంది.

# తిరుపతి బిజెపి అధ్యక్షుడుగా న్యాయవాది శ్రీనివాస్



**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లా బిజెపి నూతన అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది, ఆ పార్టీ అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం ఉదయం తిరుపతిలో జరిగిన బిజెపి తిరుపతి జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కలసి సామంచి నాయకత్వాన్ని బలపరిచారు. పైగా పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడమేగాక పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆయన తనవంతుగా కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయనకు తిరుపతి జిల్లాలో సామాజిక వర్గం పూర్తిమద్దతుగా వుంది. బిజెపిలోని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు అండగా నిలబడుతున్నారు. తనపై ఉంచిన బాధ్యతను ,నమ్మకాన్ని పూర్తిస్థాయిలో కాపాడుతానని, ప్రజలతో కలసి పనిచేయడమే తనముందున్న కర్తవ్యమని సామంచి శ్రీనివాస్ అన్నారు. ఇదివరకు తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా కొనసాగిన శ్రీకాళహస్తిప్రాంతవాసి చంద్రప్ప పార్టీలో నామమాత్రంగానే మిగిలిపోయారనే నైరాశ్యం ఉంది.

# మధుమూర్తిని మాయచేసేందుకు దందాకు తెరలేపిన బిఎడ్ కళాశాలల యాజమాన్యాలు

## - కూటమి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవాలి

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆయన నిజాయితీ, నిబద్ధత, పట్టుదలగా పని చేసే అధికారి. నీతి నిజాయితీలకు నిలువుటద్దంలాగా ఆయన గురించి తెలిసిన వాళ్ళు ఘనంగా చెప్పుకుంటూ ఉంటారు. రాజకీయ నాయకుల మౌఖిక ఆదేశాల కంటే ప్రభుత్వ నిబంధనలు ఆయనకు మార్గదర్శకం. తనకు ఏ బాధ్యత అప్పగించినా ఆ పనిలో నిమగ్నమై నిబంధనల ప్రకారం నడుచుకుంటూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వం సూచించిన విధంగా పనులు వేగవంతంగా జరిగేందుకు కృషి చేయడమే ఆయనకు తెలిసిన విద్య. గడిచిన పదేళ్ల కాలంలో అప్పట్లో పని చేసిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం పెత్తందారులు పనితీరు కారణంగా ప్రభుత్వ ప్రతిష్ఠతకు మచ్చ తెచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలిని గాడిలో పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ తదితరులు ఏరికోరి తెచ్చుకున్న ఉన్నత విద్యావంతులు నీతివంతమైన పాలనను అందించడంతో పాటు నిర్దేశించిన పనులను సమర్థవంతంగా పూర్తి చేయడంలో ఘనపాటిగా పేరు గాంచిన ప్రస్తుత మధుమూర్తిని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి అయినప్పటికి ఆయన విధి నిర్వహణలో భాగంగా ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వరి నందు ఐఐటీ నందు ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మూడేళ్ల పాటు ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా పని చేసేందుకు డిప్యూటేషన్‌పై రావడం జరిగింది. ఇంత వరకు భాగానే ఉంది. ఎలాంటి అధికారి ఉన్నత విద్యామండలికి చైర్మన్‌గా వచ్చిన సదరు అధికారిణి మనసు చేతను, మాయ చేతను అవేమి పనిచేయకపోతే పనిచేతనో లోబపర్చుకుని తాము చేయాలనుకున్న పనులన్ని ఉన్నత విద్యామండలి కేంద్రంగా ఎడ్యుకేషన్ మాఫియాను నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు రాడ్ తేలి ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 2014- 2019 సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికి అప్పటి రాష్ట్ర విద్యాశాఖలో పలువురు పెద్దలు ఏపీ ఉన్నత విద్య మండలి అధికారులను మాయచేసిన బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి బీఎడ్ అడ్మిషన్ల నిబంధనలకు నీళ్లు వదిలి తమకు నచ్చినట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఆ తరువాత 2019-2024 కాలంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యామండలిని బీఎడ్ కళాశాలల యాజమాన్యాలు శాసించాయి. అక్కడ పని చేస్తున్న అధికారులను గుప్పిట్లో పెట్టుకుని ఎన్ని రకాల దందాలు చేయాలో అన్ని విధాలుగా చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మారిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలికి చెందిన కొన్ని ఫైళ్ళను కృష్ణానది కరకట్ట వద్ద తగలబెట్టారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో సగానికి పైగా బీఎడ్ కళాశాలలకు చెందిన ఫైల్స్ ఉన్నాయన్నది అప్పట్లో పలు ఆరోపణలు వచ్చాయి.

# దుర్గమ్మకు హుండీలో రూ.3కోట్ల కానుకలు



ముఖ్యమంత్రి కార్యదర్శి ఎవి రాజమౌళికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 21, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించగా రు.3,22,45,920ల నగదు, బంగారం 618 గ్రాములు, వెండి 6కెజిల 28 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ డాలర్లు 773 , ఆస్ట్రేలియా డాలర్లు 125 డాలర్లు, సౌదీ రియాల్స్ 30, యూరోలు 5, యుఎఇ దిర్హమ్స్ 35, కెనడా డాలర్లు 205, సింగపూరు డాలర్లు 14, మలేషియా రింగెట్లు 93, థాయిలండ్ 120 భాట్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, న్యూజిలాండ్ 10 డాలర్లు, హాంకాంగ్ 10 డాలర్లు, ఖతర్ 50 రియాల్‌లు, ఒమన్‌లు 400 బైసా, కువైట్ 0.5దినార్లు లెక్కించినట్లు ఇఓ కె రామచంద్ర మోహన్ తెలిపారు . ఇఓ, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో అమ్మవారి సేవాదారులు, ఏఇఓలు, ఎండోమెంట్ అధికారులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ పాల్గొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ హుండీల ద్వారా డిసెంబర్ 31 నుండి జనవరి 20 వరకు రు.1,13,084లు లభించాయని ఇఓ తెలిపారు. దుర్గమ్మను మంగళవారం సిఎం కార్యదర్శి ఏవి రాజమౌళి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి జ్ఞాపిక, ప్రసాదం, శేషవస్త్రంలను ఇఓ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు .

# శివరాత్రి సాంస్కృతిక కళావేదిక రూపకల్పన

**శ్రీకాళహస్తి,జనవరి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబులు యుద్ధప్రాతిపదికపై చక చకా సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో రాజగోపురం పక్కనే ఏర్పాటు చేయనున్న ధూర్జటి కళాప్రాంగణం వేదిక రూపకల్పనకు సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది ఇక్కడ వేదిక స్క్రీన్‌ను రూ.7లక్షలతో రూపకల్పన చేసారు.ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా రూపొందించుటకు పనులు అప్పగించారు. పానగల్‌లోని హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రతాప్ అనే యువకుడు కళావేదికను రూపకల్పన చేసారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు.గతంలో సన్నిధివీధిలోని ప్రస్తుత కార్‌పార్కింగ్ వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసే వారు.కానీ భక్తులకు అందుబాటులో స్థానికులు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించేందుకు వీలుగా కళావేదిక వెనుక సీన్‌ను రూపొందించారు.

# మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతికి భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో** .తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరిటాల రవి మరణించి 20 ఏళ్ల గడిచిన నేపథ్యంలో, ఈ సారి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతపురం జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భారీగా పరిటాల అభిమానులు, టిడిపి కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవీంద్ర సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఘాట్ వద్ద అలంకరణలు జరుగుతున్నాయి. మరోవైపు వేలాది మందికి జరిగే అన్నదానం సంబంధించి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# నివేదిక సిద్ధమైతే ఇంకొందరిపై చర్యలు

## - 8న బందోబస్తు - పోలీసులపై వేటు తప్పేలాలేదు!

**తిరుపతి,జనవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు ముగియడంతో...ఉచిత దర్శనాలకోసం సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసిన ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలో చోటుచేసుకున్న పరిణామాలపై నివేదికలు సిద్ధమవుతోంది. ముందస్తు ప్రణాళిక లేకుండా ఉన్నపళంగా భక్తులను క్యూలైన్లలో అనుమతించే విషయంలో ఆయా చోట్ల విధుల్లో ఉన్న కొందరు పోలీసు, టిటిడి అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందనేది ప్రాథమిక విచారణలోనే తేల్చారు. దీనిపై 9వతేదీ తిరుపతికి చేరుకున్న సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధినేత వైఎస్‌జగన్ కూడా తీవ్రస్థాయిలో విచారం వ్యక్తం చేసిన విషయం విదితమే.వేలసంఖ్యలో భక్తులు పలు చోట్ల టోకెన్ జారీచేసే కేంద్రాల వద్ద గుమికూడటం, ఒకటిరెండుచోట్ల కౌంటర్లకు దూరంగా ఖాళీస్థలాల్లో భక్తులను ఉంచడం జరిగింది. వీరందరినీ నియంత్రించి వరుసక్రమంలో పంపే విషయంలో పోలీసులు, టిటిడి సిబ్బంది అజాగ్రత్తగా వ్యవహరించడమే ప్రధాన కారణంగా తేల్చారు. దర్శన టోకెన్లు కొసం వచ్చి ఒకేసారి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పవడం సంచలనం కలిగించింది. 50మందివరకు క్షతగాత్రులవడం జరిగింది. బాధితులందరికీ టిటిడి నగదు పరిహారం చెల్లించినా ,పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగియడంతో టిటిడి చరిత్రలో ఇదివరకు జరగని అనూహ్య విషాదఘటనలతో దేశం మొత్తం కలతచెందింది. దేశం నలుమూలల నుండి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం, జిల్లా అధికారగణం విఫలమైందనేది భక్తుల్లో వినిపించిన నిరసనలు. ఈ కారణంగానే సొమ్మసిల్లి భక్తులు క్రిందపడిపోతే తొక్కిసలాట జరిగిందనేది కూడా భక్తుల్లోనే వినిపించిన వాదనలు. ఈ నేపథ్యంలో ఈనెల 8వతేదీ రాత్రి తిరుపతిలోని బైరాగిపట్టెడ రామానాయుడు పాఠశాల ప్రాంగణం, శ్రీనివాసం,విష్ణునివాసం ప్రాంగణాల్లో జరిగిన తప్పిదాలతో భారీ చెడ్డపేరును టిటిడి మూటగట్టుకునే పరిస్థితి వచ్చింది. ఈ ఘటనపై ఉన్నఫళంగా ఒక్కరోజులోనే టిటిడి జేఈఓ గౌతమి. సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడును ఆయా స్థానాల నుండి తప్పించారు. తిరుపతి క్రైమ్ డిఎస్పీ రమణకుమార్, టిటిడి గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డిలపై సస్పెన్షన్ వేటువేశారు. ఇంకా తాజాగా తిరుపతి టౌన్ డిఎస్పీ జె.వెంకటనారాయణ పనితీరు,ఒకింత పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ఒకింత కారణమని భావించినట్లు చెప్పారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియాపై అవగాహన కోసం విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్




తమన్ మ్యూజికల్‌నైట్ పోస్టరును ఆవిష్కరిస్తున్న నారా భువనేశ్వరి

**విజయవాడ.జనవరి21, ప్రభాత వార్తప్రతినిధి:** తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగించేందుకు ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మైదానంలో తమన్ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నటు ఎన్టీఆర్ ట్రస్టు అధినేత నారా భువనేశ్వరి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఒక సమావేశ ప్రాంగణంలో మీడియాతో తలసేమియాపై అవగాహనకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజికల్ నైట్‌కు టిక్కెట్లు ద్వారా ప్రజామద్దతును కోరుతున్నామన్నారు. షో ద్వారా వచ్చే నిధులన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులకు వినియోగిస్తామన్నారు.తమన్ మ్యూజికల్ నైట్ టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని భువనేశ్వరి తెలిపారు.అంతేకాకు హైదారాబాద్‌లో తలసేమియా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు భువనేశ్వరి తెలిపారు. త్వరలో ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేస్తామనిభువనేశ్వరి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరవుతారనిభువనేశ్వరి తెలిపారు.మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి పవన్ కల్యాణ్‌ను ఆహ్వానిస్తామన్నారు.ఇక విజయవాడలో తమన్ మ్యూజికల్ నైట్‌కు సంబంధించిన భారీ పోస్టర్ నారా భువనేశ్వరి ఆవిష్కరించారు.

# రైల్వే నిఘా విభాగం అధికారుల విస్తృత తనిఖీలు



**గుంతకల్లు రైల్వే,జనవరి 21,ప్రభాతవార్త** రాష్ట్ర నిఘా విభాగం,జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నిఘా విభాగం అధికారులు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు జంక్షన్ కేంద్రంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర నిఘా అధికారుల,అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే జంక్షన్, స్టేషన్‌లలో ముమ్మరంగా రైల్వే సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. గుంతకల్లు రైల్వేస్టేషన్/జంక్షన్‌లో అకస్మాత్తుగా సంభవించే ప్రమాదాలు,ఉగ్రవాదుల దాడులు,ఆస్తులకు సంబంధించిన నేరాలు,రైళ్లలో చోరీలు,అక్రమ మాదక ద్రవ్యాల సరఫరా,పండుగ వేళలో అధిక రద్దీ సమయంలో విదేశీయుల రాకపోకలపై కదలికలు,మహిళల అక్రమ రవాణా,రైల్వే యూనియన్,రాజకీయ పార్టీల ధర్నాలు,రాస్తారోకోలు జరిగిన పక్షంలో రైల్వే స్టేషన్‌లో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం వాటిల్లకుండ ఉండేందుకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి,ఎలాంటి సౌకర్యాలు అవసరం వంటి కీలకమైన వివరాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తనిఖీల్లో అనంతపురం జిల్లా ఇంటెలిజెన్స్ డిఎస్పి రాంబాబు,గుంతకల్లు ఆర్‌డిఓఎం బివియస్ బి శ్రీనివాస్,మున్సిపల్ కమీషనర్ సిఎంఎ నయీమ్, ఎఆర్ డిఎస్పి నీలకంఠేశ్వర్‌రెడ్డి, స్థానిక డిఎస్పి శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి,రైల్వే ఎస్‌సి అనిల్ కుమార్ సింగ్,సిఐలు మనోహర్,మస్తాన్, అజయ్‌కుమార్,వసంతకుమార్,వసంతరావు,వెంకట కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు నందగోపాల్,సత్యనారాయణ,స్టేషన్ మేనేజర్ మురారి,లాల్ మీనా,హరిక్రిష్ణ, సంబంధిత విభాగాలకు చెందిన సిబ్బంది నిఘా విభాగం అధికారులు రైల్వే ట్రాక్,రైల్వే స్టేషన్,ప్లాట్ ఫారాలు విస్తృతంగా తిరిగి తనిఖీలు నిర్వహించారు. అనంతరం అవసరమైన సదుపాయాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించి తగు సూచనలు చేశారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

# సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలి

## - మిట్టల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌ను కోరిన మంత్రిలోకేష్



**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ మిత్తల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ సర్కార్ ప్రతిపాదనలపై లక్ష్మీమిత్తల్ సానుకూలంగా స్పందించినట్లు లోకేశ్ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే ఆర్సెలర్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటిగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు దావోస్ పర్యటనలో భాగంగా మిత్తల్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీమిత్తల్,, సీఈఓ ఆదిత్య మిట్టల్ లో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశమైంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలపై లక్ష్మీమిత్తల్ తో మంత్రి నారా లోకేశ్ చర్చించారు. భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఏపీలో సోలార్ సెల్ తయారు ప్లాంట్ ఏర్పాటును పరిశీలించాలని కోరారు. పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతమని చెప్పారు. ఎంటీపీఏ సామర్థం గల పోర్టు, వైజాగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ కొలువై ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని లోకేశ్ వారికి వివరించారు. బలమైన ప్రభుత్వం మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని చెప్పారు. భావనపాడుమూలపేట ప్రాంతం తయారీ, రవాణా, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు అవకాశాలు కలిగి ఉందని పేర్కొన్నారు. హెచ్‌పీసీఎల్-మిత్తల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ హెచ్‌ఎంఈఎల్ హెచ్ పీసీఎల్‌మిత్తల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.3,500 కోట్లతో 2 గిగా వాట్స్ సామర్థం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను భారత్ లో ఏర్పాటు చేయాలని భావిస్తుంది.

ఈ ప్లాంట్ ను ఏపీలో ఏర్పాటు చేయాలని లోకేశ్ లక్ష్మీమిత్తల్ ని కోరారు. తద్వారా 2,000ల మందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఆర్సెలర్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మీమిత్తల్ గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లా సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రీన్‌కో హైడ్రో పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిత్తల్ భారతదేశంలోని గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉందని తెలిపారు.

# సహజ వనరుల వినియోగంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి:మంత్రి కొల్లు రవీంద్ర




నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలో ప్రసంగిస్తున్న కొల్లు రవీంద్ర

**విజయవాడ,జనవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ రంగంలో కొత్త లక్ష్యాలతో ముందుకు సాగినపుడు మాత్రమే మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.భువనేశ్వర్‌లో నిర్వహించిన నేషనల్ మైనింగ్ మినిస్టర్స్ సమావేశంలోసస్టైనబుల్ మైనింగ్ ఫర్ వికసిత్ భారత్ మూడో సదస్సులో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఉన్న అపార అవకాశాలు, క్రిటికల్ మైనింగ్ ఆవశ్యకతను మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. దేశస్థాయిలో మైనింగ్ శాఖల సదస్సుల ద్వారా రాష్ట్రాలు తమ సూచనలను,, పాలసీలను, అవసరాలను, ఆకాంక్షలను పరస్పరం పంచుకోవడానిక అవకాశం కలుగుతుంది. ప్రధాన మంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు, యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకునే అవకాశం లభిస్తోంది.

డీఎంఎఫ్ ద్వారా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు సహా సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. భారతదేశం గత 75 సంవత్సరాల్లో స్టీల్, సిమెంట్, అల్యూమినియం వంటి అనేక ఉత్పత్తుల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇనుప ఖనిజం, బాక్సైట్, లైమ్ స్టోన్ లాంటి లాంటి కీలక మినరల్స్ ఎగుమతిలో తమదైన ముద్ర వేసుకున్నాం.

# అంబేడ్కర్ స్మృతివనం పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

## - మంత్రిడాక్టర్ బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ.జనవరి 21,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలోని అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం మంత్రి, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనం ను సందర్శించి, మిగిలిపోయిన నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.... నవ్యాంధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గత టిడిపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందుకనుగుణంగా అమరావతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు.

22-1P□g7exHMNWJQE.qxd:22-1P□g7exHMNWJQE.qxd 01/01/01 9:20 AM Page 1



# గేట్ల మరమ్మతుపై నిర్లక్ష్యంతో జూరాల నుంచి నీటి లీకేజి

## ఖాళీ అవుతున్న ప్రాజెక్టు

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. ప్రాజెక్టు పర్యవేక్షణ చేసే ఇంజనీర్ల నిర్లక్ష్యం కారణంగా నీరువృథా అవుతోన్నది. నక్రెస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయక పోవ డంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది. అందులో సుమారు మూడు టిఎంసిల సామర్థ్యంతో సిల్ట్ కూడా ఉంది.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అభినందనలు

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన డోనాల్డ్ ట్రంప్‌నకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అభినందనలు తెలిపారు. సహజంగా ప్రజలచేత ఎన్నికయిన వారెవరైనా అబినందించాల్సిందేనని అన్నారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య ప్రశాంతతకు దారి తీసినందుకు స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అలాగే పాలస్తీనా విధ్వంసానికి గురయిందని, ఆ దేశ పునరుద్ధరణకు కూడా సాయం చేయాల్సిన బాధ్యత అమెరికాపై ఉందన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

# హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** హైడ్రా ప్రధాన కార్యాలయంలో ఉన్నటు వంటి బుద్ధభవన్ పక్కనే ఏర్పాటు చేస్తున్న పోలీసు స్టేషన్ కార్యాలయ ఏర్పాట్లను మంగళవారం కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా పోలీసు స్టేషన్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పోలీసు స్టేషన్ తరహాలోనే లోపల గదులు, కేబిన్ల నిర్మాణాలు వుండాలని తెలిపారు. స్టేషన్ అధికారుల క్యాబిన్లతోపాటు ఫిర్యాదు దారులకు కల్పించాల్సిన వసతులపై సమీ క్షించారు. అలాగే హైడ్రా పోలీసు స్టేషన్ సైన్ బోర్డులు ప్రముఖంగా కనిపించేలా చూడాలని, పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల వాహనాల పార్కింగ్ సౌకర్యం వుండేలా చూడాలని అధికారులకు సూచించారు.

# నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదలీలు చేపట్టాలి

## రాష్ట్ర డిఎడ్, బిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నష్టం లేకుండా స్పౌజ్ బదిలీలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విద్యాశాఖ విడుదల చేసిన 834 మంది ఉపాధ్యాయ స్పౌజ్ జాబితాలో కొన్ని జిల్లాలకి ఎక్కువ మంది ఉపాధ్యాయులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి నిరుద్యోగులకు నష్టం జరగకుండా వచ్చే డీఎస్సీలో పోస్టులపై ప్రభావం చూపకుండా ఆయా జిల్లాల్లో పోస్టులు తగ్గకుండా చూడాలని ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, మహబూబ్ నగర్, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాలకు ఎక్కువ సంఖ్యలో స్పౌజ్ బదిలీలతో రావడం వల్ల రాబోయే డీఎస్సీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కాబట్టి క్లియర్ వెకెన్సీలపై ప్రభావం లేకుండా చూడాలని ప్రభుత్వానికి.. అలాగే విద్యాశాఖ అధికారులకు తెలంగాణ రాష్ట్ర డీఎడ్. బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి చేసింది. స్పౌజ్ బదలీల్లో భాగంగా ఉపాధ్యాయ దంపతులు దరఖాస్తు చేసుకున్న జిల్లాలకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం తాజాగా జీఓలు జారీచేసిన నేపథ్యంలో.. బదలీ కాబడిన ఉపాధ్యాయుల జాబితాను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవీ నరసింహారెడ్డి సోమవారం ఆయా డీఈఓలకు పంపారు. మొత్తం 834 మందిని బదిలీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జీవో 317 స్పౌజ్ బదిలీల్లో కొందరికి కాలేదని పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కొందరు ఉపాధ్యాయులు పాఠశాల విద్య డైరక్టర్‌ని సంప్రదించగా .. జాబితాలో మిస్ అయిన వారు వారి అప్పీల్‌ను వెంటనే తగిన ఆధారాలతో సంబంధిత డీఈవో కార్యాలయంలో సమర్పించాలని సూచించినట్లు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.



ధర్నాలో నినాదాలు చేస్తున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

# ఆదివాసీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## మాజీ ఎంపీ మిడియం బాబురావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 21, ప్రభాతవార్త:** ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపి మిడియం బాబురావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి బాబురావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఎస్టీ కోయ, గుత్తి కోయ వలస ఆదివాసీయులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వటంలేదని, వీరంతా పుట్టుకతో ఆదివాసీలు అయినప్పటికీ ఎటువంటి ప్రభుత్వ పథకాలు వీరికి అందటం లేదన్నారు. రైతు రుణమాఫీ ఆదివాసీలకు కూడా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై మద్దతు తెలిపారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు

## గ్రామ సభల్లోనే అర్హుల ఎంపిక

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వనున్నామని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని మంగళ వారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. మంగళవారం నుంచే గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగుతుండడంతో అక్కడికి వెళ్లి రేషన్ కార్డులు రానివారు, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయను న్నారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో అప్లికేషన్‌లు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని... గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న రూ. 10 వేలను రూ. 12 వేలకు పెంచడం జరిగింద న్నారు. అలాగే దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుకున్నామన్నారు. రైతులకు రూ. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలతోపాటు ఈనెలలోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు.



తనిఖీలు చేస్తున్న అధికారులు

# కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

## పేరుకే ఆస్పత్రి.. లోపల జరిగేదంతా దందా

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్స్), జనవరి 21, ప్రభాతవార్త:** ఎలాంటి ప్రభుత్వ అను మతులు లేకుండా కిడ్నీ మార్పిడి జరుగుతోందన్న సమాచారంతో ఎల్‌బినగర్ ఎసిపి కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎం హెచ్ఎ గీత, సరూర్‌నగర్ పీ హెచ్‌సీ వైద్యురాలు అర్చన, జిహెచ్ఎంసి అధికారులు, సరూర్‌నగర్ పోలీసులతోపాటు సిబ్బంది సంఘటనా హాస్పిటల్‌కు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అమాయకుల్ని ఆసరాగా చేసుకొని సరూర్‌నగర్ లోని అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ దందా కొనసాగిస్తు న్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమ్మా యిలకు డబ్బులు ఆశచూపి పక్క రాష్ట్రానికి సంబంధించిన డాక్టర్లు తీసుకొచ్చి ఇక్కడ ఉన్న హాస్పిటల్ వాళ్లతో కుమ్మక్కయి కిడ్నీలను విక్రయించి డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడడంతో మెడికల్ ఆఫీసర్ హాస్పిటల్ వద్దకు చేరుకుని పోలీసుల సహకారంతో విచారణ చేపట్టారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నలుగురు రోగులను అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే వైద్యులు చికిత్స మధ్యలోనే వదిలి పెట్టారు. ఈ హాస్పిటల్‌లోని వైద్యులు, సిబ్బంది అంతా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారని అధికారులు తెలిపారు. భవనాన్ని సీజ్ చేశారు.

# మహిళా రైతులకు ప్రోత్సాహకం

## వెదురు సాగుతో ఆదాయం పెంపు

## తొలి విడతలో ఆరు జిల్లాల్లో విస్తరణ

## రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా మహిళా రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను రాష్ట్రంలో వెదురు సాగు చేపట్టాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వెలువడే కాలుష్యం నియంత్రణకు వెదురు కలపను తప్పనిసరిగా వాడాలని ఇంధన నూతన విధానంలో రాష్ట్రాలకు కేంద్రం స్పష్టం చేసింది. ఇందుకు బొగ్గుకు బదులుగా వెదురును వాడాలని సూచించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం వెదురు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు చెట్టుకు 120 రూపాయల వరకూ రాయితీ అందిస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వెదురు సాగు పెంపునకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణలో లక్షలాది ఎకరాల సాగు భూమి ఉంది. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో వరి, మిర్చి, మొక్కజొన్న, వంటి ఆహార పంటలు సాగు చేస్తుంటారు. ఇక నీరు తక్కువగా ఉండే మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటలు వేస్తుంటారు.
అయితే ఎక్కువగా రైతులు సంప్రదాయ పంటల వైపే మొగ్గుతుంటారు. అటువంటి సందర్భాల్లో లాభాలు పెద్దగా ఉండవు. ఈ నేపథ్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్రంలో వెదురు సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకుంది. జాతీయ వెదురు మిషన్ పథకం కింద రైతులకు రాయితీ ఇవ్వడంతో పాటుగా, గిరిజన ప్రాంతాల్లో మహిళా రైతులు వెదురు సాగును చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 2 లక్షల ఎకరాల్లో వెదురు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సుమారు 2,200 ఎకరాల్లో వెదురు పంటను సాగు చేస్తున్నారు. దీన్ని మరింత విస్తరింప చేసి, తద్వారా మహిళా రైతులకు ఆదాయాన్ని సమకూర్చేందుకు వెదురు సాగుపై అవగాహన కల్పించటంతో పాటుగా, సాగువైపు మళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మహిళా సాధికారతలో భాగంగా తెలంగాణలోని స్వయంసహాయక సంఘాల ద్వారా 32 జిల్లాల్లో వెదురు సాగు చేపట్టేలా వారిని ప్రోత్సహించనున్నారు. వెదురు సాగుకు అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిసింది.
నర్సరీల్లో మొక్కల్ని పెంచి వాటిని రైతులకు పంపిణీ చేయనున్నారు. తొలి విడతలో కొత్తగూడెం, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో మహిళా రైతులను ఎంపిక చేసి ఇటీవల పంట సాగుపై హైదరాబాద్‌లో శిక్షణ కూడా ఇప్పించారు. వీరికి త్వరలో మొక్కలు పంపిణీ చేయనున్నారు.

# నుమాయిష్‌ను నగరం బయట నిర్వహించండి

## సిఎం రేవంత్‌రెడ్డికి

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా నిర్వహించే నుమాయిష్‌పై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగరం మధ్యలో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం వల్ల ఎగ్జిబిషన్‌కు వచ్చే వేలాది మంది ప్రజలతో భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతుందని తెలిపారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. గతంలో నుమాయిష్‌లో అగ్నిప్రమా దాలు జరిగిన సంఘటనలను కూడా రాజాసింగ్ గుర్తుచేశారు. ఇరుకు ప్రదేశం కావడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. అందుకే నుమాయిష్‌ను నగరం అవతలకు మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సిటీ బయట 100-200 ఎకరాల్లో ఈ నుమాయిష్‌ను నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. నుమాయిష్‌కు వచ్చేవారి నుంచి పార్కింగ్ పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని రాజాసింగ్ అన్నారు. కారు పార్కింగ్‌కు రూ.150 వసూలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు. నుమాయిష్ పార్కింగ్ లాట్ కేటాయింపుల్లోనూ పెద్ద కుంభకోణం ఉందని రాజాసింగ్ ఆరోపించారు. ఈ పార్కింగ్ ఛార్జీల ఖరారుకు టెండర్ పిలిచారా అని ప్రశ్నించారు. ఛార్జీలపై జిల్లా కలెక్టర్ తమను సంప్రదించలేదని స్పష్టం చేశారు. నుమాయిష్ ఎగ్జిబిషన్ కోసం వచ్చే వారి కోసం నిర్వాహకులే ఉచితంగా పార్కింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినా ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ ఫీజులు వసూలేంటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలంలో ఫ్రీ పార్కింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# ముమ్మాటికీ ఇది ప్రజావ్యతిరేక పాలన

## మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** ప్రజాపాలన కాదు, మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలె అని అడిగారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణం అని పేర్కొన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎంఎల్ఎలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా..? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా..? అని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారింది**

కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని, సమాధానం చెప్పలేని పరిస్థితి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా..రుణమాఫీ చేయడం దగా..పంట బోనస్ ఇవ్వడం దగా..రైతు భరోసా అమలు దగా..రేషన్ కార్డుల జారీ దగా..ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని మండిపడ్డారు.

# ఉగ్రదాడిలో జవాను మృతి

## - నేడు స్వగ్రామం ఎగువ రాగిమానుపెంటకి మృతదేహం

## - అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**బంగారుపాళ్యం, జనవరి 21 ప్రభాతవార్త:** ఉగ్రవాదులను ధైర్యంగా ఎదుర్కొని దేశ రక్షణ కోసం ఈ యువ సైనికుడు ప్రాణాలు అర్పించాడు. భారతమాత ముద్దుబిడ్డగా పలువురి మన్ననలు పొంది వీర మరణం పొందాడు. చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలంలోని ఎగువ రాగిమానుపెంటకు చెందిన సైనికుడు కార్తీక్ ఉగ్రదాడిలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నార్త్ జమ్ము కాశ్మీర్‌లో ఆదివారం ఉగ్రవాదులకు భద్రతా దళాలకు మధ్య దాడులు జరిగాయి. ఈ దాడుల్లో సైనికుడు కార్తీక్‌కు బుల్లెట్ గాయాలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆర్మీ అధికారులు చికిత్స నిమిత్తం కార్తీక్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతున్న కార్తీక్ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు తుది శ్వాస విడిచాడు. ఈ విషయంను ఎగువ రాగిమానుపెంటలో వున్న కార్తీక్ తల్లిదండ్రులకు ఆర్మీ అధికారులు ఫోను ద్వారా సమాచారం అందించారు. ఎగువ రాగిమానుపెంట గ్రామంకు చెందిన దేవరాజులు, సెల్వీలకు కార్తీక్ చిన్న కుమారుడు కాగా రాజేష్ పెద్ద కుమారుడు వున్నాడు. కార్తీక్‌కు ప్రాథమిక విద్యను ఎగువ రాగిమానుపెంట ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేసి టెన్త్ క్లాస్ వరకు ఆ పాఠశాలలోనే చదివాడు.

# జాతీయ రహదారుల విస్తరణకు వేగవంతంగా భూసేకరణ పూర్తి చేయండి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ జనవరి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, వాటిపై బైపాస్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు సంయుక్త కలక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ అటవీ అనుమతుల మంజూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ అటవీ, టిఆర్అండ్బి, జాతీయ రహదారుల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు జెసీలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతీయ రహదార్లు వంటి ప్రాధాన్య రహదార్ల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలక్టర్లు, జెసిలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీగా కలక్టర్లు జెసీలతో సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనలు ప్రకారం రైతులకు నష్ట పరిహారాన్ని అందించి సకాలంలో భూసేకణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు.

# విజయవాడలో 24 నుంచి 27 దాకా 68 వ అండర్ 14 బాల బాలికల స్కూల్ గేమ్స్ జాతీయ సెపక్ తక్ర పోటీలు

**విజయవాడ,జనవరి 21.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఎన్ టి ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంయుక్తం గా ఈ నెల 24 నుంచి 27 వ తేదీ వరకు నగరం లో నిర్వహిస్తున్న 68 వ అండర్ 14 బాల బాలికల స్కూల్ గేమ్స్ జాతీయ సెపక్ తక్ర పోటీలు విజయ వంతం గా నిర్వ హించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహారావు కోరారు.పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాతీయ సెపక్ తక్ర పోటీల నిర్వహణ కమిటీల సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ పోటీలు స్థానిక పటమట జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో జరుగుతాయని ,పోటీల్లో పాల్గొనే బాలబాలికల తో తల్లి తండ్రులు లాగా మెలగాలని,వాళ్ళకి కుటుంబ వాతావరణం కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి.భానుమూర్తి రాజు మాట్లాడుతూ ఈ జాతీయపోటీల్లో 15 రాష్ట్రాల బాల బాలికల జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు.అన్ని రాష్ట్రాల జట్టుకు స్థానిక హోటల్ లలో ఉచిత బస ఏర్పాటు చేస్తున్నామని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి రక్షణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైల్వే స్టేషన్,బస్ స్టాండ్ లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోటీలు జిల్లా కలెక్టర్ లక్ష్మి షా, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని,లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్ని ఏర్పాట్లు పరిశీలిస్తున్నారని తెలిపారు.జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ పోటీలకు 4 కోర్టులను ఏర్పాటు చేస్తున్నామని,అందులో రెండు ఫ్లడ్ లైట్ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు .పోటీలు లీగ్ కమ్ నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతాయని,ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ సమావేశం లో రాష్ట్ర స్కూల్ గేమ్స్ సంయుక్త కార్యదర్శి కె.వి.రాధా కృష్ణ, ఎ.పి.రాజు , పోటీల కార్య నిర్వహణ కార్యదర్శి ఎస్.రమేష్ ,వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖలో రూ. 800 కోట్లకు పైగా క్రికెట్ బెట్టింగ్ బెట్టింగ్ లలో పెద్ద తలకాయలు ఉలిక్కిపడ్డ పోలీస్ యంత్రాంగం ఒక హెడ్ కానిస్టేబుల్ పై వేటు.. మరో ఏడుగురు అరెస్ట్ కుంభమేళాకు పారిపోయిన బుకీలు

**విశాఖపట్నం, జనవరి 21, ప్రభాతవార్త:** విశాఖలో క్రికెట్ బెట్టింగ్లు హద్దు మీరాయి. నగరంలో గడిచిన కొద్ది రోజులుగా 800 కోట్ల రూపాయలకు పైగా క్రికెట్ బెట్టింగ్ జరిగాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొంతమంది పోలీసుల తెరవెనుక సహకారంతో విచ్చలవిడిగా ఈ బెట్టింగుల వ్యవహారం నడిచిపోతోంది. కొద్ది రోజుల కిందట క్రికెట్ బ్యాటింగ్లో ఓడిపోయిన ఒకరి నుంచి బుకీలు 48 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. ఆ మొత్తం చెల్లించకపోతే అసభ్య వీడియోలు బహిర్గతం చేస్తామంటూ వేధించడంతో వారు నగర పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించారు. దీంతో బెట్టింగ్ బుక్ ఇలా డొంక కదిలింది. పోలీసులు రంగ ప్రవేశం చేయగా, దీని వెనక పెద్ద మాఫియా ఉన్నట్లు పోలీసులు గమనించారు. ఇందులో పారిశ్రామికవేత్తలు, ప్రముఖ రాజకీయ నాయకులు ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు యాక్షన్ లోకి దిగారు.

# సచివాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, భూభారతి చట్టంపై వర్క్‌షాప్

## హాజరైన సిఎస్ శాంతికుమారి, అధికారులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025పై మంగళవారం సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూభారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూభారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతోపాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంతమైన వ్యవసాయ భూపరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు.
యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభి వృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు.
ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సభ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

# 10 బంతుల్లోనే ఖేల్ ఖతం

## అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌లో.. సమోవా మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా సంచలనం



**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో సంచలనం నమోదైంది. దక్షిణాఫ్రికా జట్టు 10 అంటే 10 బంతుల్లోనే మ్యాచ్ ముగించేసింది. ఇన్నింగ్స్ బ్రేక్‌కు వెళ్లొచ్చేలోగా ఖేల్ ఖతమైంది. గ్రూప్ సిలో భాగంగా సమోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సమోవా 9.1 ఓవర్లలో 16 పరుగులకే కుప్పకూలింది. సమోవా ఇన్నింగ్స్‌లో ఏకంగా ఐదుగురు డకౌట్లు కాగా, నాలుగు ఒకట్లు (1), రెండు మూడులు (3 పరుగులు) నమోదయ్యాయి. ఎక్స్‌ట్రాల రూపంలో వచ్చిన 6 పరుగులే సమోవా తరఫున అత్యధిక స్కోర్గా ఉంది. సమోవా బ్యాటర్లు చేసిన పరుగుల కంటే సఫారీ బౌలర్లు తీసిన వికెట్లే అంకెల్లో టాప్‌గా ఉన్నాయి. ఎన్‌తబిసెంగ్ నిని 3 వికెట్లు, ఫేకొలింగ్, కేలా రేనెకె, శేషిని నాయుడు తలో 2 వికెట్లు తీశారు. అనంతరం దక్షిణాఫ్రికా ఓపెనర్లు ఇద్దరే పలువురు ప్రేక్షకులు బ్రేక్‌కు వెళ్లొచ్చే లోగా 10 బంతుల్లో 17 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించారు. ఓపెనర్లు సిమోన్ లారెన్స్ (6 పరుగులు, నాటౌట్), జెమ్మా బోతా (6 పరుగులు, నాటౌట్) 1.4 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించారు.

# స్వియాటెక్ జోరు..



ఢిల్లీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో పోలండ్ భామ ఇగా స్వియాటెక్ జోరు కొనసాగిస్తోంది. ప్రత్యర్థికి ఒక్క సెట్ కాదు కదా కనీసం ఒక్క గేమ్ కూడా గెలవనీయకుండా ఆడుతున్న ఆమె ప్రిక్వార్టర్స్‌లోనూ అదే దూకుడును ప్రదర్శించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో రెండో సీడ్ స్వియాటెక్ 6-0, 6-1తో జర్మనీకి చెందిన ఎవా లిస్‌ని మట్టి కరిపించింది. 59 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన ఈ పోలండ్ ప్లేయర్, వరుసగా నాలుగో మ్యాచ్‌లోనూ వరుస సెట్లలో ఇరుకున పెట్టి ప్రత్యర్థిని చిత్తు చేసి మ్యాచ్‌లను సొంతం చేసుకోవడం విశేషం. గత రెండు మ్యాచ్‌లలోనూ ఆమె రదుకాను, క్రమ్కోవాలపైనా 6-0 తేడాతో సెట్‌లను గెలుచుకున్న విషయం విదితమే. మరో మ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన ఆరో సీడ్ ఎలీనా రిబాకినా 3-6, 6-1, 3-6తో యూఎస్‌కు చెందిన మాడిసన్ చేతిలో ఓడింది. ఇక స్వితోలినా, నవర్రో క్వార్టర్స్ చేరారు. కాగా, పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ సిన్నర్ క్వార్టర్స్ చేరాడు. నాలుగో రౌండ్‌లో ఈ ఇటలీ కుర్రాడు 6-3, 3-6, 6-3, 6-2తో డెన్మార్క్‌కు చెందిన హోల్గర్ రూణెతో పోరాడి గెలిచాడు. సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో రెండో గేమ్ గెలిచినప్పటికీ రూణె ఆ జోరు కొనసాగించక చతికిలపడ్డాడు. 8వ సీడ్ అలెక్స్ డి మినార్, బెన్ షెల్టన్, లొరెంజో సొనెగో క్వార్టర్స్‌కు అర్హత సాధించారు.

# ఆసిస్‌దే మహిళల టి20 సిరీస్

## ఇంగ్లండ్‌పై 57 పరుగుల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** మహిళల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా తిరిగి సొంతం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఇంగ్లంతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆసిస్ 57 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో ఆసీస్ మరో రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉండగానే 8-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. టీ20లోనూ ఆసీస్ విజయం సాధించింది. తద్వారా ఒక్కో గెలుపునకు రెండు పాయింట్లు చొప్పున ఆస్ట్రేలియా ఖాతాలో 8 పాయింట్లు చేరాయి. ఈ సిరీస్‌లో ఇంకా రెండు టీ20లు, ఓ టెస్ట్ మ్యాచ్ మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ గెలిచినా ఇంగ్లండ్ కనీసం సిరీస్‌ను సమం కూడా చేసుకోలేదు. తదుపరి మ్యాచ్‌లన్నీ గెలిస్తే ఇంగ్లండ్ ఖాతాలో 6 పాయింట్లు మాత్రవే ఉంటాయి. ఇక తొలి టీ20 విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ బెత్ మూనీ (51 బంతుల్లో 75 పరుగులు, 11 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీతో సత్తా చాటింది. మరో ఓపెనర్ జార్జియా వాల్ (21), ఫోబ్ లిచ్ఫీల్డ్ (25), కెప్టెన్ తహిల మెక్గ్రాత్ (26) ఓ



మోస్తరు స్కోర్లు చేశారు. స్టార్ ప్లేయర్ ఎల్లిస్ పెర్రీ (7), అన్నాబెల్ సదర్ల్యాండ్ (3) తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరగా, గ్రేస్ హ్యారిస్ 8 బంతుల్లో 14, జార్జియా వేర్హమ్ 10 బంతుల్లో 11 (నాటౌట్) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్, లారెన్ బెల్ తలో 2 వికెట్లు పడగొట్టగా, ఫ్రేయా కెంప్, చార్లీ డీన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. 199 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్, ఆసీస్ బౌలర్లు మూకుమ్మడిగా దాడిచేయడంతో 16 ఓవర్లలో 141 పరు గులకే టపా కట్టేసింది.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో సోఫీ డంక్లీ (59) ఒక్కరే హాఫ్ సెంచరీతో రాణించగా, మిగతా వారంతాదారుణంగా విఫలమయ్యారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో ఏకంగా నలుగురు డకౌట్లయ్యారు. నాట్ సీవర్ బ్రంట్ (20),కెప్టెన్ హీథర్ నైట్ (18), ఆమీజోన్స్ (12), సోఫీఎక్లెస్టోన్ (13), ఫ్రేయా కెంప్ (11 నాటౌట్) రెండంకెల స్కోర్లు చేశారు. ఆసీస్ బౌలర్లలో జార్జియా వేర్హమ్ 3 వికెట్లు పడగొట్టగా, అలానా కింగ్ 2, మెగాన్ షట్, కిమ్ గార్త్, సదర్ల్యాండ్, తహిల మెక్‌గ్రాత్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఈ నెల 23న కాన్‌బెర్రాలో జరుగనుంది.



# ముగ్గురు స్టార్లు ఔట్

## ఇంగ్లండ్‌తో తొలి టి20 మ్యాచ్.. లిస్టులో షాకింగ్ ప్లేయర్

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు సిద్ధమైంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఈ నెల 22 నుంచి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో తొలి టీ20 ఐ ప్లేయింగ్ 11 నుంచి ముగ్గురు ఆటగాళ్లు తప్పుకోనున్నారు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఆడటం ఖాయం. అయితే, జట్టులో చోటు దక్కించుకోలేని కొందరు ఆటగాళ్లు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఆటగాళ్లు నిరాశను ఎదుర్కోవలసి ఉంటుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో కనిపించని ముగ్గురు ఆటగాళ్లలో రవి బిష్ణోయ్, ధృవ్ జురెల్, హర్షిత్ రాణా ఉన్నారు. ఇంగ్లండ్‌తో జరిగే తొలి టీ20 మ్యాచ్‌లో రవి బిష్ణోయ్ ఆడడం కూడా కష్టమే. అక్షర్ పటేల్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కాబట్టి, అతను ఆడటం ఖాయం. రెండో స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి చోటు దక్కవచ్చు. దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అతను చాలా బాగా బౌలింగ్ చేసి ఫామ్‌లో ఉండడమే ఇందుకు కారణం. ఇటువంటి పరిస్థితిలో, అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు కల్పించవచ్చు. రవి బిష్ణోయ్‌ను బెంచ్‌కే పరిమితం కావచ్చు. అలాగే టీ20 సిరీస్‌కి భారత జట్టులో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ కూడా ఎంపికయ్యాడు. అయితే, తొలి టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోవచ్చు.

సంజూ శాంసన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడటం ఖాయం. అతను వికెట్ కీపింగ్ బాధ్యతను కూడా నిర్వహించగలడు. భారత్‌లో రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు. అందుకే ధృవ్ జురెల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో అతను మొదటి టీ20 నుంచి తొలగించబడవచ్చు. ఇక ఇంగ్లండ్‌తో జరిగే ఈ సిరీస్‌కి భారత జట్టులో ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఎంపికయ్యాడు. అతను ఆడటం కష్టంగా ఉంది. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ కూడా జట్టులోకి ఎంపిక కావడమే ఇందుకు కారణం. ఈ ఆటగాళ్లు కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, హర్షిత్ రాణా ప్లేయింగ్ ఎలెవన్ నుంచి సిట్ అవుట్ చేయాల్సి ఉంటుంది. తొలి టీ20లో ఆడడం అతనికి కష్టమే. ఈ ముగ్గురూ బెంచ్‌కే పరిమితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# భారత్ రెండో విజయం

## మలేసియాపై 10 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఐసీసీ అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025లో భారత్ రెండో విజయం సాధించింది. మలేషియాతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మలేషియాను భారత బౌలర్లు 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూల్చారు. భారత స్పిన్నర్ వైష్ణవి శర్మ హ్యాట్రిక్ సహా 5 వికెట్లతో (4-1-5-5) చెలరేగింది. మరో స్పిన్నర్ ఆయుషి శుక్లా (3.3-1-8-3) 3 వికెట్లు తీసింది. వీజే జోషిత్ (2-1-5-1) 1 వికెట్ పడగొట్టింది. మలేసియా ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా రెండంకెల స్కోర్ చేయలేకపోయారు. ఎక్స్‌ట్రాల రూపంలో లభించిన 11 పరుగులే ఆ జట్టు తరఫున అత్యధికం. 4గురు బ్యాటర్లు డకౌట్ కాగా, ఇద్దరు 5 పరుగులు, ఇద్దరు 3 పరుగులు, ఒకరు 2 పరుగులు, ఇద్దరు ఒక్క పరుగు చేశారు. అనంతరం అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్ కేవలం 17 బంతుల్లోనే ఆట ముగించేసింది. ఓపెనర్లు గొంగడి త్రిష, జి కమలిని కళ్లు మూసి తెరిచేలోగా ఖేల్ ఖతం చేశారు. త్రిష పూనకాలు




వచ్చినట్లు ఊగిపోయి 12 బంతుల్లో 5 బౌండరీల సాయంతో 27 పరుగులు చేసింది. కమలిని 5 బంతుల్లో బౌండరీ సాయంతో 4 పరుగులు చేసింది.

ఈ గెలుపుతో భారత్ గ్రూప్ ఏలో తిరుగులేని రన్ రేట్‌తో (+9.148) పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. గ్రూప్ ఏలో భారత్ సహా శ్రీలంక (2 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో రెండో స్థానం), వెస్టిండీస్ (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో మూడో స్థానం), మలేషియా (2 మ్యాచ్‌ల్లో 2 పరాజయాలతో నాలుగో స్థానం) జట్లు ఉన్నాయి కాగా, భారత్ తమ తొలి గ్రూప్ మ్యాచ్‌లో వెస్టిండీస్ తిరుగులేని విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లోనూ భారత బౌలర్లు చెలరేగి వెస్టిండీస్‌ను 44 పరుగులకే కుప్పకూల్చారు. అనంతరం టీమిండియా వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. ప్రత్య ప్ర ర్థినిర్ధేశించిన 45 పరుగులలక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలనేఛేదించింది.గొంగడిత్రిష 4 పరుగులకేఔటైనా.. కమలిని (16 నాటౌట్), సనికా ఛల్కే (18 నాటౌట్) భారత్నుగెలుపు తీరాలు దాటించారు. అంతకుముందు భారత బౌలర్లు పరుణిక సిసోడియా (2.2073),ఆయూషి శుక్లా (4162), వీజేజోషిత్ (2052) విజృంభించడంతో వెస్టిం డీస్ 44 పరుగులకే ఆలౌటైంది.

# రూ.7 లక్షల కోట్లు హాంఫట్!

**ముంబై, జనవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడా దేశాలపై ట్రేడ్ టారిఫ్‌లు విధిస్తామని ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికి తోడు రిలయన్స్ ఇండస్ట్రీస్, జొమాటో వంటి బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ సైతం 23వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో సూచీలు కాస్త కోలుకున్నాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7 లక్షల కోట్ల మేర క్షీ ణించి రూ.424 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,261.72 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 75,641.87 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి పాయింట్ల 1235 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 320 పాయింట్ల నష్టంతో 23,024.65 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.58గా ఉంది. అల్ట్రా టెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఐటీసీ, హిందు స్థాన్ యూనిలీవర్ షేర్లు మిన హాయించబడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నా లజీస్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79 డాలర్లు ట్రేడవగా, బంగారం ఔన్సు 2732.20 డాలర్ల వద్ద కొనసాగింది. అమెరికా అధ్యక్షురాలు పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిగా గతంలో వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి. త్రైమాసిక ఫలితాలతో నిరాశ పరిచిన జొమాటో ఓ దశలో 11 శాతం మేర నష్టపోయింది. దీనికి తోడు అధిక వెయిటేజీ కలిగి స్టాక్స్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి షేర్లలో అమ్మకాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి.




# జొమాటో, స్విగ్గీ షేర్ల పతనం

**ముంబై, జనవరి 21:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు అయిన జొమాటో, స్విగ్గీ షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. ఫలితాల నేపథ్యంలో జొమాటో షేర్లు అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కోగా, దాని ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. దీంతో రెండు కంపెనీల షేర్లు మంగళవారం నష్టాల్లో ట్రేడయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి గానూ జొమాటో ఏకీకృత నికర లాభం రూ.59 కోట్లుగా పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే లాభం 57.2 శాతం నష్టపోయింది. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడంవల్ల సమీప కాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో కంపెనీ షేర్లు 11శాతం మేర కుంగాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా షేర్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమైంది. స్విగ్గీ షేర్లు కూడా ట్రేడింగ్ సెషన్‌లో 10 శాతానికిపైగా కుంగాయి. గత నాలుగు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ట్రేడయిన షేర్లు మంగళవారం భారీగా పతనమయ్యాయి. గతేడాది స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత ఒక్క రోజులోనే షేర్లు పెద్ద ఎత్తున పతనమయ్యాయి. జొమాటో త్రైమాసిక ఫలితాలు బలహీనంగా నమోదవడం కూడా స్విగ్గీషేర్లపై ప్రభావం చూపింది. దీంతో షేర్లు 8 వారాల కనిష్టమైన రూ.427కు చేరింది.

# ప్రపంచ బిలియనీర్ల సంపద రూ.1275 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 21:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల సంపద పెరుగుదల వేగంగా పెరుగుతూనేఉంది. గతయేడాదితో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. 1990నుంచి పేదల సంఖ్య మాత్రం తగ్గలేదు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై దృష్టిని ఆకర్షించే ఈ సమాచారం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తాజా నివేదికలో పేర్కొంది. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు సంపన్నులపై అధిక పన్నులు విధించాలని కూడా ఈ నివేదిక లో పేర్కొంది. నివేదిక శీర్షిక టేకర్స్, నాట్ మేకర్స్ ప్రపం చంలోని చాలా మంది సంపన్నులు కష్టపడి సంపాదించినది కాదని, గుత్తాధిపత్యం, క్రోనీ కనెక్షన్ల ద్వారా కోట్లాది రూపాయలను కూడబెట్టుకున్నారని సూచిస్తుంది. ఒక్క 2024న సంవత్సరంలోనే కుబేరుల సంపద 2లక్షల కోట్ల డాలర్లు పెరిగినట్లు పేర్కొంది. మొత్తంగా ప్రపంచంలోని కుబేరుల సంపద 15 లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు తెలిపింది. ఆసియా ఖండంలో బిలియనీర్ల సంపద 299 బిలియన్‌డాలర్లు అంటే రూ.25.42 లక్షల కోట్లకు చేరినట్లు టేకర్స్ నాట్ మేకర్స్‌రిపోర్టు వెల్లడించింది. వచ్చే దశాబ్ద కాలంలో కనీసం అయిదుగురు లక్షల కోట్లుగా అవతరించవచ్చని అంచనా వేసింది. 2024లో కొత్తగా 204 మంది బిలియనీర్లుగా మారారని, అందులో 41 మంది ఆసియా నుంచే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2023లో నార్త్ వరల్డ్‌కు సౌత్ వరల్డ్ నుంచి గంటకు 30 మిలియన్ డాలర్ల సంపద వెళ్లినట్లు తెలిపింది. 60శాతం మంది బిలియనీర్ల సంపద వారసత్వం, గుత్తాధిపత్యం ద్వారానే వచ్చినట్లు వెల్లడించింది.



20-39 యేళ్లలో వెయ్యి మందికిపైగా బిలియనీర్లు రూ.442 లక్షల కోట్ల సంపద తమ వారసులకు అందించవచ్చని తెలిపింది. ప్రపంచబ్యాంకు డేటానుఉటంకిస్తూ ఆక్స్‌ఫామ్, 1990 నుంచి రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న పేదల సంఖ్యలో గణనీయమైన మార్పు లేదని పేర్కొంది. 2023లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి గ్లోబల్‌నార్త్ దేశాలలో నివసిస్తున్న ప్రపంచంలోని అత్యంతసంపన్నులైన ఒకశాతంమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్వారా గ్లోబల్ సౌత్‌లోని పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి ప్రతి గంటకు రూ.255 కోట్లు తీసుకుంటున్నారని గుర్తుచేశారు.

# భారత్‌లో మొదటి సోలార్ 'ఇవి'

**పుణె, జనవరి 21:** పుణెకు చెందిన వైవ్ మొబిలిటీ భారతదేశపు మొట్టమొదటి సౌరశక్తితో నడిచే ఎలక్ట్రిక్ వాహనం వైవే ఈవాను భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించింది. రూ.3.25 లక్షల ధర కలిగిన వైవే ఈవా సోలార్ టెక్నాలజీతో ఇవి మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకు రానుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. వైవే ఈవా పైకప్పుపై సోలార్ ప్యానెల్స్ అమర్చారు. ఇది రోజుకు 10 కిలోమీటర్ల పరిధిని పెంచుతుంది. ఈ ఫీచర్ సాంప్రదాయ ఛార్జింగ్ అవసరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ వాహనం ప్రత్యేకమైన బ్యాటరీ రెంటల్ ప్లాన్‌ను అందిస్తుంది. ఇందుకోసం కిలోమీటరుకు రూ.2 సబ్‌స్క్రిప్షన్ ఖర్చు అవుతుంది. ఇది మూడే వేరియంట్లలో లభిస్తుంది. నోవా, స్టెల్లా, వెగా వేరియంట్లు ఉన్నాయి. ఎంచుకున్న బ్యాటరీ ప్యాక్‌ను బట్టి ధరలు రూ.3.25 లక్షల నుంచి రూ.5.99 లక్షల వరకు ఉంటాయి. వైవే ఈవా గరిష్టంగా గంటలకు 70 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. కేవలం 5 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 250 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని కంపెనీ వెల్లడించింది.



# వాణిజ్యం

# ట్రంప్ రాకతో చైనా స్టాక్ మార్కెట్ల ర్యాలీ

**చైనా, జనవరి 21:** ట్రంప్ తీసుకుంటున్న దూకుడు వాణిజ్య నిర్ణయాలు ఒకపక్క ప్రపం చ మార్కెట్లను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా భారతీయ స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. గీతదాటితే ఇండియాపై కూడా సుంకాల విషయంలో తగ్గేదే లే అని ట్రంప్ తేల్చి చెప్పటం వ్యాపార వర్గాలను, ఇన్వెస్టర్లను ఆందోళకు గురిచేస్తోంది. ఈ క్రమంలో భారతీయ బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలటంతో పాటు స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు కూడా భారీగా నష్టాలను చూస్తున్నాయి. బ్యాంకింగ్, ఐటీ రంగాలకు చెందిన లిస్టెడ్ కంపెనీలు రక్తపాతాన్ని చూస్తున్నాయి. కానీ.. మరో పక్క చైనాస్టాక్ మార్కెట్లు మాత్రం ట్రంప్ ప్రకటనలతో భారీగా దూసుకుపోతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మొదటి రోజు నుంచి సుంకాలను పెంచిన తరువాత, చైనీస్ ఆస్తుల్లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులు ఉపశమనం పొందారు. అయితే ప్రపంచ మార్కెట్లు మాత్రం భారీ ఒత్తిడికి లోనవటంతో ఇన్వెస్టర్లు అప్రమ త్తంగా ముందుకు సాగుతున్నారు. ఫిబ్రవరి 1, 2025 నాటికి మెక్సికో, కెనడాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తామని తొలిరోజే ట్రంప్ బెదిరించారు. ఈ క్రమంలో తన ప్రత్యర్థిక అయిన చైనాపై తక్షణం ఎలాంటి ప్రకటన చేయకపోవటంతో చైనా స్టాక్ మార్కెట్లు బుల్ జోరును కొనసాగిస్తున్నాయి. అలాగే చైనాపై అదనపు సుంకాల విషయంలో అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానం చెప్పకుండా దాటవేయటం చూస్తే ఇప్పట్లో చైనాపై ప్రత్యక్ష ప్రభావం ఉండకపోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో హాంగ్‌సెంగ్ చైనా ఎంటర్‌ప్రైజెస్ ఇండెక్స్ 1.3శాతం పెరుగుదలను చూసింది. ఈ పరిణామాలతో ఆసియా మార్కెట్లలో అత్యధికంగా చైనీస్ స్టాక్స్ లాభపడ్డాయి. చాలా కాలంగా ట్రంప్ హిట్ లిస్టులో చైనా కూడా సుంకాల పెంపుకు గురవుతుందనే ఊహాగానాలకు తెరపడటంతో ప్రస్తుతం రిలీఫ్ ర్యాలీ కొనసాగుతోందని నిపుణులు చెబుతున్నారు.



# కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

**ముంబై, జనవరి 21:** పరిశ్రమలు బాగుంటే అనేకమందికి ఉపాధి కూడా దొరుకుతుంది. ఈనేపథ్యంలో వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్, పాదరక్షలకు సంబంధించిన ముడి పదార్థాలపై కస్టమ్స్ సుంకాలను తగ్గించాలని ఆయారంగాల ప్రముఖులు కోరుతున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన 2025-26 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దీనిలో అందించే మినహాయింపుల కోసం ఎదురు చేస్తూనే.. కొన్నిరాయితీలను ప్రభుత్వం నుంచి పరిశ్రమల యాజమానులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముడిసరుకులపై కస్టమ్స్‌సుంకం తగ్గింపు కోసం ఆయారంగాలు ఎదురుచూస్తున్నారు. ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తులు, ఔషధాలలో వాడే ముడిపదార్థాలపై కొన్నిసుంకాలను తగ్గించాలనే డిమాండ్ వినిపిస్తోంది. తయారీపరంగా తమకు ఈ ప్రోత్సాహం ఇవ్వాలని ఈ పరిశ్రమలు కోరుతున్నాయి. ముఖ్యంగా ముడి సరుకులపై ట్యాక్సులు తగ్గితే తమకు ప్రయోజనంగా ఉంటాయని చెబుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే రేట్ల హేతుబద్ధీకరణ, నిర్వహణను సులభతరం చేయడం అనేవి కస్టమ్స్ రంగం నుంచి కీలకమైన డిమాండ్లుగా ఉన్నాయి. వివిధ సంస్థలు తమ ఉత్పత్తులకు కావాల్సిన ముడి పదార్థాలను దిగుమతి చేసుకుంటాయి. ఈ సమయంలో వాటి నుంచి ప్రభుత్వం కొంత పన్ను వసూలు చేస్తుంది. దాన్నే కస్టమ్స్ ట్యాక్స్ అంటారు. దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ, మూలం, వర్గీకరణ ఆధారంగా వీటిని నిర్ణయిస్తారు. ముడిసరుకులపై కస్టమ్స్ సుంకం తగ్గిస్తే ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు లభిస్తుందని, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం కలుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14